


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 175 వెల : 4 మంగళవారం 10 జూన్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

## కొత్త మంత్రులకు శాఖల
# కేటాయింపు

- శాఖల పునర్వ్యవస్తీకరణ కూడా చేపట్టే అవకాశం
- అసమ్మతి రాగాన్ని అధిష్టానం ముందుంచే యత్నం
- అధిష్టానం పెద్దల అనుమతి కోసం ఢిల్లీకి సిఎం



**హైదరాబాద్,జూన్9:** మంత్రివర్గ విస్తరణ చేసినా వారికి శాఖల కేటాయింపు కోసం మరోమారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పెద్దలను కలువనున్నారు. సొంతంగా శాఖల కేటాయింపు చేసుకునే స్వేచ్ఛ కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రులకు లేదు. అందుకే రాహుల్ బృందాన్ని కలిసి చర్చించాల్సి ఉంది. ఈ క్రమంలో కొత్తగా కేబినెట్‌లోకి తీసుకున్న మంత్రుల శాఖల కేటాయింపుపై ఆయన అధిష్టానంతో చర్చించనున్నట్లు సమాచారం. ఇందుకోసం సిఎం ఢిల్లీ పర్యటన అనివార్యం అయ్యింది. అలాగే పార్టీ కార్యవర్గ విస్తరణపై చర్చించనున్నట్లు తెలియవచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై భారీ బహిరంగ సభలు పెట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీనికి సంబంధించి సభల తేదీలను ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనికితోడు మంత్రివర్గంలో చోటు కోసం యత్నించి విఫలం అయిన వారి నిరసనలపైనా చర్చించనున్నట్లు సమాచారం. రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చోటు దక్కించుకున్న ముగ్గురికి నేడో, రేపో శాఖలు కేటాయించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆదివారం పొద్దు పోయాక కొత్త మంత్రులకు శాఖలు కేటాయిస్తారనే ప్రచారం సాగింది. సామాజిక మాధ్యమాల్లో వారికి ఏయే శాఖలు కేటాయిస్తారో కూడా ప్రచారం జరిగింది. అయితే ప్రభుత్వం మాత్రం ఆయా మంత్రులకు శాఖల కేటాయింపుపై సోమవారం లేదా మంగళవారం ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. మిగతావి 2లో

## మోదీ 11 ఏళ్ల పాలనను
# స్వర్ణయుగం

- ఆర్థిక పునరుద్ధరణ,జాతీయ భద్రతకు పెద్దపీట
- స్వయం సమృద్ధి దిశగా దేశం శీఘ్రంగా పురోగమిస్తోంది
- మోడీ పాలనపై హోంమంత్రి అమిత్ షా వెల్లడి



**న్యూఢిల్లీ, జూన్ 09:** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్ల పాలన ను స్వర్ణయుగంతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పోల్చారు. చెక్కుచెదరని సంకల్పం, అవిశ్రాంత కృషి, ప్రజాసేవ పట్ల అంకిత భావంతో కూడిన స్వర్ణయుగంగా మోదీ పాలనను పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం మూడోసారి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా అమిత్‌షా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మిగతావి 2లో

## నిబంధనల మేరకే
# కాళేశ్వరం నిర్మాణం

- కేబినేట్ ఆమోదంతోనే నిర్మాణానికి ఆమోదం
- సిడబ్ల్యూసి, మహారాష్ట్ర అభ్యంతరాలతో మేడిగడ్డకు మార్పు
- సమిష్టి నిర్ణయంతోనే మేడిగడ్డ నిర్మాణం
- అధికారులు, నిపుణులతో చర్చించాకే కార్యాచరణ
- కమిషన్ ముందు హరీష్ రావు వాంగ్మూలం
- ఆధారాలు కూడా సమర్పించానని మీడియాకు వెల్లడి



**హైదరాబాద్,జూన్9:** మంత్రివర్గం ఆమోదంతోనే అన్ని బ్యారేజీల నిర్మాణం జరిగిందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్లే రీడిజైనింగ్ చేసినట్లు కమిషన్‌కు తెలిపినట్లు హరీష్ రావు చెప్పారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మారిందని తెలిపారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని మాత్రమే విశ్రాంత ఇంజినీర్లు మిగతావి 2లో



## బస్ పాస్‌దారుకుల
# ఆర్టీసీ షాక్

### - భారీగా పెరిగిన పాస్ ధరలు

**హైదరాబాద్,జూన్9:** ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ బిగ్ షాక్ ఇచ్చింది. బస్ పాస్ ఛార్జీలను పెంచింది. బస్ పాస్ ఛార్జీలను 20 శాతం మేర పెంచుతూ టీజీఎస్‌ఆర్టీసీ సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. సాధారణ ప్రజలతోపాటు- స్టూడెంట్ పాస్ ధరలను సైతం పెంచింది. ప్రస్తుతం ఆర్డినరీ బస్ పాస్ నెలకు రూ.1,150 ఉండగా.. దానిని రూ. 1,400కు పెంచింది. అలాగే మిగతావి 2లో

## ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్
# బయటపెట్టాలి

- ఎందరో కార్యకర్తల ఉసురు పోసుకున్న దుర్మార్గుడు
- జడ్జిలతో సహా ఎందరో ఫోన్లు ట్యాప్ చేసిన నీచుడు
- ప్రభాకర్ రావుకు అమెరికాలో కెసిఆర్ కుటుంబం కౌన్సిలింగ్
- కాంగ్రెస్ పాలనలో ఒక్క అవినీతి కేసు కూడా గట్టెక్కడం లేదు
- కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్,జూన్9:** మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు .. నీచుడు, అతను మామూలోడు కాదు, ఎంతో మంది ఉసురుపోసుకున్నాడని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. పథకం ప్రకారమే ప్రభాకర్ రావు లొంగిపోయి సిట్ విచారణకు హాజరయ్యాడన్నారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యిం దని బండి వ్యాఖ్యానించారు. మాలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురుపోసుకున్న వ్యక్తి ప్రభాకర రావు అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం మిగతావి 2లో



వివరాలు 2లో

### సిఎం రేవంత్‌ను కలిసిన అడ్లూరి, రామచంద్రనాయక్



వివరాలు 2లో

### కౌశిక్ రెడ్డిపై కేసు కొట్టివేతకు హైకోర్టు నిరాకరణ

## గౌడ్‌ల సంక్షేమం కోసం
# కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- నాటేందుకు సిద్ధంగా 40 లక్షల తాటి మొక్కలు
- అన్ని కులాలకు ప్రాధాన్యం ఇచ్చిన కాంగ్రెస్
- ఖమ్మంలో గౌడకుల కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపనలో పొన్నం
- హాజరైన మంత్రులు భట్టి తదితరులు



**ఖమ్మం,జూన్9:** గౌడ్‌ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే.. 40 లక్షల తాటి మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గీత కార్మిక బిడ్డగా తాను మంత్రిగా పని చేస్తున్నా అని, రాబోయే కాలంలో అందరూ ఉన్నత స్థానంలో కొనసాగేలా కష్ట పడండని సూచించారు. కుల వృత్తి పరంగా చేసేవారు చేయండని, కానీ పిల్లలకు చదువే ప్రధానంగా ఉండేలా చదివించాలన్నారు. తాజా మంత్రివర్గ విస్తరణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలకు అవకాశం ఇచ్చిందని మంత్రి పొన్నం పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు శంకుస్థాపన చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... 'గౌడ్‌లకు సంబంధించి కమ్యూనిటీ హాల్ కట్టుకోవాలని నన్ను, మహేష్ కుమార్ గౌడ్‌ను బాలసాని మిగతావి 2లో

## కొత్తగా వెయ్యి అంగన్‌వాడీల
# నిర్మాణం

- అంగన్‌వాడీల్లో చిన్నారుల ప్రవేశం
- జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకోవాలి: మంత్రి సీతక్క ఆదేశాలు



**హైదరాబాద్,జూన్9:** అంగన్వాడీలు ఈనెల 11న తెరుచుకోనున్నాయని, అంగన్వాడీ ల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండని కలెక్టర్లకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండని సూచించారు. కొత్తగా వెయ్యి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నామని, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యుని ఫామ్‌లను మహిళా సంఘాలచే కుట్టిస్తున్నామని, పాఠశాల తెరిచే రోజు విద్యార్థులందరికి యునిఫామ్‌లు పంపిణీ చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. సచివాలయంలో మంత్రి సీతక్క, సీఎస్ రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళా సంఘాలచే సోలార్ ప్లాంట్స్‌పెట్రోల్ బంక్స్ ఏర్పాటు-, నూతన మహిళ సభ్యుల గుర్తింపు, కిశోర బాలికలు-దివ్యాంగులు-వయోధిక మహిళా సంఘాల ఏర్పాటు-, ఇందిరమ్మ మహిళా శక్తి భవనాల నిర్మాణ పనుల పురోగతి, మహిళా సంఘాలచే ప్రభుత్వ పాఠశాలల స్కూల్ యునిఫామ్‌ల సరఫరా తదితర అంశాలపై మంత్రి సీతక్క సమీక్ష మిగతావి 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## మోదీ11 ఏళ్ల పాలనను స్వర్ణయుగం

(మొదటి పేజీ తరువాయి)

పోస్ట్ చేశారు. ఈ పదకొండేళ్లలో ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోందని అమిత్‌షా అన్నారు. బలమైన నాయకత్వం, దృఢ సంకల్పం, ప్రజాసేవ చేయాలనే తపన ఉంటే సుపరిపాలన సాధ్యమేనని మోదీ ప్రభుత్వం నిరూపించిందని వివరించారు. 2014లో పరిస్థితిని ప్రస్తావిస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టినప్పుడు దేశంలో విధానపరమైన అచేతన స్థితి, నాయకత్వ కొరత, తారాస్థాయిలో అవినీతి ఉండేదని చెప్పారు. ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని, దిశానిర్దేశర లేని పాలన కొనసాగేదని అన్నారు. రైతులు, మహిళలు, వెనుకబడిన తరగతులు, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి మోదీ విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ఉగ్రవాదంపై ఉక్కుపిడికిలి బిగించిందని, అవసరమైతే శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లయినా ఉగ్రవాదులను మట్టుబెడుతుందని చెప్పారు. మోదీ 3.0 హయాంలో అభివృద్ధి, స్వయం సమృద్ధి దిశగా దేశం శీఘ్రగతిని పురోగమిస్తోందని, ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తెచ్చేందుకు ప్రతి రంగంలోనూ మేక్ ఇండియాను నంబర్ వన్ చేసే దిశగా ప్రయాణం కొనసాగుతోందని చెప్పారు.

## బస్ పాస్‌దారుకుల ఆర్టీసీ షాక్

(మొదటి పేజీ తరువాయి)

మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాస్ ధర ప్రస్తుతం రూ.1,300 ఉండగా.. ఆ ధరను రూ.1,600కు పెంచింది. ఇక మెట్రో డీలక్స్ పాస్ రూ.1,450 ఉండగా.. ఆ ధరను రూ.1,800కు పెంచింది. అలాగే గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ బస్ పాస్ ధరలనూ పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కొత్త బస్ పాస్ ధరలు ఈరోజు నుంచే అమల్లోకి వస్తాయని టీజీఎస్ ఆర్టీసీ స్పష్టం చేసింది. ఈ ఛార్జీల పెంపుతో నగరవాసులపై అదనపు భారం పడనుంది. మరోవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల కోసం మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. ఈ పథకం అమలుతో ఆర్టీసీ తీవ్ర నష్టాల బాటలో నడుస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని మండిపడుతున్నారు. మరోవైపు తమ జీతభత్యాలు పెంచాలంటూ ఆర్టీసీ కార్మికులు గత నెలలో సమ్మెకు పిలుపునిచ్చిన విషయం విదితమే. అయితే ఆర్టీసీ కార్మిక నేతలతో ప్రభుత్వం చర్చలు జరిపింది. దీంతో ఈ సమ్మెను ఆర్టీసీ కార్మికులు తాత్కాలికంగా వాయిదా వేశారు.ఇక అదే సమయంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె పిలుపుపై సీఎం రేవంత్ రెడ్డి ఓ కార్యక్రమం వేదికగా స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్షల కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు. ఆ అప్పులకు వడ్డీలు చెల్లించడంతోనే తమ ప్రభుత్వానికి వస్తున్న ఆదాయంలో కొంత భాగం వెళ్లిపోతుంద న్నారు. అలాంటి వేళ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగితే.. పరిస్థితి మరింత కష్టంగా మారుతోందని సీఎం స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సమ్మెపై పునరాలోచన చేసుకోవాలంటూ ఆర్టీసీ కార్మిక నేతలకు సూచించారు. అలాంటి వేళ.. ప్రభుత్వంతో జరిగిన సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చిన ఆర్టీసీ కార్మిక నేతలు ఈ సమ్మెను వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

## కౌశిక్ రెడ్డిపై కేసు కొట్టివేతకు హైకోర్టు నిరాకరణ

**హైదరాబాద్,జూన్9:** భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై నమోదైన కేసును కొట్టేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. కమలాపురం పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసును కొట్టేయాలంటూ కౌశిక్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. 188 సెక్షన్‌ను కొట్టేసింది. పోలీసులు నమోదు చేసిన మిగతా సెక్షన్లలో విచారణ ఎదుర్కోవాల్సిందేనని ఆదేశించింది. 2023లో అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో తనను గెలిపించకుంటే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. దీనిపై నోడల్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతిని ధుల కోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. ఇప్పటికే దీనిపై కమలాపురం పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు.



పిసిసి నూతన ప్రధాన ప్రధాన కార్యదర్శి గా సీనియర్ కాంగ్రెసు నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

# కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలనే కొత్తవారికి ఇచ్చే చాన్స్ ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా ఎవరికీ కేటాయించని శాఖలు చాలా ఉన్నాయి. అవన్నీ కూడా సీఎం వద్దే ఉన్నాయి. వాటిలో విద్య, పురపాలక, హోం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్, కమర్షియల్ ట్యాక్స్, పశుసంవర్ధకశాఖ, న్యాయ, కార్మిక, మైన్స్ అండ్ జియాలజీ, క్రీడలు యువజన శాఖతో పాటు- మరికొన్ని శాఖలు సీఎం వద్దనే ఉన్నాయి. కాగా గడ్డం వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్లు- కాంగ్రెస్ సీనియర్ నేతల్లో చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి తొలిదశ మంత్రివర్గ కూర్పు సమయంలో శాఖల కేటాయింపుపై హైకమాండ్ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ పూర్తయిన నేపథ్యంలో శాఖల కేటాయింపుపై చర్చ ఊపందుకుంది. దీనిపై అధిష్ఠానంతో చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ చేరుకోనున్నారు. మంత్రుల శాఖల పునర్ వ్యవస్థీకరణపై అధిష్ఠానంతో చర్చించనున్నారు. మంత్రుల శాఖల్లో పెద్ద మొత్తంలో మార్పులు, చేర్పులు జరగనున్నట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. ఆర్థిక, పౌర సరఫరాలశాఖ మంత్రుల మార్పుపై ఏఐసీసీ అధిష్ఠానంతో సీఎం చర్చించనున్నట్లు- తెలుస్తోంది. మున్సిపల్, విద్యాశాఖ, ఇతర శాఖల కేటాయింపుల పైనా చర్చించే అవకాశముంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కీలకమైన హోంశాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. శ్రీధర్‌బాబుకు ఐటీతోపాటు ఇతర శాఖలు కేటాయించే అవకాశముంది. ఇదిలావుంటే ఏడాదిన్నర తరవాత విస్తరణతో కొందరు అలకబూనారు. వారిని కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరజాన్ బుజ్జగించారు. రాష్ట్రంలో పది ఉమ్మడి జిల్లాలకు మంత్రివర్గంలో స్థానం లేకుండా పోయిందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి వాపోయారు. ఇప్పటివరకు స్థానం దక్కని ప్రతి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన జిల్లాలకే రెండు, మూడు మంత్రి పదవులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రానికే గుండెకాయలాంటి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలను విస్మరించొద్దని, రాష్ట్ర జనాభాలో ఈ రెండు జిల్లాల్లోనే 47శాతం ఉన్నారని గుర్తుచేశారు. మంత్రిపదవి విషయంలో అధిష్ఠానం తన మొర వినలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మంత్రివర్గ విస్తరణ అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం మల్‌రెడ్డి నివాసానికి వచ్చి మంత్రి పదవి విషయంలో బుజ్జగించారు. మల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కార్యకర్తల డిమాండ్ మేరకే తాను మంత్రి పదవి అడుగుతున్నట్టు చెప్పా రు. కార్యకర్తలు లేకుండా తాము పనిచేయలేమని, పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది తామేనని చెప్పారు. పార్టీ లైన్‌లోనే ఉండి పనిచేస్తానని తెలిపారు. అధిష్ఠానం పొరపాటు చేయవద్దని కోరినట్టు చెప్పారు. పార్టీలో కొత్తగా వచ్చినవారికి పదవులిస్తే ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలు బాధపడుతున్నారని తెలిపారు. అధిష్ఠానానికి తన గోడును చెప్పేందుకు అవకాశమివ్వాలని టీపీసీసీ అధ్యక్షుడిని కోరినట్టు తెలిపారు. మంత్రి పదవి విషయం లో రాహుల్‌గాంధీ ఏ నిర్ణయం తీసుకున్నా సమ్మతిస్తామని, పార్టీకి నష్టం జరుగుతున్నదని అధిష్ఠానం దృష్టికి తీసుకొచ్చినా దిద్దుబాటు చర్యలు తీసుకోవటం లేదని వాపోయారు.

# నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారని హరీష్ రావు తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసింది. కమిషన్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం హరీష్‌రావు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కమిషన్.. హరీష్ రావును ప్రశ్నించింది. సుమారు 45 నిమిషాల పాటు హరీష్‌రావు విచారణ కొనసాగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్‌కు అన్ని ఆధారాలు సమర్పించానని తెలిపారు. మిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన అన్ని ప్రశ్నలకు హరీశ్‌రావు సమాధానం ఇచ్చారు. మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి ప్రశ్నకు హరీశ్‌రావు ఆధారాలు సమర్పిస్తూ సమాధానం ఇచ్చారు. ప్రధానంగా కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై కమిషన్ హరీశ్‌రావును ప్రశ్నించింది. బ్యారేజీలలో నీళ్లను నింపడం, డిజైన్లు తయారీపై కమిషన్ ప్రశ్నించింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టే మేడిగడ్డ నిర్మాణం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్‌రావు చూపించారు. కమిషన్ ముందు జీవోలు, డాక్యుమెంట్ ఆధారంగా సమాధానాలు చెప్పిన హరీష్ రావు. ఇరిగేషన్ మంత్రిగా ఎన్ని రోజులు పనిచేశానని హరీశ్‌రావును కమిషన్ ప్రశ్నించింది. జీవో 115 మంత్రుల సబ్ కమిటీ ఎందుకు ఏర్పాటు చేశారు? మంత్రుల సబ్ కమిటీ- ఏ అంశాలపై స్టడీ చేసింది? అని అడగ్గా రైతులకు ఎక్కువ సంఖ్యలో నీళ్లు అందించడానికి అప్పటి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని హరీష్ రావు తెలిపారు..సబ్ కమిటీలో తుమ్మల నాగేశ్వరరావు ఈటల రాజేందర్ హరీష్ రావు ఉన్నారు.సీడబ్ల్యూసీ, రిటైర్డ్ ఇంజనీర్ల సూచనల మేరకు మేడిగడ్డ నిర్మాణం జరిగింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టి... తుమ్మిడిహట్టి వద్ద నుంచి మేడిగడ్డకు మార్చాం. 16 లక్షల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలంటే... రిజర్వాయర్ల సంఖ్య పెంచాలని,సీడబ్ల్యూసీ సూచనల మేరకే బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచాం. మేడిగడ్డ నిర్మాణం ఒక్కరి నిర్ణయం కాదు.. మేడిగడ్డ నిర్మాణానికి ముందు మంత్రులు అధికారులు అనేక సార్లు భేటీ- అయ్యారు. వ్యాప్కాన్స్ సంస్త నివేదికల ఆధారంగా మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీలు నిర్మించాం. మేడిగడ్డ నిర్మించాలని రిటైర్డ్ ఇంజనీర్లు సైతం రిపోర్టులు ఇచ్చారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్, కార్పొరేషణ్ ఏర్పాటు- కేబినెట్ అనుమతులపై హరీష్‌రావును కమిషన్ ప్రశ్నించింది.కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని, నోటి మాటలే కాదు.. ఆధారాలు కూడా సమర్పించానని చెప్పారు. కమిషన్ ఎదుట హాజరై రాజకీయాలు మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌ను 7 ప్యాకేజీలుగా విభజించి.. గతంలో పనులు చేశారని, తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని ప్రశ్నించారని, మహారాష్ట్రతో జరిపిన చర్చల మినిట్స్‌ను కూడా కమిషన్‌కు అందించానని హరీష్‌రావు తెలిపారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ నిర్మాణానికి.. అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదని. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య 5, 6 సమావేశాలు జరిగాయని, ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పినట్లు- చెప్పానన్నారు. కేసీఆర్ స్వయంగా ముంబై వెళ్లి అడిగినా ఆ ప్రభుత్వం ఒప్పుకోలేదని చెప్పినట్లు హరీష్‌రావు తెలిపారు. ప్రాజెక్టుకు రుణ సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, మంత్రి వర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందని కమిషన్‌కు వివరించారు. కేంద సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ నుంచి కాకుండా బడ్జెట్ నుంచి నిధులు ఎందుకు కేటాయించారని పీసీ ఘోష్ ప్రశ్నించారు. జలాశయాల నుంచి ఎత్తిపోసిన నీటి వివరాలను అడిగారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా.. ప్రాజెక్టుల్లో నీటి నిల్వ ఇంజినీర్లు చూసుకునే అంశమని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్‌రావు వివరించారు. కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించా. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. తమ్మిడిహట్టి వద్దే కట్టడానికి అన్ని ప్రయత్నాలు చేశామని చెప్పాను. దీనిపై అనాడే అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కోరాం. మీకు మీరుగా నిర్ణయించుకొని పనులు ప్రారంభిస్తే ఖర్చు వృథాగా మారే అవకాశం ఉందని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఐదారు సమావేశాలు జరిగాయి. కేసీఆరే స్వయంగా మహారాష్ట్ర వెళ్లి.. సీఎం ఫడణవీస్‌కు చెప్పే ప్రయత్నం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ పోయి.. భాజపా ప్రభుత్వం వస్తే.. మళ్లీ సంప్రదించాం. తమ్మిడిహట్టి వద్ద అనుమతించాలని.. ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పాం. ఏడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకోనప్పుడు మేమెలా ఒప్పుకుంటామని మహారాష్ట్ర సీఎం చెప్పారు. ఏడేళ్లు మహారాష్ట్ర, దిల్లీ, తెలంగాణలో కాంగ్రెస్ ఉన్నా తమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ ఒప్పించడంతో తీవ్రంగా విఫలమ య్యారు. ఈ సమయంలోనే తమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని సెంట్రల్ వాటర్ కమిషన్ రెండు లేఖలు రాసింది. నీటి లభ్యత తక్కువ ఉందని.. ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేఖలో పేర్కొంది. అందుకే ప్రాజెక్టు రీ డిజైన్ చేయాల్సి వచ్చింది. సీడబ్ల్యూసీ నుంచి వచ్చిన మూడు లేఖలు కమిషన్‌కు ఇచ్చాం అని హరీశ్‌రావు అన్నారు.

## ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ బయటపెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. సిట్ విచారణలో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలని బండి సంజయ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పథకం మేరకే లొంగి పోయారని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సిట్ విచారణలో ఆయన ఇచ్చిన వాంగ్మూలాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభాకర్‌రావుకు కేసీఆర్ కుటుంబంతో అమెరికాలో కౌన్సిలింగ్ పూర్తయిందని అందుకే ఆయన లొంగిపోయారని చెప్పారు. కాంగ్రెస్, భాజపా, భారాస నేతల ఫోన్లు ట్యాప్ చేశారని విమర్శించారు. జడ్జిల ఫోన్లు కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్‌రావు అన్నారు. ఎవరి ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలి. ఫోన్ ట్యాప్ చేసి ఏం చేశారు? ఆడియోలు ఎవరికి పంపారు? ట్యాపింగ్ ఆడియోలను అడ్డుపెట్టుకొని ఎవరిని బెదిరించారు అన్న విషయాలు బయటకు రావాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. కాంగ్రెస్ వచ్చాక ఒక్క అవినీతి కేసు విచారణ ముందుకు సాగలేదు. ప్రభాకర్‌రావు, సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి డిమాండ్ చేశారు.ఇప్పుడు సుప్రీం ఆదేశాలతో హైదరాబాద్ వచ్చి సిట్ విచారణకు హాజరయ్యారు. ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే తాను సమాచారాన్ని ధ్వంసం చేశానని ప్రణీత్‌రావు వెల్లడించిన సంగతి తెలిసిందే. కాగా, 2018 నుంచే తెలంగాణలో అక్రమ ట్యాపింగ్ దందా మొదలైనట్లు పోలీసులు గుర్తించారు. కాగా, మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు బంధువే ప్రణీత్ రావు. ప్రణీత్ కెరీర్‌లో అడుగడుగునా ప్రభాకర్ రావు అండగా ఉన్నట్లు- తెలుస్తోంది. ప్రభాకర్ రావు నల్గొండ ఎస్పీగా ఉన్నప్పుడే ప్రణీత్ ప్రొబేషన్ క్లియరెన్స్ అయ్యింది. అలాగే.. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్ కాగానే.. ప్రణీత్‌కు ఎస్ఐబీలో పోస్టింగ్ లభించింది. ఎస్ఐబీలో ఉన్న ఇతర ఇన్‌స్పెక్టర్లను కాదని ప్రణీత్‌ను వెనకేసుకొచ్చారని ప్రభాకర్‌పై ఆరోపణలు కూడా ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రణీత్‌కు డీఎస్పీగా ప్రమోషన్ ఇప్పించారని కూడా విమర్శలు వచ్చాయి.

## కొత్తగా వెయ్యి అంగన్‌వాడీల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్షంతో కలెక్టర్లు పనిచేయాలి. తెలంగాణ రైజింగ్ 2047 సాకారం కావాలంటే మహిళా సంఘాలను బలోపేతం చేయాలి. మహిళా సంఘాలచే సోలార్, పెట్రోల్ బంకులు ఏర్పాటు- చేయించేలా కలెక్టర్లు కృషి చేయాలి. అక్టోబర్ 2న సోలర్ ఎ÷-లాంట్లు- ప్రారంభించే లక్షయంతో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి. ఇప్పటికే జిల్లాల వారిగా సోలార్ ఇనస్టాలేషన్ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. వారితో సమన్వయం చేసుకుని సోలార్ ఎ÷-లాంట్ల పనులు ప్రారంభించాలని అన్నారు. '22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణ పనులను నవంబర్ లోపు పూర్తి చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు పేద పిల్లలు వస్తారు. అంగన్వాడీలు, ప్రభుత్వ బడులు బాగుంటేనే తెలంగాణ బాగుంటు-ంది. పాఠశాల తెరిచే రోజు విద్యార్థులందరికి యునిఫామ్‌లను పంపిణి చేస్తాం. గతంలో స్కూల్లు స్టార్ట్ అయిన ఆరు నెలల తర్వాత యునిఫామ్‌లు అందేవి. అంగన్వాడీలు ఈనెల 11న తెరుచుకోనున్నాయి. అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండి. ప్రైవేటు-, ప్లే స్కూల్లకు దీటు-గా అంగన్వాడీలను తీర్చిదిద్దండి. శిధిలావస్తలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండి. కొత్తగా వేయి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నాం, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండి' అని మంత్రి కలెక్టర్లకు సూచించారు.

# గౌడ్ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్మి నారాయణ కలిశారు. ప్రభుత్వం గౌడ్ల సంక్షేమం కోసం పని చేస్తుంది. కమ్యూనిటీ- హాల్ నిర్మాణం కోసం మంత్రుల వద్ద మాట తీసుకున్నా. కమ్యూనిటీ- హాల్ నిర్మాణం కోసం కాంట్రిబ్యూషన్ ఎక్కువ తీసుకుంటే ప్రేమ ఎక్కువగా ఉంటు-ంది. 6 కోట్లతో తెలంగాణలో రెండవ స్థానంలో నేను నిర్మించిన గౌడ భవన్ ఉంటుంది. వేములవాడలో 45 రూమ్‌లతో సత్రం కడుతున్నాం. కుల వృత్తి పరంగా చేసేవాళ్లు చేయండి కానీ.. పిల్లలకు చదువే ప్రధానంగా ఉండేలా చదివించాలి' అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే 40 లక్షల తాటి మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం కులగణన చేసింది. కులగణన జరిగే సమయంలో ఎందుకు అని అందరూ ప్రశ్నించారు. నిన్న జరిగిన మంత్రివర్గ విస్తరణలో కూడా ప్రభుత్వం అన్ని కులాలకు అవకాశం ఇచ్చింది. గీత కార్మిక బిడ్డగా నేను మంత్రిగా పని చేస్తున్నా. రాబోయే కాలంలో అందరూ ఉన్నత స్థానంలో కొనసాగేలా కష్టపడండి. ముగ్గురు మంత్రుల కోసం, ఎంపీ కోసం పని చేయండి' అని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. భగవంతుడు ఏదో కులంలో మన పుట్టు-కకు అవకాశం ఇచ్చాడని, తాను గౌడ కులంలో జన్మించానని, అందుకు ఎంతో గర్విస్తున్నాను అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మనం పుట్టిన కులాన్ని గౌరవించాలి కానీ.. ఇతర కులాలను తక్కువ చేయకూడదన్నారు. కుల వ్యవస్థ, కుల వృత్తులు లేనిదే దేశం లేదు అని.. కుల వృత్తులు అంతరించిపోకుండా ప్రభుత్వాలు పని చేయాలన్నారు. గౌడ వృత్తిని గొప్ప వృత్తిగా చెప్పుకోవాలని, ప్రతిరోజు గౌడ్‌లు తాటి చెట్టు- ఎక్కి దిగడం అంత ఆషామాషీ కాదు అని పేర్కొన్నారు. వెనుకబడ్డ తరగతుల వారికి సమన్యాయం చేయాలనేది కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష అని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. మనం పుట్టిన కులాన్ని గౌరవించాలి కానీ.. ఇతర కులాలను తక్కువ చేయకూడదు. హైదరాబాద్‌లో కొన్ని ఫంక్షన్ హాల్స్, అందులో అయ్యే ఖర్చులు చూస్తే.. పేదవాడి జీవితం మొత్తం నడుస్తుందని అనిపిస్తుంది. హిమాయత్ నగర్ గౌడ సంఘం కమ్యూనిటీ- హాల్ నిర్మించారు. నిజాంబాద్‌లో రెండున్నర ఎకరాల్లో కడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అందరికీ సముచిత స్థానం ఇస్తుంది. కుల వ్యవస్థ లేనిదే దేశం లేదు, కుల వృత్తులు లేనిదే కూడా దేశం లేదు. అందుకే కుల వృత్తులు అంతరించిపోకుండా ప్రభుత్వాలు పని చేయాలి. గౌడ వృత్తి గొప్ప వృత్తిగా చెప్పుకోవాలి. ప్రతిరోజు గౌడ్‌లు తాటి చెట్టు- ఎక్కి దిగడం అంత ఆషామాషీ కాదు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. గత ప్రభుత్వం 10 ఏళ్లు అధికారంలో ఉండి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. వెనుకబడ్డ తరగతుల వారికి సమన్యాయం చేయాలనేది కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష. వచ్చే సంవత్సరం నాటికి కమ్యూనిటీ- హాల్ పూర్తి చేసుకునే బాధ్యత డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిలదే. కులాలను, మతాలను ఇష్టపడితే తప్పులేదు.. ఇతర కులాలను, మతాలను కించపరచడం తప్పు' అని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మనకి దేవాలయం వంటిది. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖమ్మం జిల్లా ఎంతో తోడ్పాటు- అందించింది. నైపుణ్యం, చైతన్యం ఖమ్మం జిల్లాలో ఉంది. అధికారంలోకి వచ్చి 18 మాసాలు గడించింది. లక్ష 78 వేల కోట్ల విదేశీ నిధుల తెచ్చాం. పదేళ్ల పాటు- రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. అప్పుల ఊబిలోకి నెట్టి బీఆర్ఎస్ పలాయనం బాట పట్టింది.

# ఆర్ఎంపీ ఇంట్లో చోరీ..
## భారీగా బంగారం ఆభరణాలు అపహరణ



**ఖిలావరంగల్:** ఖిలా వరంగల్‌లో ఆదివారం రాత్రి ఆర్ఎంపీ ఇంట్లో దొంగలు పడి భారీగా బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. స్థానికులు, పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. ఖిలా వరంగల్ పడమర కోటకు చెందిన ఆర్ఎంపీ వైద్యుడు గుర్రం రామకృష్ణ, సవితారాణి దంపతులు ఆదివారం రాత్రి ఓ ఫంక్షన్ నిమిత్తం ఊరికి వెళ్లారు. కాగా, మధ్య రాత్రి గుర్తుతెలియని దొంగలు ఇంట్లోకి చొరబడి బీరువాను పగలగొట్టారు.అందులో ఉన్న 15 తులాల బంగారు నగలను అపహరించారు.సోమవారం ఉదయం తలుపులు తెరిచి ఉండడం గమనించిన అతని తల్లి కుమారుడికి ఫోన్ ద్వారా సమాచారం చేరవేసింది. చోరీ జరిగిన విషయం తెలుసుకొని పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, మిల్స్ కాలనీ సీఐ రమేష్, డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్‌లు చేరుకొని ఇంటి చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకొని విచారణ ప్రారంభించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం..
## మాడ్గుల కాలేజీ ముందు పేరుకుపోతున్న వ్యర్థాలు



**మాడ్గుల, జూన్9:** మాడ్గుల ప్రభుత్వ కాలేజీ ముందు స్థలం వ్యర్థాలకు నిలయంగా మారింది. పలువురు చికెన్ వ్యాపారాలు రాత్రిపూట కోళ్ల వ్యర్థాలను తీసుకొచ్చి ఈ కాలేజీ ముందే వేసి వెళ్లిపోతున్నారు. పార్టీలు, ఫంక్షన్లు చేసుకునే వారు కూడా ఇక్కడే వ్యర్థాలను వేస్తున్నారు. ఇదే కాకుండా గ్రామపంచాయతీ చెత్తను కూడా కాలేజీ ప్రాంగణం సమీపంలోనే వేసి వెళుతున్నారు.ఈ వ్యర్థాల ద్వారా దుర్వాసన వెదజల్లడంతో కాలేజీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాలేజీలో నుంచి బయటకొస్తే వాసన భరించలేకపోతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. ఈ చెత్త సమస్యను తీర్చాలని అధికారులకు, నాయకులకు ఎన్నిసార్లు మొరపెటుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా వ్యర్థాలను తమ కాలేజీ ముందు వేయకుండా నివారణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలను పెంచాలి : డీఈవో రాజేందర్



**మహాదేవపూర్ జూన్ 9 :** మండ లంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలను పెంచాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాధికారి రాజేందర్ ఉపాధ్యాయులను ఆదేశిం చారు. సోమవారం మండల కేంద్రం లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆయా ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యా యులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి బడిబాట కార్యక్రమం పై దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న వసతులు, సౌకర్యాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు క్షుణ్ణంగా వివరించి బడేటి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా ప్రోత్సహించాలని ఆయన ఉపాధ్యాయులను ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ అందజేస్తున్నారని తెలిపారు. బడిబాట కార్యక్రమంలో ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు బాధ్యతగా వ్యవహరించి ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన మహాదేవపూర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అభిరామ్, బాలుర పాఠశాలలో వైష్ణవి, సూరారంలో అభినేశ్వర్, అంబటిపల్లి,కాళేశ్వరం, ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. మున్ముందు చదువుల్లో మరింత రాణించాలనిసూచించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం బండం రాజిరెడ్డి, పాల్గొన్నారు.

# భూమా అఖిలప్రియకు అస్వస్థత..
## ఆలయంలో స్పృహతప్పి పడిపోయిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే!



**ఏపీ** లోని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అస్వస్థతకు గురయ్యారు. నంద్యాల జిల్లా దొర్నిపాడు మండల. గోవిందిన్నె గ్రామంలో మూలపెద్దమ్మ దేవరలో ఆమె స్పృహ తప్పి పడిపోయారు. దీంతో వెంటనే ఆమెను ఆస్పత్రికి తరలించారు .నంద్యాల జిల్లా దొర్నిపాడు మండలం గోవిందిన్నె గ్రామంలో జరుగుతున్న జాతంకు సోమవారం ఉదయం అఖిలప్రియ వెళ్లారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యాక్రమాల్లో పాల్గొన్న ఆమె.. గండాదీపం మోశారు. ఈ క్రమంలోనే అలసట, అస్వస్థతకు గురైన ఆమె ఆలయంలోనే స్పృహ తప్పి పడిపోయారు. ఇది గమనించిన అనుచరులు, పార్టీ శ్రేణులు ఆమెను అత్యవసరంగా ఆంబులెన్స్‌లో ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆస్పత్రిలో భూమా అఖిలప్రియను పరీక్షించిన వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఉపవాస దీక్షలో ఉండటంతోనే అలసిపోయి స్పృహతప్పి పడిపోయినట్లు సమాచారం. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది.

# రైళ్లలో సెల్‌ఫోన్ల దొంగతనాలు.. యువకుడు అరెస్టు




**కాచిగూడ, జూన్ 9:** జల్సాలకు అలవాటుపడి రైళ్లలో సెల్‌ఫోన్ల దొంగతనాలకు పాల్పడుతున్న యువకుడిని రైల్వే పోలీసులు అరెస్టు చేశారు.కాచిగూడ రైల్వే సీఐ ఎల్లప్ప తెలపిన సరూర్‌నగర్‌లోని కామేశ్వరరావు కాలనీకి మహమ్మద్ అహ్మద్ మోహినుద్దీన్ అలియాస్ దావూద్(27) సోఫాలు రిపేర్ సరిపోక.. రైళ్లలో దొంగతనాలు చేయడం మొదలుపెట్టాడు. రద్దీగా ఉండే రైల్వే స్టేషన్లను దీంతో దావూద్‌ను ఆరాతీశారు. దీంతో దావూద్ దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నాడు. అతని నుంచి రెండు ఖరీదైన సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# రైతాంగానికి విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై అందించాలి : అమర్లపూడి రామ




**కొత్తగూడెం అర్బన్, జూన్ 09 :** రైతాంగానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సబ్సిడీపై అందించాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏఐయూకెఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం వానాకాలం సీజన్ ముందుగానే ప్రారంభమైన నేపథ్యంలో రైతాంగమంతా ఎంతో ఆశతో వ్యవసాయ పనులు ప్రారంభించారన్నారు. కాగా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకరాకపోవడం వల్ల రైతులు ప్రైవేట్ వ్యాపారస్తుల వద్ద విత్తనాలు కొనుగోలు చేస్తున్నట్లు, గతంలో మాదిరిగానే కల్తీ విత్తనాలతో నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.రైతాంగానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సబ్సిడీపై అందించాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏఐయూకెఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం 14 రకాల పంటలకు మద్దతు ధరలు ప్రకటించి చేతులు దులిపేసుకున్నదని, రాష్ట్రాల ప్రతిపాదనలను కనీసం పరిగణలోకి తీసుకోకుండా నామమాత్రపు రేట్లు ప్రకటించిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం గ్యారెంటీ చట్టం చేసి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరి కిశోర్, బానోత్ ధర్మ, మాచర్ల సత్యం, ఈసం శంకర్, పందూరి వీరబాబు, నాగేశ్వరావు, బైరు వెంకన్న, నరేశ్, గాంధీ, గొగ్గేల వెంకటేశ్వర్లు, రామారావు పాల్గొన్నారు.

# కూనంనేనికి ఊరట.. అనర్హత వేటు పిటిషన్ కొట్టివేత




**కొత్తగూడెం** ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు ఊరట లభించింది. ఆయనపై అనర్హత వేటు వేయాలని నందూలాల్ అగర్వాల్ అనే వ్యక్తి వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూనంనేని కనిబంధనల మేరకు అఫిడవిట్‌ను దాఖలు చేయలేదని కొత్తగూడెం పట్టణానికి చెందిన నందూలాల్ హైకోర్టును ఆశ్రయించారు. కూనంనేనిపై అనర్హత వేటు వేయాలని తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, నందూలాల్ వేసిన పిటిషన్‌ను కొట్టివేయాలంటూ కూనంనేని హైకోర్టును ఆశ్రయించారు. ఆ పిటిషన్‌పై వాదనలు విన్న హైకోర్టు.. పిటిషన్‌ను క్వాష్ చేయడానికి నిరాకరించింది. ఈ అంశంపై సమగ్రంగా విచారణ జరగాల్సి ఉందని తెలిపింది. దీంతో ఈ తీర్పును సవాలు చేస్తూ కూనంనేని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే తనపై దాఖలు అయిన పిటిషన్‌ను కొట్టివేయాలంటూ కూనంనేని వేసిన క్వాష్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ క్రమంలో తాజాగా ఈ కేసులో వాదనలు విన్న ధర్మాసనం.. సరైన ఆధారాలు లేవంటూ నందూలాల్ అగర్వాల్ వేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ తుదితీర్పు వెలువరించింది.ఈ తీర్పుపై కూనంనేని సాంబశివరావు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ప్రజాక్షేత్రంలో గెలుపొందడం ద్వారా ప్రజా విజయం సాధించామని.. తాజాగా తన ఎన్నిక చెల్లదంటూ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడం ద్వారా న్యాయం గెలిచిందని వ్యాఖ్యానించారు. ఈ తీర్పుతో న్యాయ వ్యవస్థ పట్ల మరింత విశ్వాసం, గౌరవం ప్రజలలో పెరిగిందని అన్నారు. లక్షలాది మంది ఓట్లు వేసి గెలిపించినప్పటికీ, వారి మనోభావాలకు భిన్నంగా అడ్డదారుల్లో ప్రయోజనం పొందాలని అనుకునే వారికి ఈ తీర్పు చక్కటి గుణపాఠం అని చెప్పారు. ఈ తీర్పు ద్వారా ప్రజా సేవలో ద్విగుణీకృతమైన ఉత్సాహంతో పనిచేసేందుకుమరింత స్ఫూర్తిని కలిగించిందని సాంబశివరావు తెలిపారు.

# సీతారామ జలాలను భద్రాద్రి జిల్లాకు అందించాలి : కాపు సీతాలక్ష్మి



**కొత్తగూడెం అర్బన్, జూన్ 09 :** సీతారామ ప్రాజెక్ట్ జలాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రైతాంగానికి అందించాలని కొత్తగూడెం మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ పిలుపులో భాగంగా సోమవారం కొత్తగూడెం తాసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసీల్దార్ దొడ్డి పుల్లయ్యకు అందజేసి మాట్లాడారు. జిల్లాలో ప్రవహిస్తున్న గోదావరి జలాలను జిల్లా రైతాంగానికి అందించాలని, ముగ్గురు మంత్రులు ఉండి స్థానిక రైతాంగానికి సాగునీరు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. జిల్లా రైతులకు సాగునీరు ఇచ్చాకే ఇతర ప్రాంతాలకు తరలించాలన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయాలన్నారు. 100 రోజుల్లోనే 6 గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కాక వాటిని గాలికి వదిలేసినట్లు విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా పార్టీ తరపున ప్రజల పక్షాన నిరంతరం పోరాడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ వేముల ప్రసాద్ బాబు, మాజీ కౌన్సిలర్ తొగరు రాజశేఖర్, మాజీ మండల అధ్యక్షుడు హుస్సేన్, జయరాం, మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్, మైనారిటీ సెల్ నాయకులు ఖాజా భక్ష్, ఎస్సీ సెల్ నాయకుడు రావెళ్ల మధు, ఎస్టీ సెల్ నాయకులు పూర్ణచందర్, రేణిగుంట్ల రాంబాబు, సూరిబాబు, రాచపల్లి శ్రీనివాస్, సుందర్ పాసి, నిజాం, కిమ్, తలుగు అశోక్, ఎండీ రషీద్, ప్రశాంత్, చంద్రశేఖర్, మహిళా నాయకులు ఎండీ రెహనా సుల్తానా, శైలజ, సంధ్య, జ్యోతి, మాధవి, ఎండీ ఖతీజ, నందిని, కళావతి, వెన్నెల,కాత్యాయని,కార్యకర్తలుపాల్గొన్నారు.

# మల్‌రెడ్డి రంగారెడ్డికి కొనసాగుతున్న బుజ్జగింపుల పర్వం..



**తుర్కయంజాల్, జూన్ 9 :** మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కకపోవడంతో అసంతృప్తిగా ఉన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని సోమవారం మంత్రి శ్రీధర్ బాబు తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి తొర్రూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. గడిచిన పది సంవత్సరాలు పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ కార్యకర్తలు, పార్టీని కాపాడిన నేత మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు అని ఆయన ఆవేదనను పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కకపోవడంతో అసంతృప్తిగా ఉన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని సోమవారం మంత్రి శ్రీధర్ బాబు తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి తొర్రూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి మాట్లాడారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఇతర పార్టీ పెద్దలు మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి మాట్లాడారని అన్నారు. ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ నిరుత్సహనికి గురి కాకుడదని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి,కాంగ్రెస్‌పార్టీనాయకులుపాల్గొన్నారు.

# బాక్స్ డ్రైనేజీ నిర్మాణంలో నాణ్యత పాటించాలి..
## శంకుస్థాపనలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, జూన్ 9:** బాక్స్ డ్రైనేజీ నిర్మాణంలో నాణ్యతను పాటించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మచ్చ బొల్లారం డివిజన్ కౌకూర్ ఫార్చ్యూన్ ఎన్‌క్లేవ్ డ్రైనేజీ అవుట్‌లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారానికి రూ. 1,89 కోట్లతో చేపట్టిన బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కౌకూర్‌లో ఫార్చ్యూన్ ఎన్‌క్లేవ్ లో డ్రైనేజీ అవుట్లెట్ లేక పోవడంతో రోజు డ్రైనేజీ నీరు రోడ్లపైన నిలవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.డ్రైనేజీ శాశ్వత పరిష్కారం కోసం పరిష్కారానికి రూ. 1, 89 కోట్లతో డ్రైనేజ్ నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. ఫార్చ్యూన్ ఎన్‌క్లేవ్ నుండి హరిప్రియ కాలనీ మీదుగా నాగిరెడ్డి కుంటకు చేరుకునే విధంగా బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్చ్యూన్ ఎన్ క్లేవ్ కాలనీవాసులు గౌతమ్, వినోద్ గౌడ్, సీతారామరాజు, సోమోజీ, భుజంగరావు ,సంతోష్, రవికాంత్, పిట్టల శీను, బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, లడ్డు నరేందర్ రెడ్డి, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, సందీప్ రెడ్డి, హనుమాన్ చారి, తిరుపతయ్య, సతీష్, మల్లేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఐఎంఆర్‌లో తృణధాన్యాల పరిశోధన సంస్థకు కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ శంకుస్థాపన




**వ్యవసాయ యూనివర్సిటీ, జూన్ 9:** హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ లో గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ మిల్లెట్స్‌కు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ శంకుస్థాపన చేశారు. రూ. 250 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఈ సెంటర్ కోసం అధునాతన హంగులతో నిర్మిస్తున్న అధునాతన భవనాలకు ఆయన భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ.. విశాలమైన స్థలం, అనుకూల వాతావరణ పరిస్థితులు ఉన్న నేపథ్యంలో హైదరాబాద్‌లో తృణధాన్యాల పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఐఐఎంఆర్‌లో అదనపు గదులు ఏర్పాటు చేసి మిల్లెట్లపై పరిశోధన చేసి, దిశానిర్దేశం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పరిశోధన కేంద్రం కోసం రూ. 250 కోట్లతో ఇక్కడ అధునాతన భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. కరోనా అనంతరం మిల్లెట్ ఆహారానికి జనాలు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. 2024-25 సంవత్సరంలో మిల్లెట్స్‌పై నిర్వహించిన ప్రత్యేక సదస్సులకు మంచి ఫలితాలు వచ్చాయని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలోనే మిల్లెట్స్ సాగు చేసిన రైతులకు మంచి ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలోనే తృణ ధాన్యాల్లో నూతన వంగడాలను సృష్టించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కాళేశ్వరం కమిషన్ 20 ప్రశ్నలు.. ప్రతి ప్రశ్నకు ఆధారాలతో సహా వివరించిన హరీశ్‌రావు



**హైదరాబాద్ :** కాళేశ్వరం కమిషన్ ముందు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విచారణ ముగిసింది. 40 నిమిషాల పాటు కొనసాగిన విచారణలో కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన అన్ని ప్రశ్నలకు హరీశ్‌రావు సమాధానం ఇచ్చారు. మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి ప్రశ్నకు హరీశ్‌రావు ఆధారాలు సమర్పిస్తూ సమాధానం ఇచ్చారు.ప్రధానంగా కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై కమిషన్ హరీశ్‌రావును ప్రశ్నించింది. బ్యారేజీలలో నీళ్లను నింపడం, డిజైన్లు తయారీపై కమిషన్ ప్రశ్నించింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టే మేడిగడ్డ నిర్మాణం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్‌రావు చూపించారు. కమిషన్ ముందు జీవోలు, డాక్యుమెంట్ ఆధారంగా సమాధానాలు చెప్పిన హరీష్ రావు. ఇరిగేషన్ మంత్రిగా ఎన్ని రోజులు పనిచేశానని హరీశ్‌రావును కమిషన్ ప్రశ్నించింది.కమిషన్ ప్రశ్నలు.. హరీశ్‌రావు సమాధానాలు ఇలా..కమిషన్‌జీవో 115 మంత్రుల సబ్ కమిటీ ఎందుకు ఏర్పాటు చేశారు?మంత్రుల సబ్ కమిటీ ఏ అంశాలపై స్టడీ చేసింది?హరీశ్ రావు రైతులకు ఎక్కువ సంఖ్యలో నీళ్లు అందించడానికి అప్పటి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసింది.సబ్ కమిటీలు తుమ్మల నాగేశ్వరరావు ఈటల రాజేందర్ హరీష్ రావు ఉన్నారు.సీడబ్ల్యూసీ, రిటైర్డ్ ఇంజనీర్ల సూచనల మేరకు మేడిగడ్డ నిర్మాణం జరిగింది.మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టి తుమ్మిడిహట్టి వద్ద నుంచి మేడిగడ్డకు మార్చాం.16 లక్షల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలంటే రిజర్వాయర్ల సంఖ్య పెంచాలని చెప్పింది.సీడబ్ల్యూసీ సూచనల మేరకే బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచాం.మేడిగడ్డ నిర్మాణం ఒక్కరి నిర్ణయం కాదు.. మేడిగడ్డ నిర్మాణానికి ముందు మంత్రులు అధికారులు అనేకసార్లు భేటీ అయ్యారు.వ్యాప్కాన్స్ సంస్త నివేదికల ఆధారంగా మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీలు నిర్మించాం.మేడిగడ్డ నిర్మించాలని రిటైర్డ్ ఇంజనీర్లు సైతం రిపోర్టులు ఇచ్చారు.కమిషన్ అన్నారం సుందిళ్ళ లొకేషన్ మార్చడంపై ఏమైనా చర్యలు తీసుకున్నారా..?హరీశ్‌రావు లొకేషన్ మార్పు అంశం పూర్తిగా టెక్నికల్ టెక్నికల్ రిపోర్టులు ఆధారంగా లొకేషన్స్ మారాయి.బ్యారేజీలు, ప్రాజెక్టుల లొకేషన్స్ మారడం ఇప్పుడు కొత్తేమీ కాదుగతంలో నాగార్జున సాగర్, కాంతనపల్లి లాంటి ప్రాజెక్టులు లొకేషనులు మారాయి.కమిషన్ ప్రాజెక్టుల లొకేషన్‌లు మార్చే అధికారం హై పవర్ కమిటీకి అధికారం ఉందా..? హరీశ్‌రావు అప్పటి ప్రభుత్వం హై పవర్ కమిటీకి అన్ని అధికారాలు ఇచ్చింది.కమిషన్ కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటుకు కారణం ఏంటి..?హరీశ్‌రావు లోన్స్ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశాం.కమిషన్ కార్పొరేషన్ ద్వారా తీసుకున్న లోన్స్ రీపేమెంట్స్ ఎలా చేయాలనుకున్నారు. ?హరీశ్‌రావునీళ్లను అమ్మి లోన్లను రీ పేమెంట్ చేయాలి అనుకు న్నాము.కమిషన్‌కార్పొరేషన్ ద్వారా రెవెన్యూ జనరేట్ అయిందా? అయితే ఇంత చేశారు?హరీశ్‌రావు కోవిడ్ కారణంగా రెండు సంవత్సరాలు డిలే అయింది.కమిషన్‌నిర్మాణ సంస్థలకు సైట్ ఆలస్యంగా ఎందుకు ఇచ్చారు?హరీశ్‌రావుసాధారణంగా అప్పటి పరిస్థితులు ఆధారంగా సైట్స్ కొంత డిలే అవుతాయి. కమిషన్‌మేడిగడ్డ నుంచి మిడ్ మానేరుకు డైరెక్ట్‌గా నీళ్లు ఇవ్వొచ్చు ఎక్స్‌పర్ట్ కమిటీ చెప్పిందా..?హరీశ్‌రావుడైరెక్ట్ గా నీళ్లు ఇవ్వడానికి సాధ్యం కాదని ఎక్స్‌పర్ట్ కమిటీ చెప్పింది. కమిషన్‌కాళేశ్వరం ద్వారా ఎన్ని నీళ్లలో స్టోరేజీ చేశారు.. ?హరీశ్‌రావరిజర్వాయర్ల ద్వారా 141 టిఎంసిల నీళ్లను స్టోరేజ్ చేసాం.కమిషన్‌బ్యారేజీలలో ఫుల్ లెవెల్ ట్యాంక్ వరకు నీళ్లను స్టోర్ చేశారా ?హరీశ్‌రావుటెక్నికల్ అంశాలు అధికారులు మాత్రమే చూసుకుంటారు.కమిషన్‌బ్యారేజీలలో నీళ్లను నింపమని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందా?హరీశ్‌రావుబ్యారేజీలలో నీళ్లను నింపమని ఎవరు ఆదేశించలేదు.

## రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు తప్ప.. ప్రజల రక్షణపై బాధ్యత ఉందా..

# ఏపీ సర్కార్‌ను నిలదీసిన వైఎస్ జగన్



**అనంతపురం** జిల్లాలో ఇంటర్ విద్యార్థిని దారుణ హత్యను ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో మహిళలకు, బాలికలకు రక్షణ, భద్రత లేకుండా పోయిందని విమర్శించారు. శాంతి భద్రతల నిర్వహణలో చంద్రబాబు వైఫల్యం.. ఇలాంటి దారుణాల రూపంలో ప్రతిరోజూ కనిపిస్తూనే ఉందని అన్నారు.అనంతపురంలో ఇంటర్మీడియట్ చదువుతున్న గిరిజన బాలిక సాకె తన్మయిని అత్యంత దారుణంగా హత్యచేశారని వైఎస్ జగన్ అన్నారు. ఈనెల జూన్ 3న తమ కుమార్తె కనిపించడం లేదని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఆ అమ్మాయిని రక్షించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. ఆరు రోజుల తర్వాత కూడేరు మండలం బ్రాహ్మణపల్లె సమీపంలో తన్మయి మృతదేహాన్ని గుర్తించారని చెప్పారు. తన్మయి హత్య పూర్తిగా యంత్రాంగ వైఫల్యమే అని విమర్శించారు. తమ అమ్మాయి కనిపించడంలేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినప్పుడు అక్కడ పోలీసులు ఏంచేస్తున్నారు? ప్రభుత్వం ఏం చేస్తోంది? అని ప్రశ్నించారు. ఆరు రోజుల క్రితం ఫిర్యాదు వచ్చినా సరే ఎందుకు పట్టించుకోలేదు? రాష్ట్రంలో కేసుల దర్యాప్తు మీద, నేరాల అదుపుమీద అసలు దృష్టి ఉందా? అని నిలదీశారు. కేవలం రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు, డైవర్షన్ పాలిటిక్స్ తప్ప.. ఈ ప్రభుత్వానికి ప్రజల రక్షణపట్ల బాధ్యత అనేది ఉందా? అని ప్రశ్నించారు. తన్మయి హత్యా ఘటనకు ముఖ్యమంత్రి, ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.అసలేం జరిగింది?అనంతపురం జిల్లా కేంద్రానికి చెందిన తన్మయి ఆకుతోటపల్లి వద్ద గల రామకృష్ణ కాలేజీలో ఇంటర్ సెకండియర్ చదువుతోంది. ఈ నెల 3వ తేదీన ఆమె ఇంటి నుంచి బయటకు వెళ్లింది. రాత్రి 9 గంటల సమయంలో కడుపు నొప్పిగా ఉందని కూల్‌డ్రింక్ తాగడానికి అని బయటకు వెళ్లి తిరిగిరాలేదు. దీంతో కంగారుపడిపోయిన తల్లిదండ్రులు పరిసర ప్రాంతాల్లో వెతికారు. తెలిసినవాళ్లు, బంధువులను అడిగినప్పటికీ లాభం లేకపోవడంతో ఈ నెల 4వ తేదీన స్థానిక పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తుండగానే కూడేరు మండల పరిధిలోని ఎన్‌సీసీ నగర్ సమీపాన ఉన్న ముళ్ల పొదల్లో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది.గుర్తించలేని విధంగా ముఖం కాలిపోయి, ఉబ్బిపోయి ఉండటంతో పాటు శరీరంపై కాలిన గుర్తులు ఉన్నాయి. దీంతో ఆమెను ఉద్దేశపూర్వకంగా హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమనిస్తున్నారు. తన్మయిపై దాడి చేసి, పెట్రోలు పోసి కాల్చి చంపి.. అనంతరం మృతదేహాన్ని మణిపాల్ స్కూల్ వెనుక పడేసినట్లు భావిస్తున్నారు. పోలీసుల సమాచారంతో అక్కడికి వెళ్లిన తల్లిదండ్రులు ఆ మృతదేహం తమ కుమార్తెదేనని నిర్ధారించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు.

# బీర్ బాటిల్‌తో కొట్టి.. పెట్రోలు పోసి కాల్చి..

# అనంతపురంలో ఇంటర్ విద్యార్థిని దారుణ హత్య



**అనంతపురం** జిల్లాలో దారుణం జరిగింది. కూడేరు మండల పరిధిలో ఇంటర్ విద్యార్థినిని కిరాతకంగా హత్య చేశారు. ఐదు రోజుల క్రితం అదృశ్యమైన ఆ బాలిక మృతదేహం.. ఆదివారం నాడు ఎన్‌సీసీ నగర్ మణిపాల్ స్కూల్ వెనుక ఉన్న ముళ్ల పొదల్లో లభించడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఘటనాస్థలంలో బీర్ బాటిల్ లభించడంతో.. దానితోనే విద్యార్థినిని కొట్టి చంపినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనంతపురం జిల్లా కేంద్రానికి చెందిన తన్మయి ఆకుతోటపల్లి వద్ద గల రామకృష్ణ కాలేజీలో ఇంటర్ సెకండియర్ చదువుతోంది. ఈ నెల 3వ తేదీన ఆమె ఇంటి నుంచి బయటకు వెళ్లింది. రాత్రి 9 గంటల సమయంలో కడుపు నొప్పిగా ఉందని కూల్‌డ్రింక్ తాగడానికి అని బయటకు వెళ్లి తిరిగిరాలేదు. దీంతో కంగారుపడిపోయిన తల్లిదండ్రులు పరిసర ప్రాంతాల్లో వెతికారు. తెలిసినవాళ్లు, బంధువులను అడిగినప్పటికీ లాభం లేకపోవడంతో ఈ నెల 4వ తేదీన స్థానిక పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తుండగానే కూడేరు మండల పరిధిలోని ఎన్‌సీసీ నగర్ సమీపాన ఉన్న ముళ్ల పొదల్లో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది.గుర్తించలేని విధంగా ముఖం కాలిపోయి, ఉబ్బిపోయి ఉండటంతో పాటు శరీరంపై కాలిన గుర్తులు ఉన్నాయి. దీంతో ఆమెను ఉద్దేశపూర్వకంగా హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమనిస్తున్నారు. తన్మయిపై దాడి చేసి, పెట్రోలు పోసి కాల్చి చంపి.. అనంతరం మృతదేహాన్ని మణిపాల్ స్కూల్ వెనుక పడేసినట్లు భావిస్తున్నారు. పోలీసుల సమాచారంతో అక్కడికి వెళ్లిన తల్లిదండ్రులు ఆ మృతదేహం తమ కుమార్తెదేనని నిర్ధారించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు.ముగ్గురు నిందితుల అరెస్టు!తన్మయి హత్య కేసులో పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. అదృశ్యమైన రోజు నాటి సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులు.. ఓ యువకుడితో తన్మయి స్కూటీపై వెళ్లినట్లు గుర్తించారు. ఈ క్రమంలో ఆమె కాల్ డేటా ఆధారంగా విచారణ చేపట్టారు. ముగ్గురు అనుమానితుల్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.కూటమి సర్కార్‌లో సైకోలకు తావు లేదు : నారా లోకేశ్‌ఇంటర్ విద్యార్థిని దారుణ హత్యపై హోంమంత్రి అనిత తీవ్రంగా స్పందించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అనంతపురం జిల్లా ఎస్పీని ఆదేశించారు. ఇక విద్యార్థిని తన్మియ హత్య తనను తీవ్రంగా కలిచివేసిందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. దుండుగలు రాక్షస ప్రవృత్తితో మృతదేహాన్ని పెట్రోలు పోసి తగులబెట్టడం షాక్‌కు గురిచేసిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉన్మాదులు, సైకోలకు తావులేదని.. ఇంటర్ విద్యార్థిని తన్మయి హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షిస్తామని పేర్కొన్నారు. హత్యకు గురైన సోదరి కుటుంబానికి అన్నివిధాల అండగా నిలుస్తామని చెప్పారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులకు సీతారామ ప్రాజెక్ట్ నీళ్లివ్వాలి : దిండిగాల రాజేందర్



**ఇల్లెందు, జూన్ 09 :** సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఇవ్వాలనే డిమాండ్‌తో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్లు బీఆర్ఎస్ నాయకుడు దిండిగాల రాజేందర్ తెలిపారు. తలాపున గోదావరి నది పారుతున్నా జిల్లాకి చుక్క నీరు రాకుండా మైదాన ప్రాంతానికి, మిగిలిన నీరు ఆంధ్రా ప్రాంతానికి తరలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు పిలుపు మేరకు బీఆర్ఎస్ ఇల్లెందు పట్టణ, మండల నాయకుల ఆధ్వర్యంలో ఇల్లెందు పట్టణంలో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తాసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గోదావరి నది ఉంది, సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఇవ్వాలనే డిమాండ్‌తో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్లు బీఆర్ఎస్ నాయకుడు దిండిగాల రాజేందర్ తెలిపారు. ఆ నదిపై సీతారామ ప్రాజెక్ట్ నిర్మించిన బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాలో 100 కిలోమీటర్ల మేరకు కాల్వ నిర్మించింది తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నీళ్లు రాకుండా మైదాన ప్రాంతానికి, ఆంధ్రా ప్రాంతానికి నీళ్లు తరలించుకపోతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులకు జరుగుతున్న అన్యాయంపై బీఆర్ఎస్ పార్టీ మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ సందర్భంగా దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గోదావరి నది ఉంది, సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఇవ్వాలనే డిమాండ్‌తో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్లు బీఆర్ఎస్ నాయకుడు దిండిగాల రాజేందర్ తెలిపారు అలాగే గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోరుతూ మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పరుచూరి వెంకటేశ్వర్లు, శీలం రమేశ్, సిలివేరి సత్యనారాయణ, జెకె శ్రీను, తోట లలిత శారద, రంగనాథ్, దేవిలాల్, లాల్ చందు, దేవ్ సింగ్, నబి, రాజేశ్, మహేందర్, సత్యనారాయణ, సరిత పాల్గొన్నారు.

# మునుగోడులో మాజీ ఎంపీ పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి వర్ధంతి



**మునుగోడు, జూన్ 09 :** మాజీ ఎంపీ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి 8వ వర్ధంతిని మునుగోడులో బీఆర్ఎస్ నేతలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మాధురితో కలిసి రోగులకు బ్రెడ్ ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి వెంకట్ రెడ్డి, మారగోని అంజయ్య గౌడ్, మేకల శ్రీనివాస్ రెడ్డి, అయితగోని విజయ్‌గౌడ్, ఈద శరత్ బాబు, యడవల్లి సురేశ్ కుమార్, దుబ్బ రాజశేఖర్, దోటి కరుణాకర్, జిట్టగోని మల్లేశ్, పద్మారావు, పందుల రసూల్ బాయి, కుమార్, సురిగి రవి, లింగస్వామి, వనం లింగయ్య, పందుల సురేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం కావడం ఖాయం.. సుదర్శన్ రెడ్డి అనుచరుల హెచ్చరిక



**బోధన్ :** బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి వరించకపోవడంతో.. ఆయన అనుచరులు, మద్దతుదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే లోపు సుదర్శన్ రెడ్డికి తప్పకుండా మంత్రి పదవి ఇవ్వాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. లేకపోతే నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం అవుతుందని హెచ్చరించారు. ఈ క్రమంలో పార్టీ పదవులకు మూకుమ్మడి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. సంతకాలతో కూడిన రాజీనామా లేఖలను పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు పంపారు. సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి రానందుకు నిరసనగా.. మంగళవారం బోధన్ బంద్‌కు పిలుపునిచ్చారు.

## అర్జీలు సమర్పించి భూ సమస్యలు పరిష్కరించుకోవాలి :

# తహసీల్దార్ దిలీప్‌నాయక్




**చేర్యాల, జూన్ 9 :** రాష్ట్రవ్యాప్తంగా నూతన రెవెన్యూ చట్టం భూభారతి అమలులో భాగంగా భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నెల 11వ తేదీన చేర్యాల పట్టణంలోని రైతు వేదికలో రెవెన్యూ సదస్సును నిర్వహించనున్నారు. చేర్యాల పట్టణంలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ దిలీప్‌నాయక్ కోరారు. సోమవారం తహసీల్దార్ దిలీప్‌నాయక్ విలేకరులతో మాట్లాడుతూ రైతులకు భూసంబంధమైన సమస్యలు ఉంటే సదస్సులో అర్జీలు సమర్పించి పరిష్కరించుకోవాలని సూచించారు.

# కొత్తగూడెం డివిజన్ ఏర్పాటు తీరు అస్తవ్యస్తం : శీలం విద్యాసాగర్



**, జూన్ 09 : కొత్తగూడెం** కార్పొరేషన్ ఏర్పాటు తీరుపై, కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్ల విభజన తీరు చాలా అస్తవ్యస్తంగా ఉందని బీజేపీ పట్టణాధ్యక్షుడు శీలం విద్యాసాగర్ అన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ పరిపాలనాధికారికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. డివిజన్ల విభజన అశాస్త్రీయంగా జరిగిందని, ప్రజల్లో నెలకొన్న అనుమానాలు, సందేహాలను నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణ ప్రధాన కార్యదర్శులు గుంపుల మహేశ్, కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు ఏమునోరి శివ కృష్ణ, గొడుగు శ్రీధర్ యాదవ్, పట్టణ ఉపాధ్యక్షుడు బానోత్ రాంబ ాబు నాయక్, కనకం నవీన్, జ్యోతి ప్రకాశ్, జిల్లా నాయకులు నోముల రమేశ్ పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి : గుండగోని సతీశ్‌గౌడ్



**గుర్రంపోడ్, జూన్ 09 :** పంచాయతీ కార్యదర్శుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని టీపీఎస్‌డీఎఫ్ జిల్లా సెక్రటరీ గుండగోని సతీశ్ గౌడ్ అన్నారు. రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల జేఏసీ కార్యాచరణలో భాగంగా సోమవారం గ్రురంపోడు మండల ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పి.మంజులకు 15 సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పంచాయతీ కార్యదర్శిలతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సతీశ్ గౌడ్ మాట్లాడుతూ.. గత 16 నెలల నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి గ్రాంట్ రాకున్నా కూడా పంచాయతీ కార్యదర్శులు తమ జీతాల నుండి ఖర్చు చేస్తూ పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి కూడా తమ జీతం నుండి ఖర్చు పెట్టుకోరన్నారు.డబ్బులు పెట్టలేక కార్యదర్శులు అప్పులపాలు అవుతున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని టీపీఎస్‌డీఎఫ్ జిల్లా సెక్రటరీ గుండగోని సతీశ్ గౌడ్ అన్నారు. రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల జేఏసీ కార్యాచరణలో భాగంగా సోమవారం గ్రురంపోడు మండల ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పి.మంజులకు 15 సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పంచాయతీ కార్యదర్శిలతో కలిసి ఆయన అందజేశారు.ఇప్పటికైన పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకుని పెండింగ్ బిల్లులు చెల్లించి, గ్రాంట్ విడుదల చేయాలని కోరారు. సమస్యలు పరిష్కారించకపోతే సమస్త పంచాయతీ కార్యదర్శిలు కూడా సామూహిక సెలవులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు సీహెచ్. నాగరాజు, ఎన్.సైదులు, ఎన్.జగదీశ్, పి.ప్రశాంత్ పాల్గొన్నారు.

# నా కుమారుడు మస్క్‌పై ట్రంపే గెలుస్తారు : ఎర్రోల్ మస్క్



**అమెరికా** అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పేస్ ఎక్స్ అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య విభేదాలు భగ్గుమన్న విషయం తెలిసిందే. నిన్నమొన్నటి వరకు చెట్టాపట్టాలేసుకుని తిరిగిన ఈ ఇద్దరూ ఇప్పుడు ఒకరిపై ఒకరు కత్తులు దూసుకుంటున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపునకు సొంత డబ్బును నీళ్లలా ఖర్చు చేసిన మస్క్ ఇప్పుడు అదే ట్రంప్ వైఖరిని తప్పుబడుతున్నారు. ఇటీవలే డోజ్ శాఖ నుంచి వైదొలిగిన మస్క్.. బహిరంగంగానే ట్రంప్‌పై సంచలన ఆరోపణలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్, మస్క్ మధ్య నెలకొన్న వైరంపై ఎలాన్ మస్క్ తండ్రి ఎర్రోల్ మస్క్ తాజాగా స్పందించారు. ట్రంప్ యంత్రాంగం తీసుకొచ్చిన రిపబ్లికన్ ట్యాక్స్ బిల్లు కారణంగానే వీరి మధ్య వివాదం తలెత్తినట్లు చెప్పుకొచ్చారు. ట్రంప్ తీసుకువచ్చిన బిల్లుతో మస్క్ తీవ్ర అసహనానికి గురయ్యాడని.. అందుకే అధ్యక్షుడిపై ఆరోపణలు చేస్తున్నాడని తెలిపారు.'ట్రంప్ ప్రవేశపెట్టిన భారీ బిల్లును ఎలాన్ మస్క్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ విషయంలో మస్క్‌కు అసహనం పెరిగిపోయింది. అందుకే ట్రంప్‌పై ఆరోపణలు చేస్తున్నారు. ఈ కారణంగానే ఇద్దరి మధ్య వివాదం తలెత్తింది. కాంగ్రెస్, సెనేట్‌లో మెజారిటీ ఓట్లను పొందేందుకు అటువంటి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని మస్క్‌కు తెలియదు. దీన్ని మస్క్ అర్థం చేసుకోలేకపోయారు. ట్రంప్ దేశానికి అధ్యక్ష స్థానంలో ఉన్నారు కాబట్టి ఈ వివాదంలో మస్క్‌పై ఆయనే గెలిచే అవకాశం ఉంది. ఇప్పటికైనా మించిపోయిందేమీ లేదు. ఇరువురు తమ విభేదాలను పక్కన పెట్టి కలిసి పనిచేయాలని ఆశిస్తున్నా' అని ఎర్రోల్ మస్క్ పేర్కొన్నారు. మాస్కోలో నిర్వహించిన ఒక ఫోరమ్‌లో ఎర్రోల్ మస్క్ ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. చిచ్చుపెట్టిన బిల్లు..అమెరికన్లకు పన్ను తగ్గించేందుకు బిగ్ ట్యాక్స్ బ్రేక్ బిల్లును ట్రంప్ యంత్రాంగం తీసుకొచ్చింది. ట్రంప్-మస్క్ మధ్య దూరానికి ఈ బిల్లే ప్రధాన కారణమని చెప్తున్నారు. ఈ బిల్లుతో ధనికులకు 4.5 లక్షల కోట్ల డాలర్ల మేర లబ్ధి చేకూరి, పేదలకు ఉద్దేశించిన సంక్షేమ పథకాలు మరుగున పడుతాయని మస్క్ తప్పుబడుతున్నారు. ఇదో అసహ్యకరమైన బిల్లుగా ఆయన అభివర్ణించారు. రుణ పరిమితిని పెంచి అమెరికా ఆర్థికాన్ని దివాలా తీయించేలా ఉన్న ఇలాంటి బిల్లుకు మద్దతిచ్చిన వారికి సిగ్గు ఉండాలని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'కిల్ ది బిల్' అంటూ ట్వీట్ చేశారు. అయితే, ఎలక్ట్రిక్ కార్లకు రాయితీ తగ్గింపు అంశం బిల్లులో ఉండటం వల్లే మస్క్ దీన్ని వ్యతిరేకిస్తున్నారని ట్రంప్ వర్గం ఎదురుదాడికి దిగుతున్నది. మస్క్ పార్టీ 'ద అమెరికా పార్టీ'? అమెరికా అధ్యక్షుడు ట్రంప్, టెస్లా అధినేత మస్క్ మధ్య తీవ్ర విభేదాలు చోటుచేసుకుని మిత్రులిద్దరూ శత్రువులుగా మారిన క్రమంలో మస్క్ కొత్త పార్టీకి శ్రీకారం చుడతారనే ప్రచారం జరుగుతున్నది. ఇదే విషయాన్ని మస్క్ 'ద అమెరికా పార్టీ' అనే పార్టీ ఏర్పాటు గురించి ఎక్స్‌లో సూచనప్రాయంగా వెల్లడించారు. దీనిపై ఆయన ఇప్పటికే సామాజిక మాధ్యమంలో అభిప్రాయ సేకరణ కూడా జరిపారు. దీంతో ఈ మిలియనీర్ కొత్త పార్టీ పెట్టడం ఖాయమన్న ప్రచారం జోరుగా సాగుతున్నది. మస్క్.. మా దేశానికి రండిఅమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో తీవ్ర విభేదాలు ఏర్పడిన క్రమంలో ఎలాన్ మస్క్‌కు రష్యా ఒక ఆఫర్ ఇచ్చింది. కావాలనుకుంటే మస్క్ తమ దేశంలో రాజకీయ ఆశ్రయం పొందవచ్చునని రష్యన్ చట్టసభ సభ్యుడు, అంతర్జాతీయ వ్యవహారాలపై స్టేట్ డుమా కమిటీ (రష్యన్ ఫెడరేషన్ కమ్యూనిస్ట్ పార్టీ( మొదటి డిప్యూటీ చైర్మన్ డిమిత్రి నోవికోవ్ ఆహ్వానించారని రష్యాన్ వార్తా సంస్థ టాస్ వెల్లడించింది.

# తెలంగాణ ఉద్యమకారుడు ఉరేసుకొని ఆత్మహత్య



**మహబూబ్ నగర్, జూన్ 09 :** తెలంగాణ ఉద్యమ నేత, పాలమూరు పట్టణ టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా మొల్గర వినోద్ కుమార్ (45) ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే వినోద్ కుమార్‌కు గత కొన్ని రోజుల క్రితం పట్టణంలోని బాలాజీ నగర్‌లో ఉన్న భూమి విషయంలో వేరే వాళ్లకు అగ్రిమెంట్ చేసుకున్నారు. ఈ క్రమంలో ఆయన పొలంలో ఓ వ్యక్తి చనిపోతే అతని దహన సంస్కారాలు వినోద్‌కు చెందిన భూమిలో బొంద పెట్టారు. విషయం తెలుసుకున్న భూమి కొనుగోలుదారులు వినోద్‌తో గొడవకు దిగి, బెదిరింపులకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పటినుంచి వినోద్ మనస్థాపానికి గురై బుధవారం ఉదయం ఇంట్లో అందరూ నిద్రిస్తున్న సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే వినోద్ కుమార్ గత కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. దీంతో వైద్య ఖర్చుల కోసం ఆస్తులు అమ్మి వైద్య సేవలు పొందుతున్నాడు. క్యాన్సర్ వ్యాధి కణాలు పూర్తిగా తగ్గిపోయాయని అనుకున్న తరుణంలో, తన భూమిని అన్యాయంగా లాక్కునేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడడంతో అప్పటినుంచి తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే ఆయన మృతికి భూ వివాదాలే కారణమని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# డైమండ్ రింగ్, బంగారు ఆభరణాలతో హనీమూన్ ట్రిప్



**న్యూఢిల్లీ :** మేఘాలయా హనీమూన్ మర్డర్ కేసులో మరో కొత్త కోణం వెలుగుచూసింది. ఆ జర్నీకి వెళ్లేముందు రాజా రఘువంశీ.. సుమారు పది లక్షల ఖరీదైన బంగారాన్ని వంటికి ధరించినట్లు తెలుస్తోంది. దాంట్లో ఓ డైమండ్ రింగ్, గోల్డ్ చైన్, బ్రేస్‌లెట్ ఉన్నాయి. రాజా రఘువంశీ తల్లి ఉమా రఘువంశీ మీడియా మరికొన్ని విషయాలను వెల్లడించారు. మేఘాలయా ట్రిప్‌కు చెందిని అన్ని బుకింగ్ సోనమ్ చేసినట్లు చెప్పింది, ట్రావెల్, బస .. అన్నీ ఆమే బుక్ చేసిందన్నారు. కానీ రిటర్న్ టికెట్ మాత్రం బుక్ చేయలేదన్నారు. గౌహతికి ప్లాన్ చేసి ఎందుకు షిల్లాంగ్ వెళ్లారో తెలియదన్నారు.హనీమూన్ ట్రిప్‌కు వెళ్తున్న సమయంలో బంగారు ఆభరణాలు ధరించి వెళ్లినట్లు అధికారులు చెబుతున్నారు. తన పేరెంట్స్ ఇంటి నుంచి నేరుగా సోనమ్ ఎయిర్‌పోర్టుకు వెళ్లింది. కానీ రాజా రఘువంశీ మాత్రం సుమారు 10 లక్షల ఖరీదైన ఆభరణాలను ధరించి టూర్‌కు వెళ్లాడు. సోనమ్ కోరడం వల్లే రాజా ఆ ఆభరణాలు వేసుకున్నట్లు తల్లి ఉమా తెలిపారు. ఒకవేళ ఈ మర్డర్ కేసులో సోనమ్ పాత్ర ఉంటే ఆమెను ఉరి తీయాలని, సోనమ్ దొరికినట్లు పోలీసులు చెప్పలేదని, సీబీఐ విచారణ చేపట్టాలని, సోనమ్ పాత్ర లేకుంటే ఆమెను నిందించాల్సిన అవసరం లేదన్నారు. ఒకవేళ తన కుమారుడిని సోనమ్ ఇష్టపడి ఉంటే, ఆమె ఎందుకు అతన్ని వదిలి వేచ్చేదని ప్రశ్నించారు. ఆమె సురక్షితంగా ఎలా వచ్చారో తెలియాలని, అందర్నీ శిక్షించాలని ఉమ కోరారు.

# ‘ప్రయాణికులకు అనుకూలంగా రైళ్ల రాకపోకలు సాగించాలి’




**నేరేడ్‌మెట్, జూన్ 9 :** ప్రయాణికులకు అనుకూలంగా రైళ్ల రాకపోకలు సాగించాలని సబర్బన్ ట్రైన్ అండ్ బస్ ట్రావెలర్స్ అసోసియేషన్ ప్రతిని ధులు నూర్, భరద్వాజ్ సోమవా రం కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు .తుంగభద్ర ఎక్స్ ప్రెస్‌ను కాచిగూడ నుండి కాకుండా మేడ్చల్ నుండి ప్రారంభిస్తే బొ ల్లారం, మల్కాజిగిరి ప్రాంత వాసుల కు ఉపయోగపడుతుందని, విశాఖ-మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్‌ను అటు కర్నూల్ వర కు కానీ లేదా రాయచూరు మీదుగా మంత్రాలయం వరకు పొడిగిస్తే శ్రీ రాఘవేంద్ర స్వామి భక్తుల కు సౌకర్యంగా ఉంటుందని, మల్కాజిగిరి స్టేషన్‌లో అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలపాలని కోరా రు.కృష్ణ ఎక్స్‌ప్రెస్‌ను ఆర్‌కే నగర్‌లో నిలపాలని, చర్లపల్లి నుండి పలు దిక్కుల ఎంఎంటీఎస్ రైళ్లు నడిపేలా చూడాలని కోరారు. సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ద్వారా రైల్వే బోర్డు అనుమతులు పొందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ డివిజన్ అబి వృద్ధికి తోడ్పడిన భారత ప్రభుత్వ, రైల్వే మంత్రిత్వ శాఖ సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు ఈ సందర్భంగా నగర ప్రయాణికుల తరుపున జెడ్‌ఆర్ యూసీసీ మెంబర్ నూర్ అభినందనలు తెలిపారు.

# వివాహేతర సంబంధమే ఆ మర్డర్‌కు కారణం: మేఘాలయా పోలీసులు



**ఇండోర్:** మేఘాలయా మర్డర్ కేసులో కొత్త కోణం బయటకు వచ్చింది. ఇండోర్‌కు చెందిన కొత్త జంట .. హనీమూన్‌కు వెళ్లి మిస్సైన విషయం తెలిసిందే. భర్త రాజా రఘువంశీనీ .. భార్యే హత్య చేయించినట్లు మేఘాలయా పోలీసులు చెబుతున్నారు. సోనమ్‌కు వివాహేతర సంబంధం ఉందని, దాని వల్ల ఆమె కాంట్రాక్టు హంతకులతో భర్తను హత్య చేయించి ఉంటుందని మేఘాలయా పోలీసులు పేర్కొన్నారు. రఘువంశీ, సోనమ్‌లు మే 23వ తేదీన చిరంపుంజి వద్ద మిస్సైయ్యారు. వారం రోజుల తర్వాత రాజా మృతదేహాన్ని ఓ లోయలో గుర్తించారు. కానీ సోనమ్ కోసం వేట కొనసాగింది. వారం తర్వాత ఆమె తన స్వంత ఊరిలో ప్రత్యక్షమైంది. రాజా రఘువంశీ మర్డర్‌కు వివాహేతర సంబంధమే కారణమని మేఘాలయా పోలీసులు నమ్ముతున్నారు. బాయ్‌ఫ్రెండ్ రాజ్ కుశ్వాతో కలిసి భర్త మర్డర్‌కు ఆమె ప్లాన్ చేసిందన్నారు. కానీ కేసు వత్తిడి వల్ల జూన్ 8వ తేదీన వాళ్లు సరెండర్ అయినట్లు పోలీసులు చెబుతున్నారు ఈ కేసులో సోనమ్ భాయ్‌ఫ్రెండ్ రాజ్ కుష్వా గురించి బాధిత కుటుంబీకులు మౌనం వీడారు. సోనమ్ వద్ద రాజ్ పనిచేసేవాడని, వాళ్లు ఎక్కువగా ఫోన్‌లో మాట్లాడుకునేవాళ్లు అని రఘువంశీ సోదరుడు విపుల్ పేర్కొన్నారు. కానీ రాజ్ కుష్వాను ఎప్పుడూ చూడలేదని, కేవలం అతని గురించి విన్నట్లు విపుల్ తెలిపాడు. బహుశా రఘువంశీ మర్డర్ కేసులో సోనమ్ పాత్ర ఉండి ఉంటుందని విపుల్ తెలిపారు.కొత్త జంట ముందుగా గౌహతిలోని కామాఖ్యా ఆలయానికి వెళ్లాలని ప్లాన్ చేశారు. కానీ ప్లాన్‌ను మార్చుకుని ఎందుకు మేఘాలయా వెళ్లారో తెలియదని విపుల్ తెలిపాడు. హనీమూన్‌కు వెళ్లిన జంట అదృశ్యమైనా.. సోనమ్ ఎలా బ్రతికి ఉందన్న దానిపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మే 11వ తేదీన రాజా, సోనమ్‌లు పెళ్లి చేసుకున్నారు. మే 20వ తేదీన వాళ్లు హనీమూన్‌కు వెళ్లారు. ఆ తర్వాత రోజు వాళ్లు షిల్లాంగ్‌లో కనిపించారు. మే 23వ తేదీన పాపులర్ పిక్నిక్ స్పాట్‌కు వెళ్లారు. జూన్ రెండో తేదీన రఘువంశీ మృతదేహాన్ని గుర్తించారు. అక్కడ ఓ మచ్చుకత్తి దొరికింది. కానీ జూన్ 8వ తేదీ వరకు సోనమ్ ఆచూకీ చిక్కలేదు. చివరకు యూపీలో ఓ దాబా వద్ద ఆమెను పట్టుకున్నారు.

# సర్కారు బడుల్లో నాణ్యమైన విద్య : ఏసీపీ మధుసూధన్ రెడ్డి




**చౌటుప్పల్ , జూన్ 09 :** సర్కారు బడుల్లో నాణ్యమైన విద్య లభిస్తున్నదని ఏసీపీ పి.మధుసూ ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బడుగు రామస్వామి, కమలమ్మ, పాలకూర్ల శివయ్యగౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జ్ఞాన దీప్తి పురస్కా రాలను అందజేసి మాట్లాడా రు. గ్రామీణ ప్రాంతాలో ఉన్న సౌకర్యాలను అనుకూలంగా మలుచుకుని విద్యార్థులు ఎదుగాలన్నారు. చిన్నతనం నుంచే చదువులపై ఏకాగ్రత సాధించాలన్నారు. తద్వారా భవిష్యత్‌లో ఉన్నతస్థాయికి చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇందుకోసం ప్రతిఒక్కరూ సమున్నత వ్యక్తిత్వం, సౌశీల్యంను పెంపొందించుకోవాలన్నారు. అంతేకాకుండా మొబైల్ ఫోన్ల వాడకం తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీరాములు, పాలకూర్ల మురళీ గౌడ్, దబ్బేటి శేఖర్, అక్షయ, పోలోజు రాజు, వెంకటాచారి పాల్గొన్నారు.

# ద్రోణి ప్రభావం.. తెలంగాణలో నాలుగు రోజులు వానలు..



**తెలంగాణ** లో రాగల నాలుగురోజులు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలుంటాయని చెప్పింది. వాయువ్య ఉత్తరప్రదేశ్ పరిసర ప్రాంతాల నుంచి మధ్యప్రదేశ్, విదర్భ మీదుగా తెలంగాణ వరకు సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతోందని పేర్కొంది. ఉత్తర తమిళనాడు నుంచి దక్షిణ మహారాష్ట్ర తీరం వరకు ఇంటీరియర్ కర్నాటక మీదుగా సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించి ఉందని పేర్కొంది.వాయువ బంగాళాఖాతం, ఆనుకొని ఉన్న ఉత్తర తీర ఒడిశా, దక్షిణ గంగా తీర పశ్చిమ బెంగాల్ వరకు సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని వాతావరణశాఖ పేర్కొంది. ఈ క్రమంలో సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. మంగళవారం కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కొనసాగుతాయని పేర్కొంది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అలాగే, బుధ, గురు, శుక్రవారాల్లోనూ పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కొనసాగుతాయని వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి, నల్గొండ, నాగర్ కర్నూల్, సంగారెడ్డితో పాటు పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా కామారెడ్డి జిల్లా భిక్నూర్ 9.8 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది. తాడ్వాయిలో 7.9, జుక్కల్‌లో 7.7, కామారెడ్డిలో 7.5, సదాశివనగర్‌లో 7.3 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీఎస్‌డీపీఎస్ వివరించింది.

# సంక్షేమ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలి : కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



**చర్లపల్లి, జూన్ 9 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని కాప్రా మండలం తహసీల్దార్ సుచరిత, జీహెచ్ఎంసీ స్టాడింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవిలు పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్‌కు చెందిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌కు చెందిన 22 మంది లబ్ధిదారులకు చర్లపల్లి డివిజన్‌కు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌కు చెందిన 22 మంది లబ్ధిదారులకు కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజులతో కలిసి చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి చెక్కులను పంపిణీ చేశారు. కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజులతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరక్టర్ నాగిళ్ల బాల్‌రెడ్డి, వివిధ విభాగాల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: వీర్లపల్లి శంకర్



**షాద్‌నగర్ రూరల్/నందిగామ, జూన్ 09:** భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకువచ్చిందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సోమవారం ప్రారంభించారు. అనంతరం నందిగామ తహశీల్దార్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉన్న భూ సమస్యలు పరిష్కరించి భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకువచ్చిందని తెలిపారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ సమస్యలను దరఖాస్తు రూపంలో సమర్పించాలని, అధికారులు తప్పకుండా సమస్యలు పరిష్కరం చేస్తారని తెలిపారు. గ్రామాల్లో అర్హులైన పేదలకు విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు. అంతకుముందు ఫరూక్ నగర్ మండలంలోని లింగారెడ్డిగూడలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకువచ్చిందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సోమవారం ప్రారంభిం చారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థు లకు నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించాలని సూచించారు. బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించా లన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కలవ ని, నాణ్యమైన మధ్యాహ్న భోజనంతో పాటు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు క్రమశిక్షణతో కూడిన విద్యను బోధిస్తా రన్నారు. సంపూర్ణ అక్షర సాధనతో రాష్ట్రం మరింత పురోగతి సాధిస్తుందని తెలిపారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ప్రధాని మోదీ , కేంద్ర మంత్రి బండి సంజయ్ ల సక్సెస్ ఫుల్ వన్ ఇయర్ పై బిజెపి శ్రేణుల సంబరాలు...

**కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ...భారీ గా బాణాసంచా పేల్చి సంబరాలు చేపట్టిన నాయకులు, కార్యకర్తలు**
**ప్రధాని నరేంద్ర మోదీ 3.0 పాలనలో దేశ ఖ్యాతి పెరిగింది.**
**కరీంనగర్ పార్లమెంట్ ముఖచిత్రాన్ని మార్చడానికి కేంద్రమంత్రి బండి సంజయ్ ఎనలేని కృషి..**
**బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి..**



**కరీంనగర్ :** ప్రధాని మోదీ , కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ లు పదవి బాధ్యతలు చేపట్టి విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో సంబరాలు చేపట్టారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి , కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ 3.0 ప్రభుత్వానికి నేటితో ఏడాది పూర్తయిందని, గత ఏడాది జూన్ 9న మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారం చేశారని తెలిపారు. 11 ఏళ్ల ప్రధాని మోదీ పాలన విజయవంతంగా సాగిందన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ , సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ అనే సూత్రంతో మోదీ ప్రభుత్వం అద్భుతాలను చేసిందన్నారు. మోదీ ప్రభుత్వం నిర్ణయాలతో దేశానికి ప్రపంచంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చిందని,వరల్డ్ లో నాలుగోవ ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవించిందని తెలిపారు. ప్రధాని మోదీ ఏడాదిపాలనలో ఆపరేషన్ సింధూర్ , వక్ఫ్ సంస్కరణలతో భారతదేశ ఖ్యాతి విశ్వంలోనే మార్మోగిపోతుం దన్నారు. కేంద్ర ప్రభుత్వం మంచి పాలన , పరిపక్వతే లక్ష్యంగా ముందు కొనసాగుతుందన్నారు. అలాగే కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పార్లమెంట్ సర్వతో ముఖాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని , పార్లమెంటు ముఖ చిత్రాన్ని మార్చడానికి నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఆ దిశలో వేలకోట్ల ప్రజలతో కరీంనగర్ పార్లమెంటు పరిధిలో పలు రకాల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద మండల , గ్రామాలలో అంతర్గత రహదారుల నిర్మాణాల కోసం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. వేలకోట్ల నిధులతో జాతీయ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు.బండి సంజయ్ కుమార్ కృషితో 33 కోట్ల నిధులతో రైల్వే అభివృద్ధి, కరీంనగర్, ఉప్పల్ ఆర్ఓబి పనులు విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు. ..న్యాయ కళాశాలకు అనుమతులు ఇప్పించారని , ఉమ్మడి జిల్లా పరిధిలో సైనిక్ స్కూల్ ,ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు కోసం, కరీంనగర్ పట్టణంలోని డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం మంత్రి బండి సంజయ్ కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులకు అత్యాధునిక పరికరాలు అందించారని తెలిపారు. వేములవాడ, కొండగట్టు పుణ్యక్షేత్రాల డెవలప్మెంట్ కోసం, టూరిజం అభివృద్ధి కోసం కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఎనలేని కృషి చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ రావు ,జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి , ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు , కళ్లెం వాసుదేవ రెడ్డి , రంగు భాస్కరాచారి,పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు ,పుప్పాల రఘు ,దుండు కొమురయ్య , నాంపల్లి శ్రీనివాస్, ఏ న్యం ప్రకాష్,కటకం లోకేష్,బండ రమణారెడ్డి,దుబాల శ్రీనివాస్, వంగల పవన్, కోలగని శ్రీనివాస్,బద్ధం మురందర్,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయ శ్రీ,లతో పాటు కరీంనగర్ పట్టణ జోన్ల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.2.99 లక్షల కోట్లతో అమృత్ 2 అమలు చేస్తున్నాం



**అమృత్ 1, అమృత్ 2 కింద తెలంగాణలో మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేస్తున్నాం**
**ఇంటింటికీ నీళ్లు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించడమే లక్ష్యం**
**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి**
**చొప్పదండిలో రూ.36.3 కోట్ల వ్యయంతో 'వాటర్ ఇంప్రూవ్ మెంట్' స్కీంకు కేంద్ర మంత్రి శంకుస్థాపన**
**స్థానిక ఎమ్మెల్యేతో కలిసి భూమిపూజ చేసిన బండి సంజయ్**

**కరీంనగర్ :** అమృత్ 2 పథకం కింద దేశవ్యాప్తంగా పట్టణాల్లో నివసించే వారికి నీళ్లను అందించేందుకు రూ.2 లక్షల 99 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడించారు. ఇందులో కేంద్ర వాటా కింద 76 వేల 760 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన మొత్తాన్ని ఆయా రాష్ట్రాలు, నగర పాలక సంస్థలు సమీకరించుకుంటున్నాయని పేర్కొన్నారు. అందులో భాగంగా అమృత్ 1, అమృత్ 2.0 కింద తెలంగాణలో మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఈరోజు చొప్పదండి పట్టణంలోని నల్లాలబావి వద్ద స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తో కలిసి రూ.36.3 కోట్ల వ్యయంతో 'వాటర్ ఇంప్రూవ్ మెంట్' స్కీంకు కేంద్ర మంత్రి శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా భూమి పూజ చేశారు. శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే...చొప్పదండి మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరికీ సరిపడ నీళ్లను అందించాలనే లక్ష్యంతో అమృత్ 2 పథకం కింద 36 కోట్ల 30 లక్షల రూపాయల నిధులతో పైప్ లైన్, వాటర్ సంప్ ఇతర పనులను చేపట్టేందుకు ఈరోజు నల్లాల బావివద్ద స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యేతో కలిసి శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉంది.2015 జూన్ 25న ప్రారంభమైన అమృత్ 1 పథకం కింద (2015-16 నుండి 2019-20 వరకు) కేంద్ర ప్రభుత్వం తన వాటాకింద ఖర్చు 50 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. అమ్రుత్ స్కీం ద్వారా దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 1 కోటి 34 లక్షల నీటి కనెక్షన్లు అందించగలిగినం.1 కోటి 2 లక్షల మురుగునీటి కనెక్షన్లు అందించాం.వీటితోపాటు 2 వేల 411 పార్కులను అభివృద్ధి చేసుకోగలిగినం. 62 లక్షల 78 వేల ఎల్ఈడీ లైట్లను మార్చుకోగలిగినం. అట్లాగే 2021లో అమృత్ 2.0 పథకం ప్రారంభమైంది. ఐదేళ్లపాటు ఈ పథకం అమలులో ఉంటుంది. ఈ స్కీం కింద కేంద్ర, రాష్ట్రాలు, మున్సిపాలిటీల భాగస్వామ్యంతో ఈసారి 2 లక్షల 99 వేల కోట్ల రూపాయల ఖర్చు చేయాలని నరేంద్రమోదీ గారి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో కేంద్ర వాటా కింద 76 వేల 760 కోట్ల రూపాయలను కేటాయించబోతున్నం. మిగిలిన మొత్తాన్ని ఆయా రాష్ట్రాలు, నగర పాలక సంస్థలు సమీకరించుకోవాల్సి ఉంది.మన రాష్ట్రం విషయానికొస్తే.... అమృత్ 1, అమృత్ 2.0 కింద మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేయబోతున్నం. ఇందులో కేంద్ర వాటా 3 వేల 591 కోట్ల 72 లక్షల రూపాయలు. రాష్ట్ర వాటా కింద 2 వేల 614 కోట్ల 82 లక్షల రూపాయలు. ఎంపిక చేయబడిన మున్సిపాలిటీల వాటా 669 కోట్ల 85 లక్షల రూపాయలు. అమృత్ 1 కింద 11 వందల 53 కోట్లు, అమృత్ 2 కింద 2వేల 438 కోట్ల రూపాయలను నరేంద్రమోదీగారి ప్రభుత్వం కేటాయించింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా విషయానికొస్తే అమృత్ 1, అమృత్ 2 కింద మొత్తం 852 కోట్ల 11 లక్షల రూపాయలు కేటాయించినం. అందులో కేంద్ర వాటా 481 కోట్ల 19 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వ వాటా 297 కోట్ల 55 లక్షలు, మున్సిపాలిటీల వాటా 73 కోట్ల 37 లక్షలు.అందులో భాగంగానే ఈరోజు చొప్పదండి మున్సిపాలిటీలో అమృత్ 2 కింద 36 కోట్ల 30 లక్షల రూపాయల నిధులతో ఇంటింటికీ నీళ్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో కేంద్ర ప్రభుత్వం 17 కోట్ల 89 లక్షలు, రాష్ట్రం వాటా 15 కోట్ల 11 లక్షలు, మున్సిపాలిటీ వాటా 3 కోట్ల 30 లక్షలు.ఈ పథకము ద్వారా నల్లాల బావివద్ద వాటర్ సంప్, 46.21 కిలోమీటర్ల మేరకు పైప్ లైన్ నిర్మాణంతోపాటు 1500 KL ELBR cum ELSR లను ఏర్పాటు చేస్తున్నాం. ఈ స్కీం ద్వారా 2 వేల 800 నల్లా కనెక్షన్లకు నీటిని సరఫరా చేయబోతున్నాం.నిజానికి మన దేశంలో 40 శాతం జనాభా పట్టణాల్లోనే నివసిస్తోంది. 2047 నాటికి ఈ సంఖ్య 50 శాతం కంటే ఎక్కువ కాబోతోంది. పట్టణాల్లో నివసించే వారికి రోజుకు సగటున ప్రతి వ్యక్తికి 136 లీటర్ల నీళ్లు అవసరం. కానీ 60 నుండి 69 లీటర్ల నీరు మాత్రమే అందుతోంది. దీనిని ద్రుష్టిలో ఉంచుకుని మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు



ఎంతో దూరద్రుష్టితో నగరాలు, పట్టణాల్లో నివసించే ప్రతి ఇంటికీ సరిపడా నీటిని అందించంతోపాటు, డ్రైనేజీ సౌకర్యం కల్పించి నీటి భద్రతా నగరాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అమృత్ (అటల్ మిషన్ ఫర్ రిజు వెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ఫర్మేషన్) పథకాన్ని ప్రారంభిం చారు.వాస్తవానికి చొప్పదండిలో ఎప్పుడో ఈ స్కీంను స్టార్ట్ చేయాల్సి ఉండే.గత ప్రభుత్వం సహకరించకపోవడంవల్ల ల్యాండ్ కేటాయించలేదు. లేకుంటే ఈ స్కీం ఇప్పటికే ప్రారంభమయ్యేది.ఇయాళ అన్ని అడ్డంకులను అధిగమించి పథకం పనులకు శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉంది. వచ్చే ఏడాది చివరి నాటికి ఈ పనులను పూర్తి చేసి చొప్పదండి ప్రజలకు ఇంటింటికీ సరిపడా నీళ్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.నేను ఎంపీగా ఉన్న సమయంలో స్మార్ట్ సిటీ, అమ్రుత్ నిధులు రావడం కరీంనగర్ పార్లమెంట్ ను అభివృద్ధి చేసుకునే అవకాశం లభించడం ఆనందంగా ఉంది. దీంతో పాటు సీఆర్ఐఎఫ్, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రోడ్లను నిర్మిస్తున్నాం. ఇవిగాకుండా రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నాం.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఏమన్నారంటే....కేంద్ర ప్రభుత్వ సహకారంతో చొప్పదండి పట్టణ ప్రజలకు ఇంటింటికీ నీటిని సరఫరా చేయబోతున్నాం. అతి త్వరలోనే చొప్పదండి ప్రజల దాహార్తిని తీర్చబోతున్నాం. కేంద్ర మంత్రి బండి సంజయ్, సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజకవర్గాన్ని అభివ్రుద్ధిలో రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం.

# సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు గారి అరెస్ట్ ను తీవ్రంగా ఖండించిన YSRCP కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్. వి.మోహన్ రెడ్డి



**కర్నూలు జిల్లా వార్తలు రిపోర్టర్:**ఈరోజు కర్నూలు జిల్లా కార్యాలయంలి నందు YSRCP జిల్లా అధ్యక్షులు ఎస్. వి.మోహన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పరిపాలన చేయకుండా లోకేష్ రెడ్ బుక్ ను అమలుచేయడానికి మాత్రమే అధికారం లోకి వచ్చారు,,కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం అవుతున్న పరిపాలన చేయకుండా అన్యాయంగా అరెస్ట్ లు చేస్తున్నారు.. ,,కూటమి నాయకులు రాష్ట్రంలో హత్యలు చేస్తూ ఉంటె హోం మంత్రి గారు మాత్రం చూస్తూ ఉన్నారు..,,సూపర్ 6 హామీలు అమలుచేయ కుండా డై వర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు..,,సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణం అన్నారు..,,రాష్ట్రంలో పోలీసులు లోకేష్ గారు ఎం చెపితే అదే చేస్తున్నారు?,,మా అధికారం వచ్చిన తరువాత పరిణామాలు దారుణంగా ఉంటాయి అని హెచ్చరించారు

# సీనియర్ వైద్యులు డా వి.భూంరెడ్డి స్వర్గస్థులైనారు




**కరీంనగర్ :** కరినగరంలో సీనియర్ వైద్యులు డా వి.భూంరెడ్డి (92) గారు అనారోగ్యం కారణంగా నేడు అనగా 09/06/2025 సాయంత్రం 4.30 ని లకు స్వర్గస్థులైనారు. వైద్యవిద్యార్థిగా పలు గోల్డ్ మెడల్స్ అందుకున్న భూంరెడ్డి గారు అంతర్జాతీయంగా ఎంతో గుర్తింపు పొంది ఇతర దేశాల నుండి ఎన్నో అవకాశాలొచ్చినా.... మాతృభూమిపై ఉన్న మమకారం తో...ముఖ్యంగా పేదలకు మెరుగ్కెన వ్కెద్యసేవలందించాలనే దృఢమైన సంకల్పంతో కరినగర్ను కేంద్రంగా చేసుకొని తన తొలినాళ్ళలో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్,ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు తన సేవలనందించినారు. వీరు మన భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూకి సర్జరీ చేసిన ఘనత కలిగిన వారు. వీరి దివ్యాత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ....వీరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాం....ఓం శాంతిః

# నిమ్మ తొక్కలో ఏముందిలే అనుకుంటున్నారా..? ప్రయోజనాలు తెలిస్తే నోరెళ్ల బెట్టాల్సిందే..!



చాలా మంది నిమ్మతొక్కలను బయట పడేస్తూ ఉంటారు. కానీ, నిమ్మ తొక్కలు కూడా అద్భుతమై ప్రయోజనాలు అందిస్తాయని మీకు తెలుసా..? వాటి వల్ల ఉపయోగాలు, ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు. అవును, నిమ్మకాయతోనే కాదు వాటి తొక్కల వల్ల కూడా బోలెడన్నీ ఉపయోగాలుంటాయి. ఒక రకంగానే కాదు అనేక రకాలుగా వీటిని ఉపయోగిం చుకోవచ్చు. అదేలాగో ఇక్కడ చూద్దాం..నిమ్మ తొక్కలు కూడా అద్భుతమై ప్రయోజనాలు అందిస్తాయి. ముఖ్యంగా నిమ్మకాయ తొక్క పోషక లక్షణాలతో నిండి ఉంటుంది. నిమ్మ తొక్కలు విటమిన్ సి తో నిండి ఉంటాయి. ఇది రోగ నిరోధక శక్తిని పెంచటంలో సహాయపడుతుంది. సాధారణ వ్యాధులతో పోరాడటానికి మన రోగనిరోధక శక్తిని బలపరిచేందుకు విటమిన్ సీ ఉపయోగపడుతుంది. నిమ్మ తొక్కలలో ఉండే బయోఫ్లావనాయిడ్స్ ఎముకల ఆరోగ్యానికి, ఒత్తిడిని ఎదుర్కోవడానికి ఉపయోగపడతాయి.నిమ్మ తొక్కలు యాంటీ బాక్టీరియల్ భాగాలను కలిగి ఉంటాయి. ముఖ్యంగా నోటి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. గుండె ఆరోగ్యాన్ని నిర్వహించడానికి, అలాగే రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడే ఫ్లేవనాయిడ్లతో నిండి ఉన్నాయి.నిమ్మ తొక్కలలోని ఫైబర్ కంటెంట్ ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది, గట్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అలాగే ఈ ప్రక్రియలో బరువు తగ్గడాన్ని సులభతరం చేస్తుంది. నిమ్మ తొక్కలలో ఉండే బయోఫ్లావనాయిడ్స్ ఎముకల ఆరోగ్యానికి, ఒత్తిడిని ఎదుర్కోవడానికి ఉపయోగపడతాయి. నిమ్మ తొక్కలు యాంటీ బాక్టీరియల్ భాగాలను కలిగి ఉంటాయి. ముఖ్యంగా నోటి ఆరోగ్యానికి మేలు చేస్తాయి.నిమ్మ తొక్కను ఎండబెట్టి పొడిచేసి తీసుకుంటే అనేక పోషకాలను లభిస్తాయి. ఇందులో ఉండే పొటాషియం హైబీపీని తగ్గిస్తుంది. నిమ్మ తొక్క పొడి రక్త సరఫరాను మెరుగుపరుస్తుంది. గుండె జబ్బులను నివారిస్తుంది. అంతేకాదు.. నిమ్మ తొక్క పొడిలో క్యాన్సర్ కణాలను నాశనం చేసే గుణాలున్నట్లు పలు అధ్యయనాల్లో తేలింది.నిమ్మ తొక్కలను జుట్టు సంరక్షణకు కూడా ఉపయోగించవచ్చు. వీటిని పేస్ట్ లాగా తయారు చేసి వాడుకోవచ్చు. నిమ్మ తొక్కలను నూనెలో వేడి చేసిన తర్వాత చల్లార్చాలి. ఈ నీటిని జుట్టుకు పట్టించటం వల్ల తలలో చుండ్రు సమస్య తగ్గుతుంది. స్నానం చేసేటప్పుడు నిమ్మ తొక్కతో శరీరాన్ని రుద్దితే క్రిములు తొలగిపోతాయి.

# హాయిగా ఉంటుందని స్నానం చేసి పడుకుంటున్నారా..? ఇలా చేస్తే ఎంత డేంజరో తెలుసా..?



స్నానం చేసిన తర్వాత శరీరానికి ఒక తేలికైన భావన వస్తుంది. ఈ పరిస్థితిలో చాలా మందికి నిద్ర పట్టేస్తుంది. ముఖ్యంగా మధ్యాహ్నం లేదా రాత్రివేళ స్నానం చేసే అలవాటు ఉన్నవారు.. స్నానం చేసిన వెంటనే మంచంలోకి వెళ్తారు. అయితే ఇది ఆరోగ్యపరంగా మంచి అలవాటు కాదని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల శరీరానికి కొన్ని రకాల నష్టాలు కలగవచ్చు.తల తడిగా ఉండగా నిద్రపోవడం వల్ల తలనొప్పి వస్తుంది.. తల తడిగా ఉన్నప్పుడు నిద్రపోతే శరీర ఉష్ణోగ్రత సమతుల్యం తప్పుతుంది. శరీరంలోని రక్త ప్రసరణలో అడ్డంకం ఏర్పడి మెదడుపై ఒత్తిడి పడుతుంది. దీని వల్ల తీవ్రమైన తలనొప్పి వచ్చే అవకాశం ఉంటుంది.తల తడి సరిగా ఆరకుండా నిద్రపోతే శరీరం చల్లబడిపోయి రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంది. దానితో పాటు గాలి లేదా చలిలో పడుకున్నప్పుడు శరీరం సులభంగా వైరస్ లకు గురవుతుంది. దీని వల్ల దగ్గు, జలుబు, జ్వరం లాంటి జబ్బులు రావచ్చు.తడిగా ఉన్న తలతో నిద్రపోతే తలపై బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంది. ఇది జుట్టు వేర్లను బలహీనపరచి జుట్టు ఊడిపోవడానికి దారితీయవచ్చు. జుట్టు మెరుపు తగ్గిపోతుంది. కొంతమందికి తలపై దురద, దద్దుర్లు కూడా రావచ్చు.స్నానం తర్వాత నిద్రపోవడం శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. దీని వల్ల కండరాల లవణ సమతుల్యత దెబ్బతిని నొప్పులు కలగవచ్చు. ఎక్కువ కాలం ఇలా చేస్తే ఇది త్వరగా కీళ్ల వాపులు, కీళ్ల నొప్పులకు కారణం కావచ్చు.తల తడి లేదా శరీరం పూర్తిగా ఆరకుండానే పడుకోవడం వల్ల రక్త ప్రసరణ నెమ్మదిస్తుంది. ఇది జీర్ణక్రియపై ప్రభావం చూపి అజీర్ణం, గ్యాస్, కడుపులో మంట లాంటి సమస్యలకు దారితీయవచ్చు.తడిగా ఉన్న తలతో పడుకుంటే దిండు లేదా మంచంపై తేమ చేరుకుంటుంది. ఇది ఫంగస్, బ్యాక్టీరియా పెరగడానికి దారితీయవచ్చు. దీని వల్ల ముఖం మీద మొటిమలు, చర్మం మీద దద్దుర్లు లేదా అలర్జీ లాంటి సమస్యలు రావచ్చు.స్నానం తర్వాత తల బాగా ఆరిపోయేలా చూసుకోవాలి. తల ఆరిన తర్వాతే పడుకోవడం మంచిది. కనీసం ఒక గంట గ్యాప్ ఇవ్వడం ద్వారా శరీర ఉష్ణోగ్రత సరిగా ఉంటుంది. అలాగే శరీరాన్ని హైడ్రేట్ చేసి మంచి ఆహారం తీసుకోవడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

# ఏయే హెర్బల్ టీలను సేవిస్తే ఎలాంటి లాభాలు కలుగుతాయంటే..?

చాలా మంది రోజూ టీ, కాఫీలను తాగుతుంటారు. వాతావరణం చల్లగా ఉంటే వీటిని మరికాస్త ఎక్కువగానే తాగుతారు. అయితే రోజుకు 2 కప్పులకు మించి టీ లేదా కాఫీ తాగితే ఆరోగ్యానికి హానికరమని వైద్యులు హెచ్చరిస్తుంటారు. కానీ టీ, కాఫీలను తాగే వారికి ఈ వాక్యం రుచించదు. వేడిగా గొంతులో పడకపోతే వారికి మనశ్శాంతి ఉండదు. అయితే వాటికి బదులుగా హెర్బల్ టీలను తాగవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. ఇవి టీ లేదా కాఫీ తాగిన ఫీలింగ్ను ఇవ్వడమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయని వారు చెబుతున్నారు. హెర్బల్ టీ లను రోజూ కనీసం 2 లేదా 3 కప్పుల మోతాదులో తాగితే అనేక లాభాలు ఉంటాయని వారు అంటున్నారు. ఇక హెర్బల్ టీ లలో చాలా రకాలు ఉన్నాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.కమోమిల్ టీ..కమోమిల్ అనే పుష్పాలను ఎండబెట్టి విక్రయిస్తారు. వీటిని నీటిలో మరిగించి తయారు చేసేదే కమోమిల్ టీ. ఇది హెర్బల్ టీలలో ఒకటి. ఈ టీని రాత్రి పూట సేవించాల్సి ఉంటుంది. భోజనం చేసిన తరువాత కమోమిల్ టీ తాగాలి. ఇది ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది. మనస్సు ప్రశాంతంగా మారేలా చూస్తుంది. దీంతో రిలాక్స్ అవుతారు. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. ఈ టీని సేవించడం వల్ల పొట్టలో ఏర్పడే అసౌకర్యం తొలగిపోతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి నుంచి ఉపశమనం లభిస్తుంది. రోగ నిరోధక శక్తి



పెరుగుతుంది. పుదీనా ఆకులతో తయారు చేసే టీని కూడా తాగవచ్చు.ఇది కూడా మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. పుదీనా ఆకుల టీని సేవిస్తుంటే తలనొప్పి, వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం తగ్గుతాయి. ముక్కు దిబ్బడ నంచి ఉపశమనం లభిస్తుంది.అల్లం టీ..మన అందరి ఇళ్లలోనూ ఉండే అల్లంతోనూ హెర్బల్ టీ తయారు చేసి తాగవచ్చు. చిన్న అల్లం ముక్కను నీటిలో వేసి మరిగించి అనంతరం వచ్చే నీళ్లను వడకట్టి గోరు వెచ్చగా ఉండగానే తాగేయాలి. ఇందులో కాస్త నిమ్మరసం లేదా తేనె కలిపి తాగవచ్చు. అల్లం టీని సేవిస్తే వికారం, వాంతికి వచ్చినట్లు అనిపించడం తగ్గుతాయి. యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి కనుక కండరాల నొప్పులు, ఆర్థరైటిస్, కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అల్లం టీని సేవిస్తుంటే అజీర్తి తగ్గుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. దగ్గు, జలుబు తగ్గుతాయి. లెమన్ బామ్ అనే మొక్క నుంచి సేకరించిన పదార్థాలతో తయారు చేసే లెమన్ బామ్ టీని తాగడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అయి నిద్ర చక్కగా పడుతుంది. మెదడు యాక్టివ్గా పనిచేస్తుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.మందార పువ్వుల టీ.. మందార పువ్వులతో టీ తయారు చేసి తాగడం వల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దగ్గు, జలుబు, జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. ఈ పువ్వుల టీని సేవిస్తుంటే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా రక్షిస్తుంది. తులసి ఆకులతోనూ టీ తయారు చేసి తాగవచ్చు. దీన్ని కూడా హెర్బల్ టీగానే చెబుతారు. తులసి ఆకుల టీని సేవిస్తుంటే ఒత్తిడి నుంచి బయట పడవచ్చు. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. ఇఅ పలు రకాల హెర్బల్ టీలను సేవించడం వల్ల భిన్న రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## గుంతలపడ్డ రోడ్ల పరిస్థితి గమనించండి ఏపీ రైతు సంఘం యువజన సంఘం ప్రజా వేదికలో వినతి పత్రం



**కర్నూల్ ప్రతినిధి: 09** ఉదయం రైతులు పొలాలకు వెళ్లే దారులు ఇబ్బందిగా ఉన్నాయని తెలియజేస్తే వెంటనే రైతు సంఘం యువజన సంఘం బృందం వాటిని పరిశీలించి రైతుల పొలాలకు వెళ్లే దారులు పెద్దపాడు రోడ్డు, సల్కాపురం రోడ్డు,గోకులపాడు రోడ్డు,గూడూరు గుంతలు పడ్డ రోడ్లను చదును చేసి వాగుల దగ్గర కల్వర్టు లు నిర్మించాలని ఈరోజు జరిగిన ప్రజా పరిష్కార వేదికలో వినతిపత్రం అందజేసి న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘండివైఎఫ్ఐ యువ జన సంఘం డివైఎఫ్ఐ ఉల్చాల గ్రామ కమిటీ

## పెండింగులో ఉన్న తొమ్మిది వారాల ఉపాధి హామీ బిల్లులో చెల్లించాలి: ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం



**అనంతపురం ప్రతినిధి: 09** అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండల వ్యాప్తంగా ఉన్నటువంటి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు 9వరాల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని వెంటనే ప్రభుత్వం స్పందించి.గ్రామీణ ఉపాధి హామీ బిల్లులు తొమ్మిది వారాల బిల్లులువెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ సూరి డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో కు ఏపీఓ కు వినతి పత్రం అందజేయడం జరిగినది ఆంధ్రప్రదేశ్ ఉపాధి కూలీలపై కపటి ప్రేమను నటించి బిల్లుల విషయంలో కాలయాపన చేస్తే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పుట్లూరు మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ఉపాధి కూలీలను కలుపుకొని పెద్ద ఎత్తున పొట్లూరు మండల ఎంపీడీవో ఎమ్మార్వో ఆఫీసుల ముందు ల పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు 200 రోజులు పని కల్పించాలని రోజు కూలి 600 ఇవ్వాలని పనిముట్లు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోమండల నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ సూరి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి టి పెద్దయ్య కెవిపిఎస్ నాగభూషణ్ పాల్గొన్న నాయకులు బి భాస్కర్ రెడ్డి వెంకట చౌదరి కుళ్లాయప్ప ఆర్ రాఘవరెడ్డి పెద్దయ్య నారాయణప్ప కమ్మగిరి రామచంద్రారెడ్డి కూలీలు తదితరులు పాల్గొన్నారు

## నందలూరు వాసికి ప్రతిభా అవార్డు



**రాజంపేట** - :నందలూరు మండలం అరవపల్లె గ్రామానికి చెందిన షేక్ మహమ్మద్ ఇమ్రాన్ మార్చి నెలలో జరిగిన ఇంట ర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఎం పీసీ విభాగంలో 1000 మార్కు లకు గాను 987 మార్కు లు సాధించినందుకు ఉత్తమ ప్రతిభా అవార్డుకు ఎంపికయ్యా రని విద్యార్థి తండ్రి ఉపాధ్యాయుడు షేక్ రౌఫ్ బాష తెలిపారు. ఈ సందర్భంగా షైనింగ్ స్టార్స్ 2025 పేరిట ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి మహతి ఆడిటోరియంలో సోమవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్,రెవెన్యూ మంత్రి మరియు తిరుపతి జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు ఏ.సత్య ప్రసాద్ తిరుపతి,సత్యవేడు,చంద్రగిరి ఏం.ఎల్.ఏ.లు ఏ.శ్రీనివాసులు,కె.ఆదిమూలం, పి.వి. ప్రసాద్, తదితరుల చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక పతకం,ఇరవై వేల రూపా యలు చెక్కు అందుకున్నారు.ఈ సందర్భంగాఅవార్డు గ్రహీత ఇమ్రాన్ మాట్లాడుతూ తాను నందలూరు ప్రతిభా స్కూల్ లో ప్రాథమిక విద్య ఆల్విన్ మౌంట్ కార్మెల్ స్కూల్ లో మాధ్యమిక విద్య, తిరుపతి శ్రీధర్ అకాడమీ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించినట్లు ప్రస్తుతం విఐటి అమరావతి లో బి.టెక్. మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఇమ్రాన్ ప్రతిభాపాట వాలు పట్ల మండల ప్రజలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కలిసిన రాజంపేట జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు



**రాజంపేట** - :రాయచోటి లో వున్న రాష్ట్ర అతిథి గృహంలో సోమవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, యువజన & క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని రాజంపేట జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు మరియు మాజీసర్పంచ్ సమ్మెట శివప్రసాద్ లు మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలు మంత్రి దృష్టికి తీసుకెళ్ళినట్లు వారు తెలిపారు.

## గ్రామాలు నుండి వచ్చే నిరుపేద విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్



**ఆదోని** :గ్రామాల నుండి వచ్చే నిరుపేద విద్యార్థులకు విద్యార్థి బస్సు సౌకర్యం కల్పించాలని సోమ వారం ఆర్టీసీ డిపో మేనేజర్ గారికి వినతిపత్రం ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు,పట్టణ అధ్యక్షుడు శశిధర్ మాట్లాడుతూ జూన్ 12వ తేదీ నుంచి పాఠశాలలు కళాశాలలు ప్రారంభం అవుతున్నాయి కావున ఆదోని డివిజన్ కేంద్రంలో ఉన్నటువంటి కళాశాలకు పాఠశాలకు వివిధ గ్రామాల నుంచి వందల మంది పేద విద్యార్థులు చదువును అభ్యసించడానికి రావడం జరుగుతుంది కావున గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు పాఠశాల కళాశాల సమయానికి విద్యార్థి బస్సు నడపాలని ఎస్ ఎఫ్ ఐ నాయకులు డిమాండ్ చేసారు

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా షైనింగ్ స్టార్ అందుకున్న స్టార్ పారడైజ్ హై స్కూల్ విద్యార్థి



**యాడికి జూన్ 9**:యాడికి : పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన స్టార్ పారడైజ్ హై స్కూల్ విద్యార్థి తేజ సోమవారం అనంతపురం లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత చేతులమీదుగా షైనింగ్ స్టార్ ప్రశంశాపత్రాన్ని, రూ. 20వేల రూపాయల చెక్కును అందుకున్నాడు. స్టార్ పారడైజ్ హై స్కూల్ విద్యార్థికి షైనింగ్ స్టార్ ప్రశంసా పత్రం రావడంపై పాఠశాల మేనేజ్ మెంట్ నాగేంద్ర, ఇలాహి, రంగ హర్షం వ్యక్తం చేశారు. షైనింగ్ స్టార్ అందుకున్న విద్యార్థి తేజ ను పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం పుట్లూరు మండల ఎంపీడీఓ పి అలివేలమ్మ ప్రజలకు పిలుపు

**అనంతపురం ప్రతినిధి: 09** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పిలుపు మేరకు సింగనమల నియోజకవర్గం లోని పుట్లూరు మండలం ఏ కొండాపురం గ్రామంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించిన పుట్లూరు మండల ఎంపీడీఓ పి అలివేలమ్మమరియు పంచాయతీ కార్యదర్శి జయచంద్ర మరియు సచివాలయ సిబ్బంది టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ర్యాలీగా ఏ కొండాపురం గ్రామ వీధుల్లో యోగా గురించి ప్రజలకు తెలియపరుస్తూ ర్యాలీ ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా పుట్లూరు మండల ఎంపీడీవో మాట్లాడుతూ.ప్రతి మనిషి జీవితంలో మంచి ఆరోగ్యపు అల వాట్లు నడవడికలు సంపూర్ణ ఆరోగ్యం యోగ ద్వారా సాధ్యమవు తుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర పేరుతో నెలరోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం



జరుగుతుందన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని,పుట్లూరు మండలం ఏ కొండాపురం గ్రామం లో యోగా ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. యోగ ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం జరుగు తుందని మానసిక ఒత్తిడి తగ్గి మానసిక ఉల్లాసం కలుగుతాయని




అందువల్ల ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనజాక్షమ్మ పంచాయతీ కార్యదర్శి జయచంద్ర సచివాలయం సిబ్బందిసుమన్ యమున ప్రతిమ కృష్ణవేణి ఆదినారాయణ మహతాబ్ మరియు గ్రామ ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీల అమ్మాయిలు బలైపోతున్న పట్టించుకోని కూటమి ప్రభుత్వం ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి ఉప్పల చిన్న ఆవేదన

**అనంతపురం ప్రతినిధి: 09** నా కూతురు కనిపించడం లేదని మంగళవారం అనంతపురం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన కూడా పోలీసులు స్పందించక పోవడం దుర్మార్గ మని ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల చిన్న ఆవేదన వ్యక్తం చేశారు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ తన్మయిని హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ లో పెట్టాలని ఉప్పర చిన్న డిమాండ్ చేశారు నిన్నటి రోజున ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని తన్మయిని అతి దారుణంగా చంపి బళ్లారి బైపాస్ నందుగల ఒక ప్రైవేట్ విద్యా సంస్థల వెనకాల వేయడం జరిగింది.గత పది సంవత్సరాల క్రితం సొంతూరు వదిలి వలస వచ్చి కూలి పని చేసుకుంటూ అనం తపూర్ టౌన్ రామకృష్ణ కాలనీ నందు బాడిగకు ఉంటూ జీవ నం సాగిస్తూ నా కుమార్తెను కష్టపడి చదివిస్తున్నాను నా కుమార్తె వివేకానంద కళాశాలలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం ఎంపీసీ.చదువుతుందని నా కుమార్తె ఇంటినుంచి కనపడకుండా వెళ్లిపోయిందని గత మంగళవారం తల్లిదండ్రులు బంధువులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయడం జరిగిందని ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోకపోవడంతో ఇంత దారుణంగా తమ కుమార్తెను చంపినారని కన్నీరు మున్నీరు అవుతూ కూటమి ప్రభుత్వంలో ఇంతటి దారుణమైన పరిస్థితి ఏర్పడిందనిఏదేమైనా వెంటనే ఈ ఘటనకు కారకులైనటువంటి వాళ్ళని శిక్షించాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని లేని పక్షం లో పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకరం చుడతామని హెచ్చరిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో పప్పూరు వివేక్ లక్ష్మణ్



దుగ్గుమర్రి రాజు తదితరులు పాల్గొన్నారు

## అనంతపురం జిల్లాలో అనుమతులు లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను సీజ్ చేయాలి పూజారి చెన్నకేశవులు డిమాండ్

**అనంతపురం ప్రతినిధి: 09** అనంతపురం కలెక్టర్ ఆఫీస్ నందు స్పందన కార్యక్రమంలో కంప్లైంట్ చేయడం జరిగింది

అనంతపురం జిల్లా వ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యా దోపిడీ విద్యా మాఫియా అక్షరాలపై లక్షల వ్యాపారాన్ని వ్యతిరేకిస్తూ జిల్లాలో అనుమతులు లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను సీజ్ చేయాలని.ఈ సందర్భంగా ఎమ్మార్పీ జిల్లా అధ్యక్షులు పూజారి చెన్నకేశవులు మాట్లాడుతూ జిల్లాలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు దండుకుంటున్న జిల్లా విద్యాశాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడానికి కూడా భయపడుతు న్నారని మండిపడ్డారు,నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా విద్యాసంస్థలు నడుపుతున్నారని మండిపడ్డారు శ్రీ చైతన్య విద్యాసంస్థలలో విద్యార్థులకు రకరకాల గ్రూపులు టెక్నో



సి బ్యాచ్ ఐకాన్ ఐపీఎల్ ఇలా అనేక రకాల గ్రూపులు ఏర్పాటు చేసుకొని లక్షల రూపాయలు ఫీజులు పేద మధ్యతరగతి విద్యార్థు ల తల్లిదండ్రుల నుంచి దండుకుంటున్నారు పుస్తకాల పేర్లతో వేల రూపాయలు వసూలు చేస్తూ విద్యాసంస్థల పేరుతో ముద్రిం చిన పుస్తకాలు అమ్మకూడదని నిబంధన ఉన్నప్పటికీ తల్లిదండ్రు



లకు మాయమాటలు చెప్పి వేల రూపాయలు దండుకుంటున్నారు ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు శ్రీ చైతన్య విద్యా సంస్థల దోపిడీని అడ్డుకట్టు వేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలకు పిలుపు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కే పి నారాయణస్వామి ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర,ఎమ్మార్పియస్ మన్నల పక్కిరప్ప, నల్లప్ప తదితరులు పాల్గొన్నారు

## రైల్వే సొమ్ము ప్రజలది సోకు బడ కార్పొరేట్లదా

### కరోనా సందర్భంగా రద్దు చేసిన రైళ్లను కొనసాగించాలి

**ఆదోని** :సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు కరోనా సందర్భంగా రద్దుచేసిన ప్యాసింజర్ ఎక్స్ ప్రెస్ రైళ్లను తిరిగి కొనసాగించాలని సొమ్ము ప్రజలది సోకు బడా కార్పొరేట్ దా అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామాంజనేయులు కేంద్ర ప్రభుత్వం ,రైల్వే ఉన్నతాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ అనంతరం సిపిఐ డోన్ పట్టణ కార్యదర్శి మోట రాముడు అధ్యక్షతన ధర్నా నిర్వహించి 30 డిమాండ్లతో డిప్యూటీ స్టేషన్ మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా కె రామాంజనేయులు మాట్లాడు తూ గత 50 సంవత్సరాల నుండి పూర్వ రాజధాని కర్నూల్ నుండి గుంటూరుకు అదేవిధంగా హుబ్లీ నుండి విజయవాడకు ప్యాసింజర్ రైళ్లు నడిచేవని అదేవిధంగా పేద ప్రజలు కార్మికులు కర్షకులు చిరు ఉద్యోగులు విద్యార్థులు వ్యవసాయ కూలీలు వారి బ్రతుకుతెరువు కోసం దూరప్రాంతాలకు వెళ్లాలంటే రైల్వే ప్యాసింజర్ రైళ్లలో ప్రయాణించేవారని గత నాలుగు సంవత్స రాలుగా వాటిని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని ధనవంతులకి అనుకూలమైన వందేభారత్ లాంటి విలాసవంతమైన ట్రైన్లను ప్రవేశపెట్టారు తప్ప పేద ప్రజల ను పట్టించుకోకపోవడం దుర్మార్గమని ఆయన అన్నారు సామాన్య రైతులు వారి పొలాలను రైల్వే లైన్ల కోసం ఇస్తే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం రైల్వే శాఖ బడా కార్పొరేట్లకు ఊడిగం చేసే విధంగా వారికి రైల్వేలను దారా దత్తం చేయడం నరేంద్ర మోడీ నిరంకుశ పాలనకి నిదర్శనమని ఘాటుగా విమర్శించారు సామాన్య ప్రజల డబ్బుతోనే రైల్వే అభివృద్ధి చేసుకుంటూ వారికి కనీసం సౌకర్యాలు కల్పించడంలో ఎందుకు నిర్లక్ష్యమని ప్రశ్నించారు కరోనాకు ముందు అనేక ప్యాసింజర్ రైళ్ల ద్వారా ప్రజలు సౌకర్యవంతంగా తక్కువ ఖర్చుతో సుదూర ప్రాంతాలకు ప్రయాణం చేసేవారని ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని అన్నారు లాభాల బాటలో ఉన్న రైల్వే శాఖను నరేంద్ర మోడీ అధికారం లోకి వచ్చిన తర్వాత విలీనం చేసుకుని 200 రైళ్లను రైల్వే స్టేషన్ల నిర్వహణను బడా కార్పొరేట్లకు ధారా దత్త చేశారని ఆరోపించారు రద్దుచేసిన రైళ్లను అన్నిటిని మళ్లీ ఇప్పటికైనా పునరుద్ధరించాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరాడుతుందని ఆయన హెచ్చరించారు రద్దయిన రైళ్లు కొనసాగించాలని రెండు రోజులపాటు సంతకాల సేకరణ చేపట్టడం జరిగిందని 1500 మంది స్వచ్ఛందంగా సంతకాలు చేశారని అన్నారు కర్నూలు డోన్ నంద్యాల ఆదోని గుంతకల్లు ప్రాంతాల రైళ్ల గురించి 30 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని



సమర్పించారు ఈ కార్యక్రమంలో CPI జిల్లా కార్యవర్గ సభ్యులు పి సుంకయ్య కే రాధాకృష్ణ డోన్ మండల కార్యదర్శి బి నారాయణ డోన్ పట్టణ, మండల సహాయ కార్యదర్శులు ఎన్ కె రామమోహన్ ఎం పుల్లయ్య ఎస్ హుస్సేన్ పీరా చేతి వృత్తిదారుల జిల్లా కార్యదర్శి ఎం రామ్మోహన్ ఏపీ మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీదేవి అమృత రెడ్డి మాధవి ఏఐటీయూసీ అధ్యక్షుడు అన్వర్ CPI పార్టీ శాఖ కార్యదర్శులు బాలమద్దయ్య చంద్రశేఖర్ కొండయ్య పాపారాయుడు రంగస్వామి ఏఐవైఎఫ్ నాయకుడు రాఘవేంద్ర ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు


## ఇంజనీరింగ్ కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలకు పెంచాలని సిఐటియు



**ఆదోని** : రోజు ఆదోని మున్సిపల్ కమిషనర్ గారికి.సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులతో కలిసి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గోపాల్ తిప్పన్న, సహకార దర్శి లక్ష్మన్న మీరు మాట్లాడుతూ.కనీస వేతనం నెలకి 26 వేల రూపాయలు ఇంజనీరింగ్ కార్మి కులకు పెంచాలని, సంక్షేమ పథకాల అమలు చేయాలని,ఆప్కాస కొనసాగించాలని. రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, ఎస్ఐపిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని,మరణించిన వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఎన్ ఎం.ఆర్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు మహమ్మద్, పీరా,దేవేంద్ర,కైలాస,శివ, తదితరులు పాల్గొన్నార

## అట్టహాసం గా ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవము

**రైతుల అభ్యున్నతే మా లక్ష్యం మాన్వి దేవేంద్రప్ప గారు**



**ఎమ్మిగనూరు** : ఎమ్మిగనూరు పట్టణం లోని మార్కెట్ యార్డ్ లోని మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ మల్లయ్య గారు %ఉ%నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహో త్సవం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మాన్వి దేవేంద్రప్ప గారు, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ భోజమ్మ గారు,కర్నూల్ జిల్లా టీడీపీ అధ్యక్షులు శ్రీ తిక్కరెడ్డి గారు, ఎమ్మిగనూరు శాసనసభ్యులు శ్రీ జయ నాగేశ్వరా రెడ్డి గారు, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అనంతరం చైర్మన్ & నూతన డైరెక్టర్స్ తో ప్రమాణ స్వీకారం చేయించి, మార్కెట్ యాడ్ కమిటీకి అభినందనలు తెలియజేశారు.... ఈ సందర్భంగా దేవేంద్రప్ప గారు మాట్లాడు తూ" రైతుల శ్రమకు తగిన మన్నింపు లభించాలంటే, వారికి నేరుగా మార్కెట్లో అవకాశాలు కల్పించాలి.నాణ్యమైన పంట ఉత్పత్తిని ప్రోత్సహించి,విదేశీ మార్కెట్లతో అనుసంధానం చేయగలి గితే మన రైతుల ఆదాయం రెండు పట్టు పెరుగుతుంది," అని తెలిపారు.ఈ సమావేశం ద్వారా రైతులకు మార్కెట్ పరిజ్ఞానం పెరగడంతో పాటు, ఎగుమతి అవకాశాలపై అవగాహన కలిగింది అని అన్నారు

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అల్లూరి జిల్లాలో రాత్రిపూట బస్సు సర్వీసులు నిలిపివేత




**గంగవరం ప్రతినిధి: 10:**మావోస్తులు భారత్ బంద్ ప్రకటించిన నేపథ్యంలో మూడు రోజులపాటు రాత్రిపూట బస్సు సర్వీసులు నిలిపి వేస్తున్నారు ఏపీఎస్ ఆర్టీసీ వర్గాల తెలిపారు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి. నంబాల కేశవరావు ఎన్కౌంటర్లో మృతి చెందిన నేపథ్యంలో ఈ నెల తొమ్మిది దోవ తారీకు నుంచి పదకొండు వా తారీకు వరకు మావోస్తులు భారత్ బంద్ పిలుపునిచ్చారు ఈ నేపథ్యంలో. మూడు రోజులపాటు రాత్రి బస్సు సర్వీసులు నిలిపివేస్తున్నారు

## అడ్డతీగల మండలంలో ఏడుగురు సైనింగ్ స్టార్లు



**అడ్డతీగల ప్రతినిధి :10.**అల్లూరి జిల్లాఅడ్డతీగల మండలంలో పదో తరగతి ఉత్తమ మార్కులు పొందిన ఏడుగురు విద్యార్థులు సైనింగ్ స్టార్ కు ఎంపిక అయ్యారని ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు. ఎంపికైన వారిలో, వై ప్రవీణ్ కుమార్, వి చేతన్ రాజ్, సిహెచ్ విశాల్, సిహెచ్ కృష్ణవేణి, జె విగ్నేష్, ఎం దుర్గాభవాని, ఎం మహేష్ ఎంపిక అయ్యారు. ఒక్కొక్కరికి రూ, 20 వేల నగదు, గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రం త్వరలో అందజేస్తామని వెల్లడించారు.

## రైతులకు పెట్టుబడి సాయం పథకం అమలు చేయాలి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి: సీపీఐ డిమాండ్



**కర్నూలు ప్రతినిధి:09** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఆస్పరి మండలం ఎమ్మార్వో ఆఫీస్ ముందు రైతులకు పెట్టుబడి సాయం పథకం అమలు చేయాలని కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డు వెంటనే ఇవ్వాలని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి పాల్గొన్నారు

## పగిలిపోయిన స్టోరేజ్ ట్యాంకు వెంటనే మరమ్మతులు చేయించి తాగునీటి సమస్య పరిష్కరించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర డిమాండ్ చేశారు



**కర్నూలు :**కర్నూల్ మండలం ఉల్చాల గ్రామంలో పగిలి పోయిన వాటర్ స్టోరేజ్ ట్యాంకు మరమ్మతు లు చేయించాలని కర్నూలు మండలం ఎంపీడీవో రఘునాథ్ గారికి డివైఎఫ్ఐ నాయకులు అబ్దుల్లా ప్రకాష్ హరి కిషన్ రెడ్డి అంజి చాణిక్య తో కలిసి వినతిపత్రం అందజేశారు. ఆ సందర్భంగా మాట్లాడుతూ కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో దాదాపు 5 వీధులు తాగునీటి సమస్యతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నాయని తెలియజేశారు.ఆ సమస్యకు ప్రధాన కారణం గ్రామంలో ఉన్న వాటర్ స్టోరేజ్ ట్యాంకు పగిలి పోవడం అని తెలియజేశారు. ఆ సమస్యపై అనేకసార్లు గ్రామ సచివాలయం అధికారులకు సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లిన స్పందించడం లేదని అన్నారు వారి నిర్లక్ష్యానికి గ్రామ ప్రజలు నెలకు ఒకసారి మంచినీళ్లు తాగాల్సిన పరిస్థితి ఉందన్నారు తమరైన జోక్యం చేసుకుని స్టోరేజ్ ట్యాంక్ మరమ్మతులు చేయించి ప్రతిరోజు మంచినీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఎంపీడీవో గారు స్పందించి వెంటనే సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

## వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి గుడి దగ్గర 86వ సోమవారం సందర్భంగా అన్నదాన కార్యక్రమం





**అనంతపురం : 09** పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 86వ సోమవారం అన్న ప్రసాద కార్యక్రమం మండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఉన్నటువంటి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 86వ సోమవారం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమం ఈ గుడిని అభివృద్ధి చేయడానికి జరుగుతున్నదని. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్. ఓబులేసు ఎం వి సుబ్బయ్య కేశంరెడ్డి రామచంద్ర రెడ్డి మొద్దుగాల్ల గంగాధర్ మరియు భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి ఈ కార్యక్రమం లో భాగస్వామ్యం కావడం జరిగిందని నిరంతరం పలు సమస్యలపై స్థానిక పుట్లూరు మండల ఎమ్మార్వో ఎంపీడీవో ఆఫీస్ కి వచ్చేవారికి ఈ అన్నదానం కొంతమేర ఉపశమనం కలిగిస్తుందని ప్రతి ఒక్కరూ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కృప కు పాత్రులు కావాలని శ్రీనివాస్‌రెడ్డి తెలియజేశారు

## అల్లూరి జిల్లా: AP , EPACET అగ్రికల్చర్ & ఫార్మసీలో ఉత్తమ ర్యాంకులు



**అడ్డతీగల :10** AP. EPACET అగ్రికల్చర్ & ఫార్మసీ ఫలితాలలో అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఈ ఫలితాల్లో రాజవొమ్మంగి మండలానికి చెందిన,గోదారి ఆకాష్, వీర స్టేట్ లో 1,344 ర్యాంకు, చింతపల్లి మండలానికి చెందిన, నీలగిరి ప్రసన్న,2,635 వ ర్యాంకు, వై రామవరం మండలానికి చెందిన పల్లాల శ్రీ ప్రతిభ 2,887 వ ర్యాంకు సాధించారు ఉత్తమ ప్రతిభ కనపరిచిన వీరిని పలువురు అభినందించారు

# విద్యా వ్యాప్తికి ఓ అద్భుత వరం - బాల్‌పాయింట్ పెన్

### (10 జూన్ "జాతీయ బాల్‌పాయింట్ పెన్ దినోత్సవం" సందర్భంగా)

రాయడానికి అందుబాటులో ఉన్న ఏకైక ఉత్తమ సాధనం "బాల్‌పాయింట్" పెన్ లేదా "బాల్ పెన్" అని మనకు తెలుసు. చిన్నారి నుంచి పండు ముసలి వరకు అందరి హస్త భూషణం బాల్ పెన్. బాల్ పెన్‌ను చూడని, స్పర్శించని వారు ఉంటారా ! విద్యా బోధన, విద్యావంతుల జేబు భూషణం, వ్యాపార గణాంకాల పునాది, సమాచార వితరణశీలి పెన్ను మాత్రమే. నేడు ప్రపంచవ్యాప్తంగా పెన్ను అంటేనే బాల్‌పాయింట్ పెన్ అనేది నిర్వివాదాంశం. గత ఎనిమిది దశాబ్దాలకు పైగా మన ఇంటి నేస్తం అయ్యింది బాల్ పెన్ను. గతంలో ఇంకులో ముంచి రాసుకునే పన్నులు, సిరా నింపి రాసుకునే పన్నులను చూసాం. నేడు ఇంకా పెన్ను అంతరించిపోయింది. బాల్‌పాయింట్ పెన్ను మన నిత్య నేస్తం అయ్యింది.

**జాతీయ బాల్‌పాయించ్ పెన్ దినోత్సవం:**

1888లో జాన్ లావుడ్ అనే శాస్త్రవేత్త ఇంకు పెన్నును కనుగొనడం జరిగింది. ఇంకు పెన్ను వాడుకలో వచ్చిన అసౌకర్యాల వల్ల మరో మెరుగైన పెన్ను అవసరం ఏర్పడింది. 1938లో "లాజ్లో బిరో" అనే హంగేరియన్ జర్నలిస్టు బాల్‌పాయింట్ పెన్నులు తెలిసాయి రూపొందించడం, తర్వాత 10 జూన్ 1943న తన సోదరుడు ఇంజనీర్ "జియార్జీ బిరో"తో కలిసి బాల్పాయింట్ పెన్నును పెటెంట్ చేయడం జరిగింది. ఈ పరమ అద్భుత ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి ఏట 10 జూన్‌న ప్రపంచ దేశాలు "జాతీయ బాల్‌పాయింట్ పెన్ దినోత్సవం (నేషనల్ బాల్‌పాయింట్ పెన్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. జాతీయ బాల్‌పాయింట్ పెన్ దినం వేదికగా పెన్నులు కృతజ్ఞతలు తెలపడం, వివిధ రకాల పెన్నుల ప్రదర్శనలు, పెన్నులను అలంకరించి కృతజ్ఞతలు తెలపడం, పెన్‌తో మన ఆప్తులకు ఉత్తరం రాయడం, పెన్ను ప్రాధాన్యాన్ని గూర్చి వ్యాసం రాయడం, బాల్ పెన్ ఆవిష్కర్తలకు కృతజ్ఞతలు తెలపడం లాంటి కార్యక్రమాలను నిర్వహించవచ్చు.నాటి నుంచి నేటి వరకు విద్యాలయాలు, విద్యావంతులు, వ్యాపారవేత్తలు, కార్యాలయాలు, ఉత్తర ప్రత్యుత్తరాలు, అన్ని వర్గాల ప్రజలు/యువా/పిల్లలకు ఆత్మీయ నేస్తంగా, గౌరవాన్ని పెంచే చవకైన సాధనంగా, జేబుకు అలంకారంగా బాల్‌పాయింట్ పెన్ను అపార అద్వితీయ సేవలను అందిస్తున్నది. బాల్‌పాటింట్ పెన్ సాధనంగా విద్యా బోధనలు, సాంస్కృతిక వికాసం, ఆర్థిక వ్యవస్థలు, సగటు మనిషి జీవనశైలి లో ఓ అవిభాజ్య భాగం అయ్యింది. ఒక్క బాల్‌పాయింట్ పెన్‌తో దాదాపు 50,000 పదాలు రాస్తూ 100 పేజీల వరకు రాయవచ్చు. ప్రతి ఒక్కరు సాలీనా సగటున 4.3 బాల్ పెన్నులను వాడడం జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా సెకనుకు 125 బాల్ పెన్నుల అమ్మకాలు జరుగుతున్నాయి.పలు రకాల బ్రాండ్లు, అద్భుత ఆకృతులు, ఆకర్షణీయ కళా సంపదలతో బాల్ పెన్నులు మనకు అందుబాటులో ఉన్నాయి. తరగతి గది గుండెకాయ బాల్ పెన్ అని తెలుసుకోవాలి.అందరికీ చవకగా అందుబాటులో ఉన్న బాల్‌పాయింట్ పెన్నులు నమ్మకమైన, నాణ్యమైన, మృదు రాతల ధారలు పారిస్తున్నాయి. తేలికగా పేపరుపై పారడం, సులభంగా ఆరిపోవడం, అందమైన రాతలకు వారధిగా కావడం బాల్ పెన్ను ప్రత్యేకతలుగా పేర్కొనాలి.

ఆకర్షణీయమైన రంగులు, వివిధ కాళాకృతులతో నేడు బాల్ పెన్నులు పిల్లలు/యువతలో చదుకోవాలనే,రాయాలనే ఉత్సుకతను ప్రేరేపిస్తున్నాయి. నేడు అందమైన బాల్‌పాయింట్ పెన్నులు వ్యక్తుల స్థాయిని, వ్యక్తిత్వాలను చెప్పకనే చెబుతున్నాయి. మన జేబులో చేరిన పెన్ను మన హృదయ ఉపరితలంపై నాట్యమాడుతూ మనకు సమోన్నత గౌరవాన్ని ఆర్జించి పెడుతున్నాయి. మన జీవితంలో ఒక విడదీయరాని భాగమైన బాల్‌పాయింట్ పెన్నులను పూజాగదిలో ఇష్టదైవం ముందు పెట్టి మనకు విజ్ఞాన వివేకాలను అందించమని వేడుకుందాం. మన బాల్‌పాయింట్ పెన్నుకు శతకోటి వందనాలు అర్పిద్దాం, సన్మార్గంలో నడిచే ధైర్యాన్ని ఇవ్వమని వేడుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# యోగా కాదు ప్రజా సమస్యలు పరిష్కారం చేయండి



**నంద్యాల జిల్లా :** ఒయోగాతోనె ప్రజా సమస్యలు పరిష్కారం కావని వెంటనే ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు సోమవారం అయిన ఓ ప్రకటన విడుదల చేసారు,పేదలకు అవసర మైన వాటి పై ప్రచారం చేయ కుండా ప్రజాసమస్యలు పక్కదారి మళ్ళించడం కోసం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మెప్పు కోసం రాష్ట్ర ప్రభుత్వం , మొత్తం యంత్రాంగాన్ని యోగాంధ్రకు దించడం విడ్డూరంగా ఉందని తెలిపారు ప్రధాని కార్యక్రమం కోసం ఈ నెల 21న లక్షల మందిని వైజాగ్ తరలించడం ప్రజాధనం వృదా తప్పు ,ఇది రాష్ట్ర అభివృద్ధికి సహక రించదన్నారు.శ్రామికులకు కావలసింది యోగా కాదని, కనీసం వేతనం అమలు చేస్తేనే వారి ఆరోగ్యాలు బాగుంటాయని తెలిపారు.అలా కాకుండా 8 గంటల పనివిధానం బదులు 12 గంటలు పని చేయిస్తే ఆరోగ్యం బాగుంటుందా !అని ప్రశ్నించారు.? శ్రామికులు ప్రతిరోజు యోగా చేస్తునే ఉన్నారని,తెలిపారు యోగ ఉపాధి కూలీలు ఆకలి తీరుస్తుందా!యోగ రైతులకు పండించిన పంటకు మద్దతు వస్తుందా! యోగ కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మీంట్ చేస్తుందా! యోగ నిరుద్యోగుల సమస్య పరిష్కారం చేస్తుందా! యోగ విద్యా వైద్యం మౌలిక సదుపాయాలు రోడ్ల నిర్మాణాలు పూర్తి చేస్తుందా!యోగ అదిక ధరలు,తగ్గిస్తుందా! యోగ ధళితులు గిరిజనులు సమస్యలు పరిష్కారం చేస్తుందా! యోగ మహిళలు మైనర్ బాలికపై దాడులు ఆరి కడుతుందా! యోగ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటి కరణను ఆపుతుందా! యోగతో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా, వస్తుందా! ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు సమస్యలు పరిష్కారం చేస్తుందా! ఇలా దేశంలో అనేక సమస్యలు,ఉండగా మోదీ ప్రభుత్వం ప్రజలు ద్రుష్టిని పక్కకు మల్లిస్తుందన తెలిపారు కేంద్రంలో బిజెపి అది కారంలోకి వచ్చినప్పటి నుంచీ యోగా ఒక్కటే సర్వరోగ నివారిణి అన్నట్లుగా నమ్మబలుకు తుందని తెలిపారు యోగా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపు నిచ్చిందో లేదో మనరాష్ట్ర ప్రభుత్వం ఎకంగా యోగాంధ్ర.అంటూ ప్రకటించిందని తెలిపారు ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఈనెల 21న ఏకంగా ప్రధాని నరేంద్ర మోదీన విశాఖపట్నం వస్తాను.రోజు రెండు లక్షల మందితో యోగాసనాలు వేయించాలని లక్ష్యం కూడా పెట్టే సుకున్నారని తెలిపారు యోగాను ఎందుకు ఇంత ప్రతి ష్టాత్మకం గా తీసుకున్నారంటే ప్రధాని మోడీని ప్రసన్నం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం తహతహలాడుతోందని తెలి పారు దీనికి నాలుగు రోజులు పాటు టెక్నికల్ సమస్యలు ఉన్నాయని నమ్మ బలికి 7 వ తేది నుండి 10 వతేది వరకు ఎటువంటి ధ్రువపత్రాలు మంజూరు చేయ బడవని ఆదికారులు ప్రచారం చేస్తున్నారని తెలిపారు ఇంతటి దౌర్భగ్యపు పరిస్థితి రాష్ట్రంలో మనుపుఎన్నడు లేవని ప్రజలు ప్రతి విషయాన్ని గమిస్తున్నారని ఇటువంటి మోసపూరిత కార్యక్రమాలు వలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పతనం తప్పదని వెంకన్న హెచ్చరించారు

అబినందనలతో డి వెంకన్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు

# ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికుల సమస్యలపై సమ్మె నోటీసు ఇచ్చిన సిఐటియు అనుబంధ సంఘాలు



**అనంతపురం 09** అనంతపురం జిల్లా మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు అనుబంధం నగరపాలక కమిషనర్ కి సిఐటియు ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికుల సమస్యల పైన సమ్మె నోటీస్ ని అందజేయడం జరిగినది మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె డిమాండ్స్ ఇంజనీరింగ్ కార్మికులకు జీఓ నెంబర్ 36 ప్రకారం 21000మరియు రూ. 24,500 లు జీతాలు చెల్లించాలి ,షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలి వయో పరిమితి 62 ఏళ్లకు పెంచాలి రిటైర్మెంట్ బెనిఫిట్స్ 75000 అమలు చేస్తూ ఎక్స్ గ్రేషియో 7 లక్షలు దహన సంస్కారాలకు 20000 జీఓలు జారీ చేయాలని రిటైర్మెంట్ అయినచనిపోయిన అనారోగ్యం పాలైన వారి స్థానంలో వారి బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆప్కాస్ రద్దు చేస్తే ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలి సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం గ్రాట్యుటీ అమలు చేయాలి చట్టబద్ధమైన సెలవులు అమలు చేయాలి కిట్లు భద్రతా సౌకర్యాలు సకాలంలో అందించాలి 10వ తేది మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల ప్రదర్శనలు ధర్నాలు జయప్రదం చేయాలని ఇంజనీరింగ్ కార్మికులకు పారిశుద్ధ కార్మికులు కూడా కలిసికట్టుగా ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఇతర అనేక సమస్యల పైన కమిషనర్ కి వినతిపత్రం అందజేయడం జరిగినది నగరపాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ సెక్షన్ న్యాయమైన సమస్యలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి మున్సిపల్ అడ్మిటేషన్ సిడిఎంఏ దృష్టికి తీసుకెళ్లి తగు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగినదిఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు టి గోపాల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏటీఎం నాగరాజు కే.నాగభూషణం ఇంజనీరింగ్ సెక్షన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లికార్జున సంజీవ రాయుడు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు, ఓబులపతి మురళి పట్టణ ట్రెజరర్ పోతలయ్య తదితర ఇంజనీర్ సెక్షన్ కమిటీ సభ్యులు కార్మికులందరూ పాల్గొనడం జరిగినది

# అన్నదాత సుఖీభవ క్రింద తక్షణమే 20 వేలు ఇవ్వాలి రైతు సంఘం డిమాండ్



**తాడిపత్రి నియోజకవర్గ 09**అన్నదాత సుఖీభవ కింద తక్షణమే 20వేల రూపాయలు ఇవ్వాలని 90 శాతం సబ్సిడీ తో 5 ఎకరాలకు సరిపడా విత్తనాలు రైతులకు కౌలురైతులకు అందించాలనిఏపిరైతుసంఘముఅధ్వర్యంలోవడుగూరు ఎమ్మార్వో కార్యాలయముదగ్గరనిరసన చేసిన సంధర్భంగా జిల్లారైతు సంఘము ఉపాధ్యక్షులు వి.వెంకటరాముడుయాదవ్ మాట్లాడుతూ,ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులకు కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ క్రింద ప్రభుత్వము రైతులకు మరియు కౌలు రైతులకు 90% సబ్సిడీతో కల్తీలేని విత్తనాలు ఇవ్వాలి, కౌలు సాగుచేసే రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలి, మరియు రైతులకు, కౌలు రైతులకు బ్యాంకులు పంట రుణాలు సాగుఖర్చులు అధికమవుతున్నందునస్కేలుఅప్ ఫైనాన్స్ ఏకరాకు 50,000 ప్రకారం ఇవ్వాలి బంగారుపంట ఋణాలను వడ్డీమాత్రమేకట్టించుకోనిమాత్రమేబ్యాంకర్లు రెన్యూవల్ చేయాలి, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ అన్నదాత సుఖీభవ పథకం 20 వేల రూపాయలు తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలి,కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకమును వర్తింపచేయాలికేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం సి2ఒ50 ప్రకారం పెంచాలి రైతులందరికీ పంటల భీమా ప్రీమియముప్రభుత్వమేభరించాలనిఅంధ్రప్రధేశ్ రైతు సంఘముతరపున డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమములో సీపీఐ సీనీయర్ నాయకులు వడుగూరునారాయణ రైతు సంఘము నీయోజకవర్గఅధ్యక్షులు ఆదినారాయణ పోలారంగ స్వామి ,సుధాకరగౌధు శ్రీనివాసులురెడ్డి,అల్లాబకాష్ పక్రుద్దీన్, నాగేంద్ర, మల్లికార్జున గోడ్డలిరాయుడు,రవిప్రసాద్ పాల్గోనడమైనది.

## జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు చేసిన అధికారులపై చర్యలు తీసుకోండి: మద్దులచెరువు మల్లి



**అనంతపురం ప్రతినిధి: 09** జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాలను భేఖాతరు చేసిన అనంతపురం ఆర్డీవో బుక్కరాయ సముద్రం తాసిల్దార్ లపై చర్యలు తీసుకోవాలని సోమవారం కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దెలచెరువు మల్లి జిల్లా రెవెన్యూ అధికారి కి ఫిర్యాదు చేయడం జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బుక్కరాయ సముద్రం గ్రామ సర్వే నెం. 51/5 లో ని 3.96 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసి అందులో 3 ఎకరాలు అక్రమ రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయగా ఈ కబ్జా విషయంపై సమగ్ర విచారణ జరిపి అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయవలసిందిగా గత నెల 6 వతేదిన ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.అయితే జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చి నెల దాటిపోయినప్పటికీ కూడా నేటికీ ఎటు వంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల సంబంధిత అధికారులపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అన్నారు. ఇదే ఆర్డివో గతం లో ఓ ప్రైవేటు భూమి విషయంలో కొందరు వ్యక్తులు గుడిసెలు వేశారని ఫిర్యాదు రావడం తో వందలాది మంది పోలీసులు స్పెషల్ పార్టీ వారిని తీసుకెళ్లి గుడిసెలను ఖాళీ చేసి సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి రిమాండ్ కు కూడా పంపడం జరిగింది. అయితే కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు కబ్జాకు గురై అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్నప్పటికీ జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నా కూడ ఆర్డీవో మౌనం వెనుక ఆంతర్యమేమిటో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని పేదలకు ఇళ్ల పట్టాలు కేటాయించకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఇల్లు లేని నిరుపేదలను కలుపుకుని ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తున్నామన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**హనుమకొండ జిల్లా : ఆత్మకూర్. జూన్. 09.** హనుమకొండ సంగెం మండలం మొండ్రాయి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట 2025 కార్యక్రమం లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారుఈ ప్రభుత్వ పాఠశాలలో ఎంతో ఉన్నతమైన విద్యార్హతలు, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు.ఇంటింటికి వెళ్లి బడి ఈడు పిల్లల సర్వే నిర్వహించడంతోపాటు,ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలపై తల్లిదండ్రులకు వివరించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్,మధ్యాహ్న భోజనం,రాగి జావా,యూనిఫార్మ్ అందించటం జరుగు తుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారనే మంచి నాణ్యమైన విద్యా అందు తుందన్నారు.ప్రతీ ఒక్కరు తమ పిల్లలను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో సంగం మండలం కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సాలూరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు విజేతలకు బహుమతుల ప్రధానం



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జూన్ 9,** శ్రీ శ్రీ శ్రీ శ్యామలాంబ పండగ సందర్భంగా సాలూరు టౌన్ లో సాలూరు ప్రీమి యర్ లీగ్.. (ఎస్.పి.ఎల్) క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఉత్తరాంధ్ర,ఒడిశా నుండి 26 బృందాలు పాల్గొన్నాయి.గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 1 లక్ష రూపాయలు పెందుర్తి... 2 వ బహుమతి అలమండ 50 వేలు రూపాయలు.. మంత్రి గుమ్మిడి సంధ్య రాణి చేతులు మీదుగా అందించడం జరిగింది.ఈ టోర్నమెంట్ నిర్వాహకులు జి.ఉదయ్, డి. భాను,టీ. యోగి, జే.ఆదిత్య... పేర్కొన్నారు.

## కంగ్టి లో బడి బాట కార్యక్రమం

**ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి.**

**ఎంఈఓ రహీమొద్దీన్, ఎంపీడీవో సత్తయ్య,**



**సంగారెడ్డి,కంగ్టి జున్ 09** :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలోని హనుమాన్ మందిర్ అంగన్వాడి కేంద్రం వీధుల్లో తమ పిల్లలకు మా ప్రభుత్వ పాఠశాలల్లో నేర్పించాలని సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాను నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు అందించడానికై అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటుచేసి నిరుపేద విద్యార్థులకు పౌష్టిక ఆహారంతో పాటు, నాణ్యతతో కూడిన విద్యాబోధనతో రెండు జతల బట్టలు, పాఠ్యపుస్తకాలు కాపీలను,అందిస్తుందని అన్నారు.ప్రైవేటు పాఠశాలలకు దిటుగా విద్యా బోధనను అందించబడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో సుభాష్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు యశ్వంత్,కిఫాయత్ అలీ,శివా రెడ్డి,కీర్తి కుమార్,రాజ్ కుమార్, రాహుల్,గ్రామ యువజన నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సంఘరామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భగవాన్ బిర్సా ముండా జీ వర్ధంతి వేడుకలు



**బెజ్జూర్ :జూన్ 09**
.కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజ కవర్గం బెజ్జూర్ మండల కేంద్ర పరిధిలోని సోమిని గ్రామములో ఘనంగా శ్రీ భగవన్ బిర్స్ ముండా వర్ధంతి ఆదివాసీ నాయకులు నివాళలు అర్పించిఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదివాసుల ఆస్తిత్వం, జీవన స్థితి గతుల కోసం పోరాటం చేసిన గోండు బేబ్బులి, స్వాతంత్ర సమరయోధుడు అని,అయన ధైర్య స్ఫూర్తిని, అజెయ శంకల్పన్ని స్మరించుకుంటూ, న్యాయ, సమానత్వవం కోసం పోరాడడానికి అయన వార సత్వం నే స్ఫూర్తినిచ్చును. అని కోని యాడారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు, యువకులు, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

## జుక్కల్ ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న :-తాజా మాజీ మెనూర్ సర్పంచ్ విట్టల్ గురుజి

**:-సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్**



**మద్నూర్: జూన్ 09,** :కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు ను సోమవారం సాయంత్రం హైదరాబాదులో మెనూర్ గ్రామం తాజా మాజి సర్పంచ్ విట్టల్ గురూజీ,మద్నూర్ సింగిల్విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్ కలిశారు. ఎమ్మెల్యే ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఇటీవలే జుక్కల్ ఎమ్మెల్యే ఏఐజి ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ కావడంతో సోమవారం పలువురు నాయకులు హైదరాబాదుకు వెళ్ళి కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ జుబ్రి సురేష్, తైదల్ వార్ చిన్న, జనుముల వార్ మారుతి, మారేపల్లి గంగారం,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి

**- సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ జిల్లా సమావేశం**

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్**



**ఆదిలాబాద్ : జూన్ 9,** :ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వర్ని సంతోష్ ఆధ్వర్యంలో జిల్లా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమలాకర్, సంతోష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని సూచించారు. సమాచార హక్కు చట్టం సామాన్య ప్రజలకు రాజ్యాంగబద్ధంగా వచ్చిన వజ్రాయుధమని అన్నారు. సమాచారం పొందడం ప్రజల హక్కుని అన్నారు. సహ చట్టం ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత జవాబుదారితనం ఉద్దేశంతో రావడం జరిగిందన్నారు. సహ చట్టాన్ని స్వలాభ ప్రయోజనాల కొరకు, చట్ట విరుద్ధంగా ఉపయోగించుకోరాదని అన్నారు. అలాంటి వారికి చట్టపరమైన చర్యలు అధికారుల చేత తప్పవని అన్నారు. సహ చట్టం ఉద్దేశం కొరకు, సొసైటీ నియమ నిబంధనల ప్రకారం ఆర్టిఐ కార్యకర్తలు నడుచుకోవాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయల్లో సమాచార బోర్డులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్ర సమాచార కమిషన్ ను ఏర్పాటు అయిన తర్వాత చట్టం బలోపేతానికి చర్యలు చేపడుతుందని అందులో భాగంగా రాష్ట్ర సమాచార కమిషన్ మొదటి విడతలో పెండింగ్ లో ఉన్న 121 అప్పీల్ లను విచారణ నిర్వహించనున్నదని, చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. జిల్లా స్థాయిలో సమాచార హక్కు చట్టం అమలు కమిటీలు వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పిఐఓ, మొదటి అప్పిలేట్ అధికారులు దరఖాస్తుదారులకు సరైన సమాచారం అందించడంలో విఫలం అవుతున్నారన్నారు.దీనితో సహ చట్టం అమలు కుంటు పడుతుందని అన్నారు. ప్రభుత్వ అధికారుల సమన్వయంతో సహ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సొసైటీ సభ్యులకు సూచించారు. అనంతరం నూతనంగా నియామకమైన జిల్లా ఆర్గనైజర్ చెన్నాల రాజన్న, ఆదిలాబాద్ రూరల్ మండల అధ్యక్షులు బండోల్ల భూమన్న కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి తాళ్ల రవీందర్,సి హెచ్ రాజన్న,జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, అబ్రద్, తాబ్రేజ్ ఖాన్, ధీరజ్ కుమార్, భూమాన్న పాల్గొన్నారు.

# గౌరవ డాక్టరేట్ పొందిన కమలాకర్ ను సన్మానించిన సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సభ్యులు



**ఆదిలాబాద్ : జూన్ 9,** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోనీ సమాచార హక్కు రక్షణ చట్టం 2005 జిల్లా కార్యాలయంలో ఇటీవలే గౌరవ డాక్టరేట్ పొందిన సమాచార హక్కు రక్షణ చట్టం 2005 రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్ ను జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించి, పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ జిల్లా అధ్యక్షులు వర్ని సంతోష్ మాట్లాడుతూ సామాజిక రంగంలో గౌరవ డాక్టరేట్ పొందడం అభినందనీయమన్నారు. సమాజానికి సేవ చేయడం ద్వారా గుర్తింపు దానంతట అదే వస్తుంది అనడానికి కమలాకర్ నిదర్శనం అని అన్నారు. నిరంతరం గ్రామస్థాయి వరకు కమలాకర్ సమాచార హక్కు చట్టంపై, మానవ హక్కులపై, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై, చట్టాలపై మరియు సైబర్ మోసాలపై నిరంతరం ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. నేటి యువకులకు విద్యార్థులకు సేవా కార్యక్రమాలు ఆదర్శమని అన్నారు. సమాజం కొరకు కష్టపడే వ్యక్తికి సరియైన గుర్తింపు డాక్టరేట్ తో రావడం జిల్లా కమిటీ సభ్యులందరికీ సంతోషకరమని అన్నారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా ఆర్గనైజర్ రాజన్న, జిల్లా ప్రచార కార్యదర్శి తాళ్ల రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, అబ్రద్, ఆదిలాబాద్ రూరల్ మండలం అధ్యక్షులు భూమన్న, ధీరజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# షైనింగ్ స్టార్స్ ప్రతిభా పురస్కారాలు.....



**జియ్యమ్మ వలస మండలం :జూన్ 9** పార్వతీపురం మన్యం జిల్లా లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాయల్ కన్వెన్షన్ లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా షైనింగ్ స్టార్స్ అవార్డులను ప్రధానం చేశారు. మండలానికి ఆరుగు చొప్పున ప్రతిభావంతులను ఎంపిక చేయగా జిఎం వలస మండలానికి చినమెరింగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పెళ్లూరు వర్ష, బార్లింకి పౌర్ణమి, మజ్జి రబిన్ల కు షైనింగ్ అవార్డు లభించాయి. ఈ అవార్డులో భాగంగా 20000 రూపాయలు చెక్కు, మెడల్, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ అవార్డులు పొందినందుకుగాను ప్రధాన ఉపాధ్యాయులు ఆర్ వి ఎస్ మూర్తి, పూర్వ ప్రధాన ఉపాధ్యాయులు కె ముత్యాలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయంత్ర సిబ్బంది సభ్యులు, వారి తల్లి తండ్రులు అభినందనలు తెలియజేశారు. ఈ అవార్డు అందజేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మంత్రి నారా లోకేష్ సమక్షంలో బాలయ్య బాబు ముందస్తు జన్మదిన వేడుకలు...




**పార్వతిపురం మన్యం జిల్లా జూన్ 9** రేపు పద్మభూషణ్, నరసింహం నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు ను పురస్కరిం చు కొని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమ క్షంలో ముందస్తు జన్మదిన వేడుకలు నిర్వహించారు. చిన్న బొండపల్లి నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలతో సమన్వాయ సమావేశ అనంతరం పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర నేతృత్వంలో ఈ వేడుక లు జరిగాయి.మంత్రి నారా లోకేష్ కేక్ కట్ చేసి ఎమ్మెల్యే విజయ్ చంద్రకి తినిపించారు.నందమూరి బాలకృష్ణకి అడ్వాన్స్ బర్తడే విషెస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నేతలు, కార్యకర్తలు, బాలకృష్ణ అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిద్రపోయే ముందు ఈ ఫుడ్స్ తింటున్నారా.? నిద్ర భంగానికి కారణం..

తగినంత ఆహారం తీసుకోవడమే కాకుండా.. కంటి నిండా నిద్ర పడితే.. మనిషి ఆరోగ్యంగా ఉంటాడని పెద్దలు అంటుంటారు. ప్రస్తుత కాలంలో చాలామంది ఇబ్బంది పెడుతున్న సమస్యల్లో నిద్ర ఒకటి. ఓ వ్యక్తి నిర్దిష్ట సమయం కంటే తక్కువ గంటల నిద్రపోతే.. లేనిపోని అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి.దీని ఈ ఆహార అలవాట్లు కారణం కావచ్చు. అందుకే నిద్రపోయే ముందు పలు ఆహారాలను దూరంగా పెడితే.. కంటి నిండా నిద్ర పడుతుందని వైద్యులు సూచిస్తున్నారు.మరి ఆ ఫుడ్స్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.నాన్-వెజ్: మాంసాహారంలో కొవ్వు, ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. జీర్ణం అయ్యేందుకు కూడా చాలా సమయం పడుతుంది. అందుకే రాత్రిపూట మాంసాహరానికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.స్పైసీ ఫుడ్: స్పైసీ ఫుడ్ ఏ సమయంలో తిన్నా కూడా కడుపు సంబంధిత సమస్యలకు కారణమవుతుంది. అయితే డిన్నర్‌లో స్పైసీ ఫుడ్‌ను తీసుకుంటే మాత్రం అది జీర్ణం కావడం అంత తేలిక కాదు. ఎసిడిటీ సమస్య తలెత్తవచ్చు.కాఫీ:రాత్రి భోజనం చేసిన అనంతరం కాఫీ తాగడం చాలామందికి అలవాటు. అయితే కాఫీలో కెఫిన్ శాతం అధిక మోతాదులో ఉంటుంది గనుక అది నిద్రలేమికి కారణమవుతుందని నిపుణులు అంటున్నారు.ఉదయం లేదా మధ్యాహ్న సమయాల్లో కాఫీ తాగడం మంచిదని సూచిస్తున్నారుటీ:రాత్రిపూట భోజనం చేశాక కొంతమంది టీ తగుతుంటారు .కాఫీలో మాదిరిగానే టీ ఆకులలోనూ కెఫిన్ ఉంటుంది. నిద్రపోయే ముందు టీని సేవించడం వల్ల..అది నిద్రపై ప్రభావం చూపిస్తుంది.జంక్ ఫుడ్: జంక్ ఫుడ్‌లో అధిక మొత్తంలో సంతృప్త కొవ్వు ఎక్కువ. అంత త్వరగా జీర్ణం కాదు. రాత్రిపూట జంక్ ఫుడ్ తినడం వల్ల నిద్ర సరిగ్గా పట్టదు. ఇది మాత్రమే దీని కారణంగా మరెన్నో అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

## ద్రాక్ష పండ్లు మాత్రమే కాదు.. ఆకులు తింటే ఏమవుతుందో తెలుసా..? అద్భుతమైన ప్రయోజనాలు

ద్రాక్ష ఆకులలో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ద్రాక్ష ఆకులు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఆర్థరైటిస్,ప్రేగు వ్యాధి సమస్యలతో పాటు సాధారణ శరీర నొప్పి లక్షణాలను తగ్గిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.ద్రాక్ష పండ్లను మాత్రమే కాదు వాటి ఆకులను తింటే కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. ఇదే విషయాన్ని పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి. ద్రాక్ష ఆకులు ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ ఆమ్లాలు, విటమిన్ సి తో నిండి ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరిస్తాయి. ద్రాక్ష ఆకులు విటమిన్ K కి అద్భుతమైన మూలం అని చెప్పొచ్చు. ఇది ఎముక ఖనిజ సాంద్రతను పెంచడానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఇది ఎముక నష్టం లేదా పగుళ్లను నివారించడంలో కూడా సహాయపడుతుంది.ద్రాక్ష ఆకుల్లో కూడా విటమిన్ ఎ, బీటీ కెరోటిన్ ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యానికి చాలా అవసరం. రెటీనా పనితీరుకు మద్దతు ఇస్తాయి. ద్రాక్ష ఆకులలో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ద్రాక్ష ఆకు లు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను



కలిగి ఉంటాయి. ఆర్థరైటిస్, ప్రేగు వ్యాధి సమస్యలతో పాటు సాధారణ శరీర నొప్పి లక్షణాలను తగ్గిస్తా యని వైద్య నిపుణులు చెబుతున్నారు.ద్రాక్ష ఆకులు పొటాషియం, మెగ్నీషియంను అందిస్తాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో మరి యు కొలెస్ట్రాల్‌ను తగ్గించ డంలో సహాయపడతాయి. గుండె ఆరోగ్యంతో పాటు స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9teluguadaily

# స్కూళ్లు తెరిచే వేళ...నిర్లక్ష్యం వీడాలి!

మరో రెండు రోజుల్లో పాఠశాలలు తెరవబోతున్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే అన్నట్లుగా పరిస్థితి ఉంది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు మాత్రం ఎప్పటి లాగేనే ఇప్పటికే ఫిజులు వసేలు చేసేసుకున్నాయి.లక్షల్లో ఫీజలలో విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి. తల్లిదండ్రులు ఆందోలనలు గాలిలో కలిసి పోయాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పాలకుల ప్రైవేట్ ఫీజుల దోపిడీని కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయి. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా.. ఆచరణలో మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా విద్యారంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తుతున్నా పట్టించుకోవడం లేదు. ఫీజుల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. కార్పోరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ అంతాఇంతా కాదు. బిఆర్ఎస్ హయాంలో తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక ప్రకటించినా ఎందుకనో అది పట్టాలకెక్కలేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రభుత్వాలు మారి రేవంత్ రెడ్డి, చంద్రబాబులు అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఎక్కడి గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో టెన్త్ మూల్యాంకనంలో అనేక అవకతవకలు బయటపడ్డాయి. దీనిని బయటకు పెద్దగా పొక్కకుండా మేనేజ్ చేశారు. ఇలా విద్ఆయరంగంలో అవతకవలు మొదలు, ఫీజుల మోత, సౌకర్యాల విషయంలో ప్రభుత్వాలు పెద్దగా దృష్టి సారించడం లేదు. ఇకపోతే పరీక్షల్లో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. కార్పోరేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై హైదరాబాద్‌లో ఏటా తల్లిదండ్రులు ఆందోళన చేసిన ఫలితం కానరాలేదు. ఏటా ఇది జరుగుతూనే ఉంది. అయినా ఫీజుల దోపిడీ పెరగుతోందే తప్ప ఆగడం లేదు. లెక్కాపత్రం లేకుండా వసూలు చేస్తున్న మొత్తాలతో మధ్యతరగతి ప్రజలు కుదేలవు



తున్నారు. నిజానికి తెలంగాణలో కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తానని ఆనటి సిఎం కెసిఆర్ పలుమార్లు ప్రకటించారు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యా విధానంలో చదవాలన్న ఆకాంక్షను ప్రకటించారు. కులరహిత హాస్టళ్లు ఉండకూడదని కూడా చెప్పారు. ఇలా కబుర్లు చెప్పి,ప్రజలను నమమించి బురిడీ కొట్టించారు. నిజానికి కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. స్కూళ్లను ఇంటిగ్రేడ్ చేస్తామని, కులరహిత హాస్టళ్లు తొలగిస్తామని చెప్పినా..కార్యరూపం దాల్చడం లేదు. కొత్తగా గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్లు ప్రారంభించడం, కులాలా వారీగా అనేక హాస్టళ్లను కొత్తగా చేప్టటడం వల్ల విద్యారంతంలో సంస్కరణలు అటకెక్కించారనే భావించాలి. ఎపిలో సర్కార్ స్కూళ్లను బాగుచేస్‌ఆమని, విద్యాదీవెనతతో కిట్లు ఇస్తున్నామని చెప్పారు. ఇకపోతే హైదరాబాద్, తదితర పట్టణాల్లో కార్పోరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు. అటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్సహించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. క్రీడలకు సరైన ప్రోత్సహకాలులేక ఎంతోమంది భావిక్రీడాకారులు మట్టిలో మాణిక్యాల వలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అందుకే అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి. విద్యారంగానికి ప్రభుత్వం కూడా అధిక బడ్జెట్ కేటాయింపులు చేసి వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి. పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు కల్పించాలి. దాని వల్లనే కార్పోరేట్ విద్యాసంస్థల పెత్తనాన్ని అడ్డుకోవచ్చు. అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను, కరికులమ్‌ను మార్చాలి. పాఠశాల స్థాయి నుంచి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం ద్వారా భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి. అలాగే తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే గలిగేలా చేయాలి. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోత్సహించేలా పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కారణాల కారణంగా క్రీడారంగం వెనకబడింది. విద్యాసంస్థలు సైతం వీటిని ప్రోత్సహిం చడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థలు, ఎయిడెడ్ సంస్థల్లో క్రీడాంశాలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు రిజర్వేషన్ సౌకర్యం వర్తించే విధంగా చూడాలి. ఈ క్రమంలో పాఠశాలలను బలోపేతం చేసి, ప్రైవేట్ ఫీజుల దోపిడీని అరికట్టేలా కఠినచర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రైవేట్ పెత్తనం పోగలదు. విద్యారంగం పురోగతికి ఇదే తక్షణ అవసరమని ప్రభుత్వాలు గుర్తించాలి.

# చుట్టుముడుతున్న యుద్ధాగ్ని జ్వాలలు

రష్యాతో భారత్ తన సంబంధాలు తెంచుకోవాలని చెప్పడం ద్వారా అమెరికా దాదాపుగా భారత్‌ను హెచ్చరించినట్లుగానే భావించాలి. అమెరికా వాణిజ్య కార్యదర్శి లుత్నిక్ మాటలు డొనాల్డ్ ట్రంప్ మాటలుగానే భావించాలి. రష్యా వద్ద ఆయుధాలు కొనుగోలు చేయడం వాషింగ్టన్‌ను వ్యతిరేకించడమేనన్న అమెరికా వ్యాఖ్యలు అనుచితం. అమెరికా తన ఆర్థిక దివాళాకోరుతనాన్ని ట్రేడ్ డీల్స్ ద్వారా తేటతెల్లం చేస్తున్నది. భారత్‌పై ప్రతీకార సుంకాలను విధిస్తూ ఇబ్బందిపెట్టాలని చూసిన ట్రంప్‌కు భారత్ కూడా ప్రతీకార సుంకాలతోనే గుణపాఠం నేర్పడానికి సంసిద్ధమైనది. చిరకాల మిత్రులైన భారత్- రష్యాలను విడదీయాలనే దుర్మార్గమైన ఆలోచనకు అమెరికా స్వస్తి చెప్పాలి. ఉగ్రమూకలకు స్వర్గధామమైన పాకిస్తాన్ పట్ల అమెరికా ఉదార స్వభావాన్ని ప్రదర్శించడం సిగ్గుచేటు. ఇటీవల పుతిన్- అజిత్ దోవల్ మధ్య జరిగిన సంభాషణలు అమెరికాకే కాకుండా చైనా, పాక్, బ్రిటన్‌లకు వెన్నులో వణుకు పుట్టించాయి.ఒక వైపు అమెరికా, బ్రిటన్ మరికొన్ని యూరప్ దేశాలు రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్‌కు భారీగా ఆయుధాలను సరఫరా చేస్తున్నాయి. ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ, భారత్‌లో మారణహోమం సృష్టిస్తున్న పాక్‌ను మందలించకుండా భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న పాక్‌ను ఎదిరించేందుకు రష్యాతో ఆయుధ ఒప్పందం కుదుర్చుకుంటున్న భారత్‌పై ఈర్ష్యాద్వేషాలను ప్రదర్శిస్తున్న అమెరికా వైఖరి అసమంజసం. పాక్ ఆక్రమిత కశ్మీర్ ఎంతో అందమైన ప్రాంతం. ఉగ్రవాదులతో, జిహాదీ శిక్షణలో ఎలాంటి అభివృద్ధి సాధించకుండా పిఒకె నిస్తేజంగా మారిపోయింది. పిఒకె ప్రజలకు తినడానికి తిండిలేదు. విద్య, ఉపాధి అవకాశాలు లేవు. భారత్‌లోని జమ్మూ కశ్మీర్ ఇందుకు విరుద్ధం.కశ్మీర్ ప్రజలు టూరిజంతో ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. ఉగ్రవాదం వలన జీవితాలు ఎంత దుర్భరంగా మారతాయో అక్కడ ప్రజలకు అర్థమైనది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కొంత కాలం అలజడులు చెలరేగినా అక్కడ జరుగుతున్న ఆర్థిక కార్యకలాపాలు కశ్మీర్ ప్రజల్లో మార్పును తెచ్చిన మాట కాదనలేని సత్యం. ఎవరో కొద్ది మంది చేసే పనుల వలన కశ్మీర్‌లో ఏదో జరిగిపోతుందనుకోవడం విడ్డూరం. జమ్మూకశ్మీర్‌లో జరుగుతున్న అభివృద్ధిని గమనించిన తరువాత పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రజలు కూడా భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారు. జై శంకర్, యోగి ఆదిత్యనాథ్, రాజ్ నాథ్ సింగ్ వంటి వారు పిఒకె స్వాధీనం గురించి ఇదివరకే తమ అభిప్రాయాలను కుండబద్దలు గొట్టినట్లు చెప్పారు. పిఒకెను భారత్ స్వాధీనం చేసుకుంటుందా? ఇందుకు చైనా, అమెరికాలు అభ్యంతరం చెప్పి, పాక్‌కు ఆయుధాలు సరఫరా చేసి భారత్‌పై యుద్ధానికి ప్రేరేపిస్తాయా? అనే విషయం తేలాలి. రష్యా- ఉక్రెయిన్ల మధ్య గత మూడున్నర సంవత్సరాలుగా కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపడం అమెరికాకు చేతకాలేదు. పైగా ట్రంప్‌ను జెలెన్‌స్కీ ప్రత్యక్షంగానే విమర్శించిన విషయం మరవలేం. తన మద్దతు లేకపోతే ఉక్రెయిన్ యుద్ధం చేయలేదని డాంబికాలు పలికిన అమెరికాను సవాల్ చేస్తూ, మునుపెన్నడూ లేని విధంగా రష్యాపై ఉక్రెయిన్ స్పైడర్ వెబ్ ఆపరేషన్‌ను చేపట్టి రష్యాను భయపడేలా చేసింది.రష్యాలోని కీలకమైన క్రిమియా బ్రిడ్జిని ఉక్రెయిన్ కూల్చింది. 41 యుద్ధ విమానాలు, ఒక బ్రిడ్జిని ధ్వంసం చేసి పటిష్టమైన రక్షణ వ్యవస్థ కలిగిన రష్యాకు సవాల్ విసిరిన ఉక్రెయిన్‌కు నాటో దేశాలు సహకారం అందించడం వలన జరిగే మహావిలయాన్ని ఊహించగలమా?రష్యా కూడా ఉక్రెయిన్‌కు చెందిన వందలాది మంది సైనికులను హతమార్చినట్టు ప్రకటించుకుంది. ఉక్రెయిన్ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని రష్యా చేసిన హెచ్చరిక ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో చెప్పలేం.రష్యాకు యుద్ధంలో సహాయం చేయడానికి ఉత్తర కొరియా సంసిద్ధత వ్యక్తం చేసింది. వేలాది సైన్యం, ఆయుధాలతో కిమ్ రష్యాకు అండగా ఉండబోతున్నారు. ఉక్రెయిన్ రష్యాపై ఆకస్మికంగా దాడి చేసి ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేయడం అవాంఛనీయ పరిణామంగా భావించాలి. అహం దెబ్బతిన్న రష్యా ఉక్రెయిన్‌పై భారీ స్థాయిలో విరుచుకుపడడానికి సిదంగా ఉంది. రష్యా రిటాలియేషన్ ఏ స్థాయిలో ఉంటుందో ఊహించలేం. ఈ పరిణామాల వలన అమెరికా, నాటో దేశాలు ఉక్రెయిన్ పక్షాన నిలబడి భారీ యుద్ధానికి తెరతీసే అవకాశముంది. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దశకు చేరుకుందని అందరూ భావిస్తున్న తరుణంలో అనుకోని విధమైన మలుపులు తిరుగుతూ ప్రపంచాన్ని భయానకమైన వాతావరణంలోకి నెట్టింది. ఉక్రెయిన్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని రష్యా అధ్యక్షుడు పుతిన్ ట్రంప్‌కు స్పష్టం చేసారు. ఎక్స్ ద్వారా ట్రంప్ ఈ విషయాన్ని తేల్చిచెప్పారు. భారత్ -రష్యా సంబంధాలను అమెరికా జీర్ణించుకోలేకపోతున్నది.భారత దేశానికి అంతర్జాతీయంగా అన్నివిధాలుగా సహకరిస్తున్న ఏకైక విశ్వసనీయమైన దేశం రష్యా. అలాంటి రష్యాకు మన దేశం ఎంతో రుణపడి ఉంది. 1971లో జరిగిన ఇండో- పాక్ యుద్ధంలో అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు పాకిస్తాన్‌కు మద్దతు తెలిపినా, అప్పటి సోవియట్ యూనియన్ భారత్‌కు అన్ని విధాలా సాయంచేసి నిజమైన స్నేహానికి నిర్వచనం చెప్పింది. అప్పటి సోవియట్ యూనియన్ నుంచి నేటి రష్యా వరకు భారత్‌కు వెన్నంటి ఉన్న మిత్ర దేశంతో భారత్‌ను వేరుచేయాలని అమెరికా విఫల ప్రయత్నాలు చేస్తున్నది. ఆసియా, ఐరోపా ఖండాల్లో విస్తరించి ఉన్న రష్యా ఒకప్పటి సోవియట్ యూనియన్‌లో ఒక భాగం. కొన్ని దేశాల కుట్రల వలన, మిఖాయిల్ గోర్బచేవ్ విధానాల వలన ఎంతో ఖ్యాతి గాంచిన సోవియట్ యూనియన్ విడిపోయింది.15 కామన్ వెల్త్ ఇండిపెండెంట్ స్టేట్స్‌లో రష్యా ఒక కీలకమైన దేశం.సోవియట్ యూనియన్ నుంచి విడిపోయిన రష్యా ఈనాటికీ మిగిలిన ప్రాంతాల కంటే అత్యధిక ఆయుధ, సైనిక బలగం గల దేశం. అప్పటి సోవియట్ యూనియన్ మాదిరిగా రష్యా కూడా ఒక అగ్రరాజ్యం. ప్రపంచంలోనే అత్యధిక విస్తీర్ణంగల దేశంగా మైదానాలతో, వ్యవసాయ భూములతో, సహజ వనరులతో తులతూగుతున్న రష్యా అంటే ఈనాటికీ కొన్ని దేశాలకు గిట్టదు. అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు రష్యాకు బద్ధశత్రువులు. ఇటీవల కాలంలో రష్యాపట్ల స్నేహ వైఖరిని



ప్రదర్శించినట్లు నటించిన ట్రంప్ తన దుర్బుద్ధిని చాటుకున్నారు. రష్యా కు భారత్ మరింత సన్నిహితంగా మెలగడం అమెరికాకు నచ్చడంలేదు. అమెరికాలో స్థిరపడ్డ భారతీయులు ట్రంప్ అధికారంలోకి రావడానికి కృషి చేసారు. ఎన్నికల తర్వాత అక్రమ వలసదారుల పేరుతో భారతీయులకు సంకెళ్ళు వేసి, యుద్ధ విమానాల్లో వారిని భారత్‌కు పంపించి, ఘోరంగా అవమానించాడు. భారత్‌ను ప్రశంసిస్తూ, మోడీ తన మిత్రుడంటూనే అమెరికా అధ్యక్షుడయ్యాక ట్రంప్ భారత్‌కు వెన్నుపోటు పొడిచాడు.ట్రంప్ చేష్టలను తట్టుకోలేక అతని ఆప్తమిత్రుడైన ఎలాన్ మస్క్ కూడా ట్రంప్‌ను అభిశంసించి, గద్దె దించాలని, జెడి వాన్స్‌ను అధ్యక్ష స్థానంలో నిలబెట్టాలని ప్రయత్నించడం గమనార్హం. భారత్ విషయంలో కూడా ట్రంప్ ధోరణి సముచితంగా లేదు. ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య దేశంగా, అత్యధిక జనాభా గల దేశంగా భారత్ తన సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడుకోవడానికి ఎంతో కృషి చేస్తున్నది. ఈ క్రమంలో రష్యా భారత్‌కు అన్ని విధాలా అండగా ఉంటున్నది. చైనా, పాకిస్తాన్, అజర్ బైజాన్, బంగ్లాదేశ్, టర్కీ వంటి దేశాలు భారత్‌పట్ల అకారణ విద్వేషాన్ని ప్రదర్శిస్తున్నాయి. ఒకప్పుడు ఇండో- చీనీ భాయ్‌భాయ్ అంటూనే 1962లో భారత్‌తో యుద్ధానికి తలపడి, భారత్ భూభాగాలను ఆక్రమించి చైనా నమ్మకద్రోహం చేసింది. టిబెట్ బౌద్ధ గురువు దలైలామాకు భారత్ ఆశ్రయమివ్వడమనే అంశంతో చైనా భారత్‌తో యుద్ధానికి దిగిందనే వాదనలో పసలేదు.భారత్ లోని ఈశాన్య ప్రాంతాన్ని తమ అధీనంలోకి తెచ్చుకోవడమే లక్ష్యంగా నాడు చైనా యుద్ధం చేసింది. చికెన్ నెక్‌గా పిలవబడుతున్న సిలిగురి కారిడార్‌ను వివాదాస్పదం చేసి ఈశాన్య భారతాన్ని మింగేయడానికి డ్రాగన్ దేశం విస్తృతంగా ప్రయత్నిస్తున్నది. భారత భూభాగాలను తమవిగా పేర్లు మార్చుకుంటూ భౌగోళిక పటాలను సృష్టిస్తున్నది. పాక్‌తో అంటకాగుతూ భారత్ సార్వభౌమత్వాన్ని ప్రశ్నిస్తున్నది.ఇక పాకిస్తాన్ విషయం వేరే చెప్పాల్సిన అవసరం లేదు. పాకిస్తాన్ స్వతంత్ర దేశంగా ఏర్పడినప్పటికీ, భారత్‌ను ఇంకా ఉగ్రవాదంతో ఇబ్బందులకు గురిచేస్తున్నది. భారత్‌లో కశ్మీర్ విలీనం రాజా హరిసింగ్ నేతృత్వంలో చట్టబద్ధంగా జరిగినా కశ్మీర్‌లోని కొంత భూభాగాన్ని పాక్ ఆక్రమించుకుంది. అదే పాక్ ఆక్రమిత కశ్మీర్. పాక్ ఆక్రమిత కశ్మీర్ కేవలం ఉగ్రవాదులకు నిలయం.ఇక్కడ నుండే ఉగ్రవాద కార్యకలాపాలను పాక్ కొనసాగిస్తూ, ఎల్ఒసివద్ద కాల్పులు జరుపుతూ, కవ్వింపు చర్యలకు పాల్పడుతూ, ఉగ్రవాదులను కశ్మీర్‌లోకి ప్రవేశపెట్టి, భారత్‌లో అమాయకుల ప్రాణాలను బలితీసుకుంటున్నది. పహల్గాం దారుణ మారణకాండకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు బుద్ధి చెప్పింది. భారత్ ఆయుధ శక్తికి బెంబేలెత్తిన పాక్ కాల్పుల విరమణకు ప్రతిపాదన చేయడంతో భారత్ తాత్కాలికంగా శాంతించింది. అయినప్పటికీ పాక్, పాక్‌కు వత్తాసు పలుకుతున్న శత్రుదేశాల కుయుక్తులనుండి దేశాన్ని కాపాడుకోవడానికి భారత్ తన మిత్రదేశమైన రష్యాతో ఆయుధాల విషయంలో సంప్రదింపులు జరుపుతున్నది. అమెరికాకు భారత్ వైఖరి నచ్చడం లేదు.రష్యా- ఉక్రెయిన్ల మధ్య యుద్ధాన్ని ఆపలేని అమెరికా తానేదో భారత్‌ను ట్రేడ్ డీల్ ద్వారా బెదిరించి, దారికి తెచ్చానని చెప్పడం విడ్డూరం. ఏదిఏమైనప్పటికీ వర్తమాన ప్రపంచం యుద్ధాల రూపంలో ఒక పెను సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న మాట వాస్తవం. ప్రపంచానికి పెద్దన్నలా వ్యవహరించే అమెరికా సమస్యను మరింత జటిలం చేస్తున్నది

www.news9-india.com
news9.india News9India_ news9telugudaily
న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక


# తెలుగు నేలపై ఐపీఎల్ తరహా టీ20 లీగ్.. ఆగస్టులో ఆరంభం..



పొట్టి క్రికెట్ స్వరూపాన్ని మార్చేసిన ఐపీఎల్ పలు దేశాల్లో టీ20 లీగ్స్‌కు బీజం వేసింది. ఐపీఎల్ సూపర్ హిట్ కావడంతో మనదేశంలో మహిళా క్రికెట్ పురోగతిని దృష్టిలో పెట్టుకొని బీసీసీఐ మహిళల ప్రీమియర్ లీగ్ కు రూపమిచ్చింది. ఈ నేపథ్యంలో ఆంధ్ర క్రికెట్ సంఘం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. మహిళా క్రికెట్ అభ్యున్నతి కోసం గతంలో నిర్వహించిన ఐపీఎల్ తరహా లీగ్‌ను పునరుద్ధరించాలని సంకల్పించింది. ఆదివారం విజయవాడలో జరిగిన వార్షిక సమావేశంలో ఏసీఏ ప్రతినిధులు ఈ తీర్మానానికి వచ్చారు. ఇప్పటికే ఆరు పురుషుల జట్లతో ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌ను నిర్వహిస్తోంది ఏసీఏ. ఈ లీగ్ విజయవంతం కావడంతో మహిళా క్రికెటర్ల నైపుణ్యాలు మెరుగుపరచడంతో పాటు వాళ్లకు జాతీయ జట్టుకు ఎంపికయ్యేలా చేయాలని ఏసీఏ లక్ష్యంగా పెట్టుకుంది. ఇంతకుముందు మహిళా క్రికెటర్లతో ఆంధ్రా ఉమెన్స్ టీ20 లీగ్‌ను నిర్వహించిన అనుభవమూ అసోసియేషన్‌కు ఉంది. మూడు జట్లు తలపడే ఈ టోర్నీ నిరుడు అర్ధాంతరంగా వాయిదా పడింది. అయితే.. ఈ ఏడాది మరొక జట్టును చేర్చి.. మొత్తంగా 4 టీమ్స్‌తో లీగ్‌ను జరపాలనే ఉద్దేశంతో ఉన్నారు క్రికెట్ సంఘం పెద్దలు. మహిళా క్రికెటర్ల కోసం ఐపీఎల్ తరహాలో టీ20 లీగ్ జరపాలనే నిర్ణయం రాష్ట్రంలో మహిళల క్రికెట్ అభ్యున్నతి ఏసీఏ కృషికి నిదర్శనం కానుంది. ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్(విజయవాడ ఎంపీ), కార్యదర్శి ఎస్ సతీశ్ మహిళా క్రికెట్ పురోగతికి కట్టుబడి ఉన్నారు' అని సోమవారం ఆంధ్రా క్రికెట్ సంఘం అధికారి ఒకరు వెల్లడించారు. ఆగస్టులో మహిళల టీ20 లీగ్ నిర్వహణకు సన్నాహకాలు చేస్తున్నామని ఏసీఏ వర్గాలు తెలిపాయి. మిథాలీ రాజ్ కన్వీనర్‌గా కానీ, ఏకకాలంలో అటు పురుషుల, ఇటు మహిళల లీగ్ నిర్వహణ సవాల్‌గా మారనుంది. ఎందుకంటే.. స్టేడియం, ఆటగాళ్ల కిట్, ఇతర సామగ్రి.. వంటివాటిని తరలించడం ఖర్చు, సమయంతో కూడిన పని. అయినా సరే ఆగస్టులో రెండు లీగ్స్‌ను జరిపేందుకు ఏసీఏ సిద్ధమవుతోంది. ప్రస్తుతానికి నిర్వహణ వ్యయం అంతా అసోసియేషన్ చూసుకోనుంది. త్వరలోనే దీన్ని ఫ్రాంచైజీ లీగ్‌గా మార్చాలనే ఆలోచనతో ఉంది ఏసీఏ. టీమిండియా మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ ప్రస్తుతం ఏపీ మహిళా క్రికెట్‌కు కన్వీనర్‌గా వ్యవహరిస్తోంది. ఆమె సలహాలు సూచనలను ఆచరణలో పెడుతూ మహిళా క్రికెట్ కార్యక్రమాలను చూసుకునేందుకు త్వరలోనే ఒక కమిటీని ఏర్పాటు చేయనుంది ఏసీఏ. అంతేకాదు పూర్తిగా మహిళా సభ్యులతో కూడిన సెలెక్షన్ కమిటీకి కూడా రూపమివ్వనుందనే వార్తలు వినిపిస్తున్నాయి.

# స్వదేశంలో వెస్టిండీస్, ఆస్ట్రేలియా సిరీస్.. మ్యాచ్ వేదికల్లో మార్పులు.!




ఐపీఎల్ ముగియడంతో ఇంగ్లండ్ పర్యటన కు వెళ్లిన భారత జట్టు అనంతరం స్వదేశంలో వన్డే సిరీస్ ఆడనుంది. మహిళల జట్టు సైతం సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో తలపడనుంది. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి సోమవారం మ్యాచ్ వేదికలను ఖరారు చేసింది. అయితే.. షెడ్యూల్ ప్రకారం ముందస్తుగా కేటాయించిన మైదానాల్లో స్వల్ప మార్పులు చేసింది బీసీసీఐ. వెస్టిండీస్ పురుషుల జట్టు అక్టోబర్‌లో రెండు టెస్టుల సిరీస్ కోసం భారత పర్యటనకు రానుంది. ఇరుజట్ల మధ్య తొలి మ్యాచ్ అక్టోబర్ 2న అహ్మదాబాద్‌లో జరుగనుంది. అనంతరం 10వ తేదీన రెండో టెస్టు కోల్‌కతాలో జరగాల్సింది. కానీ, ఈ మ్యాచ్‌ను వేదికను ఢిల్లీకి తరలించింది బీసీసీఐ. నవంబర్ 14న భారత్, దక్షిణాఫ్రికాలు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానంలో తొలి టెస్టు ఆడాల్సింది. కానీ, ఇప్పుడు ఆ మ్యాచ్‌కు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదిక కానుంది.

# బెంగళూరు తొక్కిసలాట ఘటన.. హైకోర్టును ఆశ్రయించిన ఆర్‌సీబీ



ఐపీఎల్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు విజయోత్సవం సందర్భంగా బుధవారం చిన్నస్వామి స్టేడియం వెలుపల తొక్కిసలాట చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. సుమారు 50 మంది గాయపడ్డారు. ఈ ఘటన యావత్ జాతిని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఇక ఈ ఘటనపై ఇప్పటికే ఆర్‌సీబీ, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ ఈవెంట్ మేనేజర్లపై కేసు నమోదైనన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆర్‌సీబీ యాజమాన్యం కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది. తమపై నమోదైన క్రిమినల్ కేసును కొట్టివేయాలంటూ ప్రత్యేక పిటిషన్ వేసింది. తమను తప్పుడు కేసులో ఇరికించారని ఆర్సీబీ, రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ లిమిటెడ్ (ఆర్‌సీఎస్ఎల్) తరఫు న్యాయవాది వాదించారు. మరోవైపు ఈవెంట్ ఆర్గనైజర్ అయిన డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ కూడా తమపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను సవాలు చేస్తూ ప్రత్యేక పిటిషన్ దాఖలు చేసింది. మరోవైపు తమపై దాఖలైన కేసును సవాల్ చేస్తూ కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ ఇటీవలే కర్ణాటక హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. కేఎస్‌సీఏ ఎ.శంకర్, కోశాధికారి ఈఎస్ జయరాం సంయుక్తంగా కర్ణాటక హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేశారు. తమపై నమోదైన కేసును కొట్టేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. వారిపై బలవంతపు చర్యలు తీసుకోవద్దని పోలీసులు, ప్రభుత్వానికి సూచించింది. అనంతరం తదుపరి విచారణను న్యాయస్థానం ఈనెల 13వ తేదీకి వాయిదా వేసింది. విచారణకు సహకరించాలని, న్యాయస్థానం పరిధి దాటి ఎక్కడకు వెళ్లాలన్నా ముందస్తు అనుమతి తీసుకోవాలని అర్జీదారులకు న్యాయస్థానం సూచించింది.

# ఆసీస్ ఆటగాళ్లకు చేదు అనుభవం..
# లార్డ్స్ లో ప్రాక్టీస్‌కు అనుమతి నిరాకరణ




**లార్డ్స్:** వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్(బుధవారం నుంచి లార్డ్స్ మైదానంలో ప్రారంభంకానున్నది. దక్షిణాఫ్రికాతో ఆ ఫైనల్లో ఆడేందుకు ఆస్ట్రేలియా జట్టు అక్కడకు చేరుకున్నది. అయితే ప్రాక్టీస్ కోసం శనివారం లార్డ్స్ మైదానం వెళ్లిన ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు చేదు అనుభవం ఎదురైంది. ఆ జట్టుకు అక్కడ ప్రాక్టీస్ చేసుకునే అవకాశం దక్కలేదు. లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో శిక్షణకు పర్మిషన్ దక్కలేదు. ఈ ఘటనకు చెందిన రిపోర్టు ఒకటి బయటకు వచ్చింది. ప్యాట్ కమ్మిన్స్ జట్టుకు అనుమతి దక్కకపోవడం పట్ల కారణం ఏంటో తెలిసింది. ఇంగ్లండ్‌తో అయిదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడేందుకు ఇండియా కూడా ఇటీవల లార్డ్స్‌కు చేరుకున్నది. శనివారం ఇండియన్ జట్టు లార్డ్స్‌లో ప్రాక్టీస్ చేసింది. అయితే ఆ సమయంలోనే ఆసీస్ జట్టు అక్కడకు రావడంతో వాళ్లకు ఎంట్రీ దక్కలేదు. ఇండియన్ జట్టుకు ట్రైనింగ్ కోసం పర్మిషన్ ఇచ్చినట్లు ఫాక్స్ క్రికెట్ పేర్కొన్నది. వాస్తవానికి జూన్ 11 నుంచి దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య లార్డ్స్‌లో డబ్ల్యూటీసీ ఫైనల్ జరగాల్సి ఉంది. కానీ ఇండియన్ జట్టు జూన్ 20 నుంచి టెస్టు సిరీస్ ఆడనున్నది. శనివారం ఆసీస్ ఆటగాళ్లకు పర్మిషన్ దక్కకున్నా.. ఆదివారం మాత్రం లార్డ్స్‌లోనే ప్రాక్టీస్ చేశారు.

# మోనోకినీలో పీవీ సింధు.. బ్యాడ్మింటన్ స్టార్ ఫొటోలు వైరల్



ఒలింపిక్ విజేత పీవీ సింధు ప్రస్తుతం ఫామ్ లేక ఇబ్బందిపడుతున్న విషయం తెలిసిందే. అప్పుడెప్పుడో 2022లో సింగపూర్ ఓపెన్‌లో గెలిచిన ఈ అమ్మడు ఆ తర్వాత ఏ మేజర్ టోర్నీలో విజేతగా నిలవలేదు. రీసెంట్‌గా జరిగిన మలేషియా మాస్టర్స్‌లో తొలి రౌండ్‌లోనే వెనుదిరిగిన భారత షట్లర్.. పించింది. గెలవాల్సిన మ్యాచ్‌లో పట్టుకోల్పోయి రెండో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. ఇదిలావుంటే పీవీ ఆటకు దూరంగా ఉండి పర్సనల్ టైం గడపడానికి తన భర్తతో కలిసి వెకేషన్‌కి చెక్కేసింది. వియత్నంలోని అమనోయిలో తన భర్తతో కలిసి వెకేషన్ ఎంజాయ్ చేస్తుంది ఈ అమ్మడు. అయితే తాజాగా ఈ బ్యాడ్మింటన్ స్టార్ మోనోకినీలో మెరిసింది. తాజాగా ఈ ఫొటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఒక మంచి బ్రేక్ కావాలి.. అంటూ ఈ పోస్ట్‌లో రాసుకోచ్చింది.

# ఖలీల్ విజృంభణ.. ఇంగ్లండ్ లయన్స్ తొలి ఇన్నింగ్స్ 327 ఆలౌట్




**నార్తాంప్టన్(ఇంగ్లండ్) :** ఇంగ్లండ్ లయన్స్‌తో జరుగుతున్న రెండో అనధికారిక టెస్టు మ్యాచ్‌లో భారత్ 'ఏ' జట్టు పూర్తి ఆధిపత్యం ప్రదర్శిస్తున్నది. ఓవర్‌నైట్ స్కోరు 192/3తో మూడో రోజు తొలి ఇన్నింగ్స్‌కు దిగిన ఇంగ్లండ్ లయన్స్.. ఖలీల్ అహ్మద్(4/70) ధాటికి 327 పరుగులకు ఆలౌటైంది. పిచ్ పరిస్థితులను సద్వినియోగం చేసుకుంటూ ఖలీల్ పేస్ ధాటికి ఇంగ్లండ్ 10 పరుగుల తేడాతో నాలుగు కీలక వికెట్లు చేజార్చుకుంది. వికెట్‌కు ఇరువైపులా స్వింగ్ రాబట్టిన ఖలీల్..ఇంగ్లండ్ బ్యాటర్లను క్రీజులో కుదురుకోనివ్వలేదు. ఖలీల్ విజృంభణతో జోర్డాన్ కాక్స్(45), జేమ్స్ ర్యూ (10), జార్జ్ హిల్ (0), క్రిస్‌వోక్స్(5) వెంటవెంటనే ఔటయ్యారు. అయితే ఆఖర్లో జోష్ టంగ్ (36 నాటౌట్), ఫర్హాన్ అహ్మద్ (24) రాణించడంతో ఇంగ్లండ్ 300ల మార్క్ అందుకుంది. అన్షుల్ కంబోజ్ (2/56), తుషార్‌దేశ్‌పాండే(2/62) రెండేసి వికెట్లు తీశారు. 21 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్‌కు దిగిన భారత్ 'ఏ' 18 ఓవర్లలో జైస్వాల్ (5) వికెట్ కోల్పోయి 75 పరుగులు చేసింది. రాహుల్ (37), కెప్టెన్ ఈశ్వరన్ (28) క్రీజులో ఉన్నారు. హిల్‌కు ఏకైక వికెట్ దక్కింది.

# కింగ్ అల్కరాజ్.. రెండో సారి ఫ్రెంచ్ ఓపెన్ కైవసం



**పారిస్:** ప్రతిష్టాత్మక ఫ్రెంచ్ ఓపెన్‌లో కార్లోస్ అల్కరాజ్ శకం నడుస్తున్నది. దిగ్గజ రఫెల్ నాదల్‌కు వారసునిగా మన్ననలు అందుకుంటున్న అల్కరాజ్ అదే బాటలో మరో ముందడుగు వేశాడు. ఆదివారం ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఫైనల్ పోరులో డిఫెండింగ్ చాంపియన్ అల్కరాజ్ 4-6, 6-7(7-4), 6-4, 7-6(7-3), 7-6(10-2) తేడాతో వరల్డ్ నంబర్‌వన్ జానిక్ సిన్నర్(ఇటలీ)పై చిరస్మరణీయ విజయం సాధించాడు. సరిగ్గా 5 గంటల 29 నిమిషాల పాటు సాగిన ఈ మారథాన్ పోరులో అల్కరాజ్‌నే అదృష్టం వరించింది. తొలి రెండు సెట్లను సిన్నర్‌కు చేజార్చుకున్న అల్కరాజ్ పుంజుకుని వరుసగా మూడు సెట్లలో మ్యాచ్‌ను కైవసం చేసుకున్నాడు. సిన్నర్ తప్పిదాలను తనకు అనుకూలంగా మలుచుకుంటూ అల్కరాజ్ పోరాడిన తీరు అద్భుతమని చెప్పాలి. మ్యాచ్ చేజారిందనుకున్న ప్రతీసారి తనలో పోరాట యోధుడిని తట్టిలేపిన ఈ స్పెయిన్ నయాబుల్ వరుసగా రెండో ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌తో కొత్త చరిత్ర లిఖించాడు. ఈ క్రమంలో 22 ఏండ్ల వయసులోనే ఐదో గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను అల్కరాజ్ తన ఖాతాలో వేసుకున్నాడుఆది నుంచే హోరాహోరీ :సిన్నర్, అల్కరాజ్ మధ్య తొలి సెట్ మొదటి గేమ్‌కు 12నిమిషాల సమయం పట్టింది. ఇక్కణ్నే ఈ ఇద్దరు ప్లేయర్ల మధ్య పోరు ఎలాగుంటుందో అభిమానులకు అర్థమయ్యింది. మరో ఎండ్‌లో తానేం తక్కువ కాదని నిరూపించుకునే క్రమంలో అల్కరాజ్ బ్రేక్ పాయింట్‌ను కాపాడుకుంటూ గేమ్‌ను దక్కించుకోవడంతో 1-1తో సమమైంది. సర్వ్‌లతో చెలరేగిన సిన్నర్ తొలి సెట్‌ను 6-4తో దక్కించుకుని శుభారంభం చేశాడు. అదే ఊపును కొనసాగిస్తూ రెండో సెట్‌లోకి ప్రవేశించిన సిన్నర్‌కు అల్కరాజ్ బ్రేక్ వేసే ప్రయత్నం చేశాడు. మొదట్లో వరుస గేమ్‌లు కైవసం చేసుకున్న సిన్నర్‌కు అద్భుతంగా పుంజుకున్న అల్కరాజ్ పోటీలోకి వచ్చాడు. దీంతో అలవోకగా సెట్‌ను కైవసం చేసుకుందామనుకున్న సిన్నర్‌ను టైబ్రేక్‌కు తీసుకెళ్లాడు. అయితే ఇక్కడ అదృష్టం సిన్నర్‌కే సొంతమైంది. 7-4తో రెండో సెట్‌ను దక్కించుకున్నాడు. మరో సెట్ గెలిస్తే కెరీర్‌లో తొలిసారి ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ సిన్నర్ సొంతమవుతుంది. కానీ కీలకమైన మూడో సెట్‌లో స్పెయిన్ సంచలనం ఎక్కడా తలవంచకుండా సిన్నర్‌కు దీటైన పోటీనిచ్చాడు. అప్పటి వరకు వరుస సెట్లు గెలిచి ఆత్మవిశ్వాసంతో కనిపించిన సిన్నర్‌కు అల్కరాజ్‌కు ఊహించని ప్రతిఘటన ఎదురైంది.

# భారత్‌కు ఆరు స్వర్ణాలు



**తైపే సిటీ:** తైవాన్ ఓపెన్ ఇంటర్నేషనల్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో భారత అథ్లెట్ల పసిడి పతక ధమాకా దిగ్విజయంగా కొనసాగుతున్నది. ఆదివారం జరిగిన వేర్వేరు పోటీల్లో భారత అథ్లెట్లు ఏకంగా ఆరు స్వర్ణ పతకాలతో సత్తాచాటారు. మహిళల 800మీటర్ల ఫైనల్‌తో పాటు లాంగ్‌జంప్‌లో మన అథ్లెటు అదరగొట్టారు. పురుషుల 4%శ%400మీటర్ల ఈవెవట్‌లో సంతోష్, విశాల్, ధరమ్‌వీర్ చౌదరీ, మనుతో కూడిన భారత బృందం 3:05:58సెకన్ల టైమింగ్‌తో స్వర్ణం సొంతం చేసుకుంది. మహిళల 400మీటర్ల హర్డిల్స్ ఫైనల్లో విత్య రామ్‌రాజ్ 56.53సెకన్లతో స్వర్ణాన్ని ముద్దాడింది.

# స్టాక్ మార్కెట్‌లో నాలుగో రోజు ర్యాలీ.. 256 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్..!



దేశీయ స్టాక్ మార్కెట్లలో వరుసగా నాలుగో రోజు ర్యాలీ కొనసాగింది. ఆర్‌బీఐ ద్రవ్య విధాన కమిటీ నిర్ణయం తర్వాత మార్కెట్లు పుంజుకున్నాయి. సీఆర్ఆర్ తగ్గింపు తదితర నిర్ణయాలు మార్కెట్‌లో పెట్టుబడిదారులను ఆకర్షించాయి. ఈ క్రమంలో వారంలోని తొలిరోజైన సోమవారం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో ముగిశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే 30-షేర్ల బీఎస్ఈ సెన్సెక్స్ 82,574.55 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,369.24 పాయింట్ల కనిష్టాన్ని తాకిన పాయింట్లకు పెరిగింది. చివరకు 256.22 పాయింట్లు పెరిగి 82,445.21 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 100.15 పాయింట్లు పెరిగి.. 25,103.20 పాయింట్ల వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,667 షేర్లు లాభపడగా.. 1,374 షేర్లు పతనమయ్యాయి. రియల్టీ మినహా అన్ని ఇతర రంగాల సూచీలు ఐటీ, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, పీఎస్‌యూ బ్యాంక్ ఒక్కొక్కటి ఒకశాతం వరకు పెరిగాయి. లక్షల స్థాయిలోకొనసాగింది. ఇండెక్స్ 57,049.50కి చేరుకుని 0.5 శాతం లాభపడింది. గోద్రేజ్ ఇండస్ట్రీస్, మణప్పురం ఫైనాన్స్, ఎంసీఎక్స్ నువామా వెల్త్, హెచ్‌డీఎఫ్‌సీ ఏఎంసీ, బజాజ్ ఫైనాన్స్, ఆస్ట్రాజెనెకా ఫార్మా, ఎస్‌బీఐ కార్డ్స్, సిటీ యూనియన్ బ్యాంక్, నిప్పాన్ లైఫ్, ఎల్‌టీ ఫైనాన్స్, అనుపమ్ రసాయనన్, ఫోర్టిస్ హెల్త్‌కేర్, ఎస్ఆర్ఎఫ్ సహా 170 కంటే ఎక్కువ స్టాక్స్ బీఎస్ఈలో 52 వారాల గరిష్టాన్ని తాకాయి

# మరో కొత్త ఫీచర్‌ను తీసుకురాబోతున్న వాట్సాప్.. ఇక ఫొటోలు, వీడియోల డౌన్‌లోడ్ కంట్రోల్ మీ చేతుల్లోనే..!

ఇన్‌స్టంట్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ వాట్సాప్‌కు ప్రపంచవ్యాప్తంగా దాదాపు మూడు బిలియన్ల యూజర్లు ఉన్నారు. ఆయా యూజర్లను దృష్టిలో పెట్టుకొని మెటా యాజమాన్యంలోని కంపెనీ ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫీచర్స్‌ను పరిచయం చేస్తూ వస్తున్నది. తాజాగా యూజర్లకు మరో గుడ్‌న్యూస్ చెప్పింది. వాట్సాప్‌లో ఫొటోలు-వీడియోల ఆటో డౌన్‌లోడ్ క్వాలిటీ విషయంలో మరింత కంట్రోల్‌ను యూజర్లకే ఇవ్వబోతున్నది. వాట్సాప్ ట్రాకర్ నివేదిక ప్రకారం.. ఈ కొత్త ఫీచర్ ఆండ్రాయిడ్ వెర్షన్ 2.25.18.11 వాట్సాప్ బీటాలో కనిపించింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ధూమ్4లో మహేష్ బాబు..
## ఆ ఊహే అద్భుతంగా ఉందిగా..!

మన టాలీవుడ్ హీరోలు మెల్లగా బాలీవుడ్‌లో జెండా పాతే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మధ్య ఎన్టీఆర్ వార్ 2 చిత్రంలో హృతిక్‌తో కలిసి నటించిన విషయం తెలిసిందే. ఈ సినిమా హిట్ అయితే ఎన్టీఆర్ బాలీవుడ్‌లో బిజీ కానున్నాడు. ఇక ఇప్పుడు మహేష్ బాబుకి టైం వచ్చింది. ధూమ్ 4లో సూపర్ స్టార్ నటించనున్నాడు అనే వార్త నెట్టింట వైరల్‌గా మారింది. ఇది జరిగితే అద్భుతమే. ధూమ్ 4 సంచలనంగా మారడం ఖాయం. ధూమ్ సిరీస్ లలో జాన్ అబ్రహాం, హృతిక్ రోషన్, అమీర్ ఖాన్ లు నటించగా, ఈ సినిమాలతో వారి రేంజ్ పెరిగింది. ధూమ్ ఫ్రాంచైజీకి కూడా ప్రత్యేక అభిమానులు ఉన్నారు. ధూమ్ 4 ఎప్పుడు మొదలవుతుందా అని అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు యాక్షన్ చిత్రాల సంచలనం అయాన్ ముఖర్జీ.. ధూమ్4కి రంగం సిద్ధం చేయబోతున్నట్టు ప్రచారం జరుగుతుంది. హీరోగా రణబీర్ కపూర్‌ని తీసుకోవాలని అనుకుంటున్నాడట. మహేష్ బాబు పేరుని కూడా పరిశీలిస్తున్నాడట దర్శకుడు అయాన్. ధూమ్4లో మహేష్ బాబు



నటిస్తే సినిమా ఏ రేంజ్‌లో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రస్తుతం మహేష్ బాబు దర్శక ధీరుడు రాజమౌళి దర్శకత్వంలో మూవీ చేస్తున్నాడు. ఈ చిత్రం హాలీవుడ్ రేంజ్‌లో రూపొందుతుంది. ఈ సినిమాతో మహేష్ రేంజ్ ఎల్లలు దాటడం ఖాయం. ఈ సినిమా తర్వాత ధూమ్ 4 వస్తే బాక్సాఫీస్‌ని షేక్ చేయడం ఖాయం అంటున్నారు. ప్రస్తుతం మహేష్ బాబు రాజమౌళి దర్శకత్వంలో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా కోసం మహేష్ బాబు అభిమానులతో పాటు, దేశవ్యాప్తంగా ఉన్న సినీ లవర్స్ ఎదురుచూస్తున్నారు. ఎస్-ఎస్ఎంబీ29 వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమాను ప్రారంభించారు రాజమౌళి. అమెజాన్ అడవుల నేథ్యంలో అడ్వెంచరస్ కథాంశంతో ఈ సినిమాను తెరకెక్కించనున్నట్లు రచయిత విజయేంద్ర ప్రసాద్ గతంలో ప్రకటించారు. సినిమాలో గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తుంది. ఇప్పటికే ప్రియాంకా షూటింగ్ లోనూ జాయిన్ అయ్యింది. ఇక ఈ సినిమా తర్వాత మహేష్ బాబు కోసం ముగ్గురు దర్శకులు రెడీ అవుతున్నారని తెలుస్తుంది. రాజమౌళి సినిమా తర్వాత మహేష్ బాబుతో సినిమా చేయడానికి బుచ్చిబాబు , సందీప్ రెడ్డి వంగ నాగ్ అశ్విన్ రెడీగా ఉన్నారని అంటున్నారు.

# అనుకున్న తేదీకే నితిన్ ‘తమ్ముడు’..
## ట్రైలర్ అప్‌డేట్ ఇచ్చిన టీం.!

టాలీవుడ్ నటుడు నితిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తమ్ముడు. వేణు శ్రీరామ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కన్నడ నటి సప్తమి గౌడ కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రాన్ని 2025 జూలై 4న విడుదల చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, విజయ్ దేవరకొండ ‘కింగ్ డమ్’ కూడా జూలై 04న రానుండటంతో ఈ సినిమా వాయిదా పడుతుందని అందరూ అనుకున్నారు. అయితే ఈ వార్తలకు చెక్ పెడుతూ తాజాగా అనుకున్న తేదీకే ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ట్రైలర్ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ మూవీ ట్రైలర్‌ను జూన్ 11న సాయంత్రం రిలీజ్ చేయనున్నట్లు ఎక్స్ వేదికగా ప్రకటించింది. ఈ




సినిమాలో లయ, స్వశిక, వర్ష బొల్లమ్మ, సౌరభ్ సచ్‌దేవా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందించారు.

# డెహ్రాడూన్‌లో ల్యాండ్ అయిన చిరంజీవి..
## ఇంతకీ కొత్త వార్తేంటో తెలుసా..?


టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఇప్పటికే బింబిసార ఫేం మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో నటిస్తున్న విశ్వంభర షూటింగ్ పూర్తి చేశాడు. విశ్వంభర మూవీ విడుదలకు సంబంధించిన కొత్త అప్‌డేట్ రావాల్సి ఉంది. మరోవైపు అనిల్ రావిపూడి ప్రాజెక్ట్ కూడా సెట్స్‌పైకి వెళ్లింది. ఇప్పటికే ఓ షెడ్యూల్ పూర్తయినట్టు వార్తలు కూడా వచ్చాయి. తాజాగా చిరంజీవి -అనిల్ అయింది. మెగా 157 నెక్ట్స్ షెడ్యూల్ డెహ్రాడూన్‌లో ప్లాన్ చేసింది అనిల్ రావిపూడి టీం. ఎప్పుడో మొదలైన విశ్వంభర కోసం చాలా కాలంగా ఎదురుచూస్తూ నిరాశలో ఉన్న అభిమానులలో అనిల్ రావిపూడి జెట్‌స్పీడ్‌లో



మెగా 157 మూవీ షూటింగ్ కొనసాగిస్తూ ఫుల్ జోష్ నింపుతున్నాడు. పతాకంపై సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరంజీవి వరప్రసాద్ పాత్రలో కనిపించనున్నాడు. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు.

# ఈ వారం సందడే సందడి.. ఓటీటీలో
## విడుదల కానున్న క్రేజీ సినిమాల జాబితా ఇదే.!

ప్రతి వారం ఓటీటీలో వైవిధ్యమైన కంటెంట్ ప్రేక్షకుల ముందుకు వస్తుండడం మనం చూస్తూనే ఉన్నాం. జూన్ రెండో వారంలో వినోదాల విందును పంచడానికి పలు చిత్రాలు రెడీ అయ్యాయి. థియేటర్స్‌తో పాటు ఓటీటీల్లో సైతం క్రేజీ ప్రాజెక్ట్స్ అలరించేందుకు సిద్ధం అయ్యాయి. ఈ వీకెండ్ 100కు పైనే సినిమాలు, సిరీస్‌లు డిజిటల్ స్ట్రీమింగ్ కు వస్తుండగా వాటిలో చాలా వరకు ప్రధాన కంటెంట్ తెలుగులోనూ ప్రేక్షకుల ముందుకు రానుంది. సమంత నిర్మాతగా మారి మొట్ట మొదటి సారి నిర్మించిన శుభం, మలయాళ యువ నటుడు, ప్రేమలు హీరో నటించిన అలప్పుజ జింఖానా, నవీన్ చంద్ర ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ ఎలెవన్ చిత్రాలతో పాటు రానా నాయుడు వెబ్ సిరీస్, బాలీవుడ్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ కేసరి2, తమిళ చిత్రాలు మామన్, డీడీ నెక్స్ట్ లెవల్ వంటి కొత్త చిత్రాలు ఓటీటీ లో సందడి చేసేందుకు సిద్ధమయ్యాయి అమెజాన్ ప్రైమ్ వీడియోలో చూస్తే.. విడుదలై పార్ట్-1, 2(మూవీ) తమిళ్,జోరా కాయ తట్టుంగ




(మూవీ) తమిళ్,స్టోలెన్ (మూవీ) హిందీ, సు శీల- సు జీత్ (మూవీ) మరాఠీ, ది అకౌంటెంట్ 2 (మూవీ) ఇంగ్లీష్, ది ఫైర్ అండ్ ది మాత్ (మూవీ) ఇంగ్లీష్, లఫంగే: సప్నే దోస్తి దునియా (వెబ్‌సిరీస్) హిందీ, మెర్సీ ఫర్ నన్ (వెబ్‌సిరీస్: సీజన్1) కొరియా, తెలుగు భాషలలో స్ట్రీమ్ కానుంది.రానా నాయుడు 2జూన్ 13 నుంచి నెట్‌ఫ్లిక్స్ లో ప్రసారం కానుంది.ఇక జీ5లో చూస్తే ఛాల్: కప్టా: ది డిసిప్షన్ (వెబ్‌సిరీస్: సీజన్1) హిందీ భాషలో స్ట్రీమ్ కానుంది. ఇక యాపిల్ టీవీలో స్టిక్ (వెబ్‌సిరీస్: సీజన్1) ఇంగ్లీష్ భాషలో స్ట్రీమ్ కానుంది.ఇక సోనీలివ్ లో అలర్ట్ : మిస్సింగ్ పర్సన్స్ యూనిట్ (వెబ్‌సిరీస్: సీజన్3) ఇంగ్లీష్ భాషలో స్ట్రీమ్ కానుంది. జియో హాట్‌స్టార్‌లో ప్రెడేటర్: కిల్లర్ ఆఫ్ కిల్లర్స్ (మూవీ) ఇంగ్లీష్ భాషలో, వై2కే (మూవీ) ఇంగ్లీష్‌లో , గెట్ అవే (మూవీ) ఇంగ్లీష్‌లో, ది హాలివే షిఫ్ట్ (వెబ్‌సిరీస్: సీజన్1) ఇంగ్లీష్, ఫినియస్ అండ్‌ఫెర్బ్ (వెబ్‌సిరీస్: సీజన్5) ఇంగ్లీష్, నైట్ కోర్ట్ (వెబ్‌సిరీస్: సీజన్3) ఇంగ్లీష్, ఫ్లీటింగ్ లైన్ (వెబ్‌సిరీస్: సీజన్1) స్పానిష్, ఆర్‌బీఐ అన్‌లాక్డ్: బియాండ్ ది రూపీస్ (డాక్యుమెంటరీ) ఇంగ్లీష్ భాషలో స్ట్రీమ్ కానుంది. జూన్ 14న జియో చేయడానికి రెడీ అవుతోంది. అల్లరి నరేష్ హీరోగా వచ్చిన ఆ ఒక్కటి అడక్కు అనే కామెడీ సినిమా జూన్ 12 నుంచి ఈటీవీ విన్ లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది

## సింహం శివుడి రూపంలో.. ‘అఖండ 2’ టీజర్‌పై థమన్ అప్‌డేట్

నటసింహం నందమూరి బాలకృష్ణ మరియు మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీనుల క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ‘అఖండ 2’. గతంలో రికార్డులు సృష్టించిన ‘అఖండ’ చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.‘అఖండ’ సృష్టించిన సునామీ తర్వాత, దాని సీక్వెల్ ‘అఖండ 2’ (అఖండ 2 %-% తాండవం) పై అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. ఇప్పటికే చిత్ర యూనిట్ ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలో కొన్ని కీలక సన్నివేశాలను విజయవంతంగా చిత్రీకరించింది. అంతేకాకుండా, ఇటీవలే జార్జియాలో కూడా షూటింగ్ షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్నట్లు సమాచారం. అయితే నటసింహం రేపు తన పుట్టినరోజును జరుపుకోబోతున్న



విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మూవీ నుంచి అప్‌డేట్‌ను పంచుకున్నాడు సంగీత దర్శకుడు థమన్. నేడు సాయంత్రం 6:03 గంటలకు ‘సింహం శివుడి రూపంలో’ రాబోతుందంటూ అఖండ టీజర్ అప్‌డేట్‌ను పంచుకున్నాడు.

## విడుదల తేదీపై ఉత్కంఠ.. ‘హరిహర వీరమల్లు’కి వార్నింగ్ ఇచ్చిన ప్రైమ్ వీడియో?

పవన్ కళ్యాణ్ నటించిన ‘హరిహర వీరమల్లు’ చిత్రం విడుదలపై అమెజాన్ ప్రైమ్ వీడియో ఒక అల్టిమేటం ఇచ్చిందని వార్తలు వస్తున్నాయి. సినిమా విడుదల ఆలస్యం అవుతుండటంతో, అమెజాన్ ప్రైమ్ కొన్ని షరతులు విధించినట్లు తెలుస్తోంది.ఈ సినిమా డిజిటల్ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో భారీ ధరకు కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. అయితే మే 9, జూన్ 12న విడుదల కావాల్సిన ‘హరిహర వీరమల్లు’ సినిమా వాయిదా పడుతూ వస్తోంది. దీంతో ఇప్పటికే రెండుసార్లు అమెజాన్ ప్రైమ్ వీడియోతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని మేకర్స్ సవరించినట్లు సమాచారం. అయితే, మూడోసారి మాత్రం అమెజాన్ ప్రైమ్ తన స్పష్టమైన అల్టిమేటం జారీ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం, జూలై నెలాఖరులోపు సినిమా విడుదల కాకపోతే, ఓటీటీ డీల్‌ను రద్దు చేసే అవకాశం ఉందని లేదా ఒప్పందం




చేసుకున్న మొత్తంలో కోత విధిస్తామని అమెజాన్ ప్రైమ్ హెచ్చరించినట్లు సమాచారం. అయితే ఇది చిత్రబృందంపై తీవ్ర ఒత్తిడిని పెంచుతుండగా.. త్వరలోనే ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు తెలుస్తుంది.ఇప్పటికే ధనుష్ నటించిన కుబేరసినిమాను రెండు వారాలు వాయిదా వేయాలని చిత్ర నిర్మాతలు ప్రైమ్ వీడియోని కోరగా.. ప్రైమ్ రూ.10 కోట్లు కట్ చేస్తామని వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. అయితే హరిహర వీరమల్లు ఇంకా ఆలస్యం చేస్తుండట ంతో ప్రైమ్ ఎలా స్పందిస్తుంది అనేది చూడాలి.

# రూ. 2400 బిస్కెట్స్ తింటూ ఎంజాయ్
## చేస్తున్న టాలీవుడ్ హీరోయిన్

ఈ టైటిల్ చూసి ఒక్కసారి ఉలిక్కిపడి ఉంటారు. ఎంత స్టార్ హీరోయిన్ అయిన కూడా రూ. 2400 బిస్కెట్స్ అంటే గుండెల్లో రైళ్లు పరుగెత్తడం ఖాయం. అయితే ఈ ధర మనదేశంలో కాదులేండి. భారత్‌లో అత్యంత చవకైన ఆహార పదార్థంగా, ప్రతి ఇంట పిల్లలు, పెద్దలు అంత్యంత ఇష్టంగా తినే పార్లే జీ బిస్కెట్లు మన దేశంలో కేవలం లో 5 రూపాయలకు దొరుకుతాయి. అయితే బిస్కెట్ ప్యాకెట్ ద్రవ్యోల్బణం పతాక స్థాయికి చేరిన గాజాలో 500 రెట్లు ఎక్కువగా రూ. 2,400కి పెరిగి అది కూడా అత్యంత కష్టంగా లభ్యమవుతున్నది. రీసెంట్‌గా ఓ వ్యక్తి పార్లేజీ బిస్కెట్ ప్యాకెట్‌ను 24 యూరోలకు పైగా(రూ. 2,342) చెల్లించి కొన్నానని తెలిపాడు.ఇప్పుడు అదే బిస్కెట్‌ని పూజా హెగ్డే తింటుంది.తాజాగా విహార యాత్రలో ఉన్న ఈ ముద్దుగుమ్మ పార్లేజీ బిస్కెట్స్ తింటూ కనిపించింది. తాజాగా ఈ భామ చిన్ననాటి జ్ఞాపకాలు షేర్ చేస్తూ%ూ% పార్లేజీ బిస్కెట్స్ ముంచుకొని తింటున్న వీడియో షేర్ చేసింది. చిన్నతనాన్ని గుర్తుచేసుకుంటున్నా అంటూ పూజా షేర్ చేసిన ఈ వీడియో ఇప్పుడు వైరల్ గా మారింది. ఈ అమ్మడికి పార్లెజీ బిస్కెట్స్ అంత ఇష్టమా అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. పూజా హెగ్గే కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడు అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్, మహేష్ బాబు, ప్రభాస్, రామ్ చరణ్,



పవన్ కళ్యాణ్ తదితర తెలుగు స్టార్ నటులందరితోనూ స్క్రీన్ షేర్ చేసుకుంది. కానీ దురదృష్టం కొద్ది గత మూడు సంవత్సరాలుగా పూజా హెగ్డే ఒక్క తెలుగు సినిమాలో కూడా నటించలేదు.వరుసగా హిట్ సినిమాలు, బ్లాక్ బస్టర్లు ఇచ్చిన ఆ నటి ఇప్పుడు చేతిలో ఒక్క తెలుగు సినిమా కూడా లేదు! ఇటీవలే సూర్య హీరోగా నటించిన రెట్రో సినిమాలో హీరోయిన్ గా నటించిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో పేక్షకులను ఆకట్టుకోలేక పోయింది.దీంతో పూజా హెగ్డేకి నిరాశే ఎదురైంది. పూజా హెగ్డే హీరోయిన్ గా చేసిన రాధేశ్యామ్, బీస్ట్, ఆచార్య, సిర్కస్, కిసీ కా భాయ్ కిసీ కి జాన్, దేవా రీసెంట్ గా వచ్చిన రెట్రో ఇలా వచ్చిన సినిమాలన్నీ ప్రేక్షకులను నిరాశపరచడంతో ఈ అమ్మడి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తుతం దళపతి విజయ్ హీరోగా నటిస్తున్న జననాయగన్ సినిమాలో హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమా షూటింగ్ ఇటీవలే పూర్తయ్యింది. ఈ చిత్రం విజయం సాధిస్తే పూజా నిలబడుతుంది. లేదంటే ఈ అమ్మడి పరిస్థితి దారుణం అంటున్నారు నెటిజన్స్.

## బాలీవుడ్‌లో విషాదం.. ప్రముఖ దర్శకుడు కన్నుమూత

బాలీవుడ్‌లో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ దర్శకుడు పార్థో ఘోష్ (75) గుండెపోటుతో కన్నుమూశారు. 100 డేస్, దలాల్ వంటి విజయవంతమైన చిత్రాలకు దర్శకత్వం వహించిన ఆయన మరణవార్త సినీ పరిశ్రమలో తీవ్ర విషాదాన్ని నింపింది. పలువురు సినీ ప్రముఖులు ఆయనకు నివాళు లర్పిస్తూ సంతాపం వ్యక్తం చేస్తున్నారు. కలకత్తాలో జన్మించిన పార్థో ఘోష్ 1985లో హిందీ చిత్ర పరిశ్రమలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా మనీషా కొయిరాలా ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ‘అగ్నిసాక్షి’ (1996) విమర్శకుల ప్రశంసలు పొందడమే కాకుండా, వాణిజ్యపరంగానూ పెద్ద



విజయం సాధించింది. వీటితో పాటు ‘గులాం-ఎ-ముస్తఫా’ (1997), ‘తీస్రా కౌన్?’ (1994) వంటి చిత్రాలకు కూడా ఆయన దర్శకత్వం వహించారు. చివరిగా ఆయన 2018లో మౌసం ఇక్రార్ కే దో పాల్ ప్యార్ కే అనే సినిమాకు దర్శకత్వం వహించాడు.మరోవైపు పార్థో ఘోష్ మృతి పట్ల నటి రితుపర్ణ సేన్‌గుప్తా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. “నా హృదయం మాటల్లో చెప్పలేనంతగా బద్దలైంది. మేము ఒక మంచి ప్రతిభావంతుడిని, దార్శనిక దర్శకుడిని, మంచి మనసున్న వ్యక్తిని కోల్పోయాము. పార్థో దాదా, మీరు తెరపై సృష్టించిన మాయాజాలం ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఇక విశ్రాంతి తీసుకోండి” అని రితుపర్ణ సేన్ సోషల్ మీడియాలో రాసుకొచ్చింది.

## దర్శకుడు రాజ్ నిడుమోరుతో కలిసి దుబాయ్ వెకేషన్‌కు వెళ్లిన సమంత..?



ప్రముఖ స్టార్ నటి సమంత దుబాయ్ వెకేషన్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఒక జ్యువెలరీ బ్రాండ్ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొనేందుకు అక్కడికి వెళ్లిన సామ్.. గత కొన్ని రోజులుగా అరబ్ కంట్రీలో విహరిస్తోంది. అక్కడి అందమైన లొకేషన్స్‌లో ఫొటోలకు ఫోజులిస్తూ.. ఆ ఫొటోలను తన వెకేషన్‌కు సంబంధించిన చిత్రాలను సమంత ఇన్‌స్టాలో షేర్ చేసింది.ఈ ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అతున్నాయి. అయితే, ఈ ఫొటోలు చూసిన షేర్‌చేసిన ఓ ఫొటోలో సన్‌గ్లాసెస్ కనిపిస్తున్నట్లు నెటిజన్లు పేర్కొంటున్నారు. ఆయనే సమంత ఫొటోలు తీశారంటూ చర్చించుకుంటున్నారు. అంతేకాదు మరో ఫొటోలో సమంత ఓ వ్యక్తితో కలిసి కనిపించింది. అయితే, ఆ వ్యక్తి ఫేస్ మాత్రం కనిపించలేదు. అక్కడున్నది రాజ్ అనే నెటిజన్లు భావిస్తున్నారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861